Dwaraka

లీడర్

సంచలన వార్తా పత్రిక

SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Fallow

www.leaderepaper.com

www.facebook.com
/leaderramanamurthy/

శుక్రవారం • 12 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 167 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

పండగకు వెళ్లగలమా?

- జాతరను తలపిస్తున్న రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు
- ఎప్పుడొస్తాయో తెలియని ప్రత్యేక రైళ్లు
- జేబులు నింపుకుంటున్న ప్రైవేటు బస్ ఆపరేటర్లు
- మూడింతలు ఎక్కువ చెల్లిస్తేనే టికెట్
- మేమేమీ తీసిపోలేదంటున్న ఆర్టీసీ





న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

పండగకు సొంతూరు బయల్దేరుతున్నారా ? అయితే ఒక్క నిమిషం! ఎందుకైనా మంచిది.. ఎప్పుడు వెళ్లాలో, ఎలా వెళ్లాలో,అసలు వెళ్ల గలరో లేదో ఆలోచించుకోండి. రైల్వే స్టేషన్‌కు వెళ్లాక మనసు మార్చుకోవడం కంటే ఇంటి దగ్గరే ఆ పనిచేస్తే బెటరేమో! ఎందుకంటారా.. పండుగకు వెళ్లే ప్రయాణికులతో రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. రైలు ఎక్కడం కాదు.. ముందు ప్లాట్‌ఫాం పైన నిలబడేందుకు చోటు దక్కడమే మహాభాగ్యం అయింది. రైలు ఎక్కే ప్రయత్నంలో ప్రయాణికులు కిందపడి గాయాలపాలవుతున్న సందర్భాలు ఎక్కువయ్యాయి. పండుగ రద్దీని తట్టుకునేందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించినా అందుబాటులో లేని సమయాలు.. సమాచార లోపం కారణంగా రెగ్యులర్ రైళ్లకు జనాలు పోటెత్తుతున్నారు. ఫలితంగా ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రయాణించే రైళ్లు పూర్తి రద్దీగా మారాయి.రైళ్లలో ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకోవడం దుర్లభంగా మారడంతో కనీసం ఆర్టీసీ, ప్రైవేటు బస్సులను ఆశ్రయించాలనుకున్న వారికి కూడా ఇబ్బందులు తప్పడం లేదు. పండుగ రద్దీని ప్రైవేటు ట్రావెల్స్ సొమ్ము చేసుకుంటున్నాయి. టికెట్ ధరను అమాంతం పెంచేసి విక్రయిస్తు న్నాయి. టికెట్ ధరను మూడింతలు పెంచేసి అమ్ముతున్నా రంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరెళ్లేందుకు మరో మార్గం లేక తప్పనిసరి పరిస్థితుల్లో వారు అడిగినంత డబ్బులు చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నారు. సంక్రాంతి పండుగ ఏమో కానీ ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు పండుగ చేసుకుంటున్నాయని విమర్శిస్తు న్నారు. ప్రైవేటు మిగతా 2లో ▶

చదువులమ్మ చెట్టు నీడలో..




పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులతో ద్వారకానగర్ పౌర గ్రంథాలయం నిండిపోతోంది. దాంతో చాలా మంది గ్రంథాలయ ఆవరణలో చెట్ల నీడలో కూర్చొని చదువుకుంటున్నారు. దీనికి అవసరమైన ఏర్పాట్లు గ్రంథాలయ అధికారులు చేపట్టారు. - న్యూస్‌లీడర్ / విశాఖపట్నం

పవన్‌పై అజ్ఞాతవాసి ఎఫెక్ట్ ?

పూర్తిస్థాయి రాజకీయాలకు ముందు చేదు అనుభవం • ఇది దేనికి సంకేతమో !

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం



నిరంతర రాజకీయాల్లోకి ఘనంగా రంగ ప్రవేశం చేద్దామనుకుంటున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కి 'అజ్ఞాతవాసి' సినిమా రూపంలో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. థియేటర్‌లోకి అడుగు పెట్టగానే డెక్ ఔట్ అయిపోయింది. ఈ సినిమా తర్వాత పవన్ మరో సినిమాకి కూడా అగ్రిమెంట్ చేసుకున్నాడని, కానీ రాజకీయ అవసరాల నేపథ్యంలో ఆ సినిమా చేయడం లేదని వార్తలు వినిపించాయి. దీన్ని బట్టి రాజకీయాల్లోకి వెళ్లే ముందు పవన్ సినీ సిరీస్‌లో అజ్ఞాతవాసి సినిమాని ఒక గొప్ప చిత్రంగా నిలిపేందుకు చాలా ప్రయత్నాలు జరిగాయి. దానిలో భాగంగానే ఆ చిత్రం ప్రమోషన్స్ కూడా చాలా భారీగా చేపట్టారు. సినిమా మిగతా 2లో ▶

అంతన్నారింతన్నారే !

- వినతుల పరిష్కారం 4వ వంతే..!
- అప్‌లోడ్ కూడా 30 శాతమే
- జన్మభూమి-మావూరులో కానరాని సత్వర పరిష్కారం

న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం



ఐదో విడత జన్మభూమి - మావూరు కార్యక్రమంలో సత్వర పరిష్కారం దిశగా కార్యచరణ రూపొందించామని ప్రభుత్వం చెప్పినా ఆ దిశగా చర్యలు జరగలేదు. జనవరి 2 నుంచి 10వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు అందిన వినతులు 9,49,592, అప్‌లోడ్ చేసిన వాటిలో పరిష్కరించిన వినతులు సంఖ్య 2,36,104 మాత్రమే. అసలు మొత్తం వినతుల్లో పూర్తిస్థాయిలో కూడా ప్రభుత్వం అప్‌లోడ్ చేయలేదు. 75 శాతం మాత్రమే ఇప్పటికీ అప్‌లోడ్ చేయగలిగారు. అప్‌లోడ్‌లు వేగవంతంగా జరగాలని సీఎం చంద్రబాబు చెబుతున్నప్పటికీ పూర్తిస్థాయి నమోదు జరగలేదు. వినతుల్లో దాదాపుగా వ్యక్తిగతమైనవే ఎక్కువగా వచ్చేయి. వాటిలో ఎక్కువగా రేషన్‌కార్డులు, పింఛన్ మంజూరు కోసమే ఉన్నాయి. అయితే నియోజకవర్గానికి ఇంతని ప్రభుత్వం నిబంధన పెట్టుకోవడంతో చాలా మంది ప్రజలు



మిగతా 2లో ▶

నారాయణ సైకిల్ సవారి

సచివాలయం దగ్గర అన్నక్యాంటిన్‌లో అల్పాహారం



న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ గురువారం ఉదయం తెల్లవారుజామున సైకిల్‌పై సవారీ చేశారు. ఉండవల్లి, పెనుమాక, మందడం మీదుగా సచివాలయానికి వచ్చారు. సైకిల్‌పై సచివాలయంలోకి నారాయణను అనుమతించలేదు. దీంతో ఆయన వెనుదిరిగి వెళ్లిపోయారు. అక్కడ అన్నాక్యాంటిన్‌లో అల్పాహారం మిగతా 3లో ▶



రైతుల భూములు క్వారీకి కట్టబెట్టారు


అనకాపల్లి వెంగమాంబ క్వారీకి ఇష్టారాజ్యంగా అనుమతులు

- రైతుల భూములు ఆక్రమించిన యాజమాన్యం
- అనుమతులు ఒక చోట- నిర్వహణ మరో చోట
- పట్టించుకోని అధికారులు



న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

కాసుల కక్కుర్తి అధికారుల కళ్లను మూసేసిందో ఏమో గానీ అనకాపల్లి మం డలం వెంకు పాలెం గ్రామంలో గల వెంగ మాంబ క్వారీ, వీవీఆర్ క్రషర్ నిబంధనలకు పూర్తి వ్యతిరేకంగా నడుస్తున్నారు. వ్యవసాయ భూముల్లో వారికి క్వారీ నడుపుకునే మిగతా 2లో ▶



శ్రీవారి సేవలో ఉప రాష్ట్రపతి

తిరుమల:



తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గురువారం ఉదయం దర్శించుకున్నారు. తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ మిగతా 3లో ▶



జగమేమాయ!



సార్ చిన్న ప్రశ్న.. ఈ బిల్లుమీదేనా ప్రాజెక్టులు అమరావతి నిర్మాణాలపై కూడా ప్రశ్నలు సంధిస్తారా..?

మట్టిని మనీగా మార్చేశారు

పెద్దయ్య చెరువులో మట్టి అక్రమంగా తరలింపు • పీకల్లోతు అవినీతి

న్యూస్‌లీడర్ @ గాజువాక

కాదేదీ సంపాదనకు అనర్హం అన్నట్టుంది గాజువాకలో టిడిపి నేతల తీరు. రాష్ట్ర ముఖ్యమంత్రి పథకాలను సయితం పక్క సంపాదనకు వాడేసుకొంటున్నారు. నీరు-చెట్టు పథకంలో వేలాది చెరువులను లోతు చేస్తున్న అధినేత ప్రకటనలు గుప్పిస్తుంటే చెరువుల్లో సయితం సొమ్మును పోగేసుకుంటున్నారు. రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలు సంపాదన కోసం 'మట్టి'కరుస్తున్నారు. చెరువులను లోతు చేయాల్సిన వారు పీకల్లోతు అవినీతిలో కూరుకుపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జలసిరులు కురిపించేందుకు చెరువులను లోతు చేసే పథకాన్ని ప్రవేశపెట్టింది. చెరువులు లోతు చేయడం ద్వారా వచ్చిన మట్టిని గట్టులుగా వేసి చెరువును పటిష్టం చేయడంతో పాటు నీటినిల్వ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు నీటిపారుదల శాఖకు అదనంగా నీటి



వనరుల అభివృద్ధి(వాటర్ రీసోర్సెస్‌డెవలప్‌మెంట్)బాధ్యతను కూడా అప్పగించింది. అయితే పారిశ్రామిక వాడ గాజువాకలో వేలాది ఎకరాల భూమి పరిశ్రమలకోసం సేకరించారు. ఉన్న భూములు సయితం వ్యవసాయేతర అవసరాలకోసం వినియోగిస్తున్నారు. అయితే రియల్ ఎస్టేట్, భవన నిర్మాణ పనులు వేగవంతం కావడంతో మట్టికి మిగతా 2లో ▶



సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

2

విశాఖపట్నం | శుక్రవారం 12-1-2018

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Almirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3. Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300

GENERAL

WET CLOTHES HANGER
Ph:9849400823

FREE HOTEL MANAGEMENT TRAINING & PLACEMENT
Qlf : 10th to Degree (P/F)
Age : 21 to 30 Years
IAHMT
Maddilapalem, Vizag
77992 34584
99129 45144

WANTED

కావలెను
ఆఫీస్ అసిస్టెంట్, ఆఫీస్ బోయ్స్ కావలెను. సుమారు 3 సం॥లు అనుభవం గల ఫోటోగ్రాఫర్ కావలెను.
70361 51516

ఉద్యోగ అవకాశం
విశాఖలో నెం.1 సంస్థలో పనిచేయుటకు AGMs/CMM/s కావలెను. 30+ M/F Rtd P/F గృహిణులు. నో ఫీజ్ వర్క్ అధిక ఆదాయం పొందండి
87907 94797
72074 13681

HOME BASED
BSS Pvt Ltd
HOME BASED DATA ENTRY WORK PROVIDER HERE.
SYSTEM + NET REQUIRED
0891-2730599
70757 49592

సత్య సివిల్ బిల్డింగ్ వర్క్స్
హౌస్ పెయింటింగ్, ప్లంబింగ్, పుట్టి వర్క్, POP సీలింగ్, వుడ్ పాలిష్, న్యూ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ & రీమోడెలింగ్ చేయబడును.
90524 63962

PLOT FOR SALE
కొత్తవలసలో గోల్డ్‌స్టార్ జంక్షన్ దగ్గర ప్లాట్స్ అమ్మకానికి సిద్ధంగా ఉన్నవి. (ప్లాట్స్ రోడ్డుకు ఆనుకొని ఉన్నవి)
(No Mediator)
6281962575, 6281950265

స్థలం అమ్మకం
అనకాపల్లి స్టేషన్ రోడ్డులో గల మళ్ళవీధి దారిలో గల పోతంశెట్టి వారి వీధిలో 84.90 గజాల గల ఇంటి స్థలం అమ్మకానికి కలదు.
99894 58584

ఉద్యోగ అవకాశాలు
బ్యాంకుకు సంబంధించిన ఆఫీసులో పనిచేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. జీతం : రూ.10,000/-లు నుండి
81424 85443
89199 92357

ఎగ్జిక్యూటివ్స్ కావలెను
ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు ఆన్‌లైన్ ద్వారా ఫైనాన్స్ ఇప్పించుటకు, మా ఆఫీసు నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించు వేళలు : మ. 2.30 నుంచి సా.6 గంట వరకు
96423 75306

WANTED
SBI life లో టెలికాలర్స్, కన్సల్టెన్స్, ఎస్.ఎస్ కావలెను. పార్ట్ టైమ్ కారకు డ్రైవర్, టీచర్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. వయస్సు : 28 - 60 సం. పాన్ కార్డుతో సంప్రదించగలరు.
79810 07139

WANTED
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER
- DESIGNER
- OFFICE ASSISTANT
93942 93547

PLOTS FOR SALE
ప్రతి నెల రూ. 5,000/- సులభ వాయిదాలలో వెల్లించి ప్లాట్ సొంతం చేసుకొండి. (బుకింగ్) అమౌంట్ రూ. 25,000/- మాత్రమే. గజం : రూ. 3,000/- మరియు 3 రకాల ఆదాయం పొందండి
సంక్రాంతి శుభాకాంక్షలతో..
95020 27082
89198 32092

LAND FOR SALE
2Acres Land Near BARC 200Ft Road, 3KM from Atchuthapuram Road @ 65 Laks Per Acre.
Duplex Villa at 200Sq Yards
1500Sft Nr. Steel Plant @ 45 L.
9493945608, 9246553555

FLAT FOR SALE
1500 Sft E/F, at Madhuranagar, Shankarmatam Road @ 67L.
2000 Sft S/F. Flats at Maddilapalem, Krishna College Road Rs.4700 Per Sft. No GST
Contact: 9246553555

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759

రుద్రాక్షలు
పటిక, పాదరసం, సల్లరాయి శివలింగాలు, ఏకముఖం నుంచి 14 ముఖాల వరకు రుద్రాక్షలు శివరాత్రి సందర్భంగా మావద్ద అతి తక్కువ ధరలకే లభించును.
రేవతి ఎంటర్‌ప్రైజస్
ఫోన్:0891-2525314, 98852 40389

WANTED
RESTAURANT MANAGERS
COOKS :
Specialist in
Hyderabad Biriyani
Multi Cusine Indian,
Chinies, Varieties
Chapati, Non, Roti
North Indian Dishes
Restaurant
Servers and Cleaners
Please send your experience details and expected salary to email : restaurant386@gmail.com
Passport or Aadhar card as I.D. Proff Required
Cell : 6281962575

కావలెను
ప్రముఖ దినపత్రికలో పనిచేయుటకు సేల్స్ ప్రమోటర్స్ కావలెను.
కమీషన్ + బస్‌పాస్
89787 77537

టైలర్స్ కావలెను
నైటీస్ కట్టుటకు అనుభవం గల టైలర్స్ మర్రిపాలెం ఏరియాలో పనిచేయుటకు కావలెను.
89789 18337

కావలెను
ఐస్‌క్రీం పార్లర్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను.
94939 39341

EDUCATION

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ హోమియో చికిత్స కొరకై సంప్రదించండి.
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజెస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

WANTED
వైజాగ్ సీతమ్మధార కార్‌వాష్ సెంటర్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను.
జీతం 6000/-
(అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం)
99855 28026

మీరు ఇన్సూరెన్స్ ఏజెంట్‌గా పనిచేస్తున్నారా? ప్రస్తుతం మీరు సంపాదించే మొత్తానికి 60% అదనంగా సంపాదించే అద్భుత అవకాశం.
98665 42977
89195 67355

కావలెను
ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు అనుభవం గల వెయిటర్స్, దోశ మాస్టర్స్ కావలెను.
హోటల్ నేతివిందు
రామ్‌నగర్, రఘువేంద్రా స్వామి గుడి ఎదురుగా, విశాఖపట్నం.
94926 85233

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999

FREE EDUCATION
100% Scholarships Available For Higher Education.
BBA, BCA, B.Sc(Ag), B.Arch, B.Pharma, B.Tech, M.Tech, MBA, MCA, Nursing, Hotel Management, LLB etc..
Call Admission GURU
88005 52772
81215 27999

పండగకు వెళ్లగలమా ?

ధరలు వసూలుచేస్తున్నాయి. ప్ర యాణీకుల అవసరాన్ని నగదు చేసుకుంటున్నాయి. ఉత్తరాంధ్రా జిల్లాల నుంచి హైదరాబాద్, బెంగుళూరు,చెన్నయ్ వంటినగరాలకు వలసివెళ్ళి పనిచేస్తున్న వేలాదిమంది ప్రయాణీకులు విశాఖచేరుకున్న తర్వాత మాత్రమే వారి స్వంతగ్రామాలకు వెళ్ళాలి. ఈఅవకాశాన్ని క్యాష్ చేసుకుంటున్నాయి ట్రావెల్స్ యాజమాన్యాలు, రెగ్యులర్‌గా హైదరా బాదుకు నాన్‌ఏసీ రూ.600 టికెట్ ధర కాగా, పండుగధర రూ.1400గా,ఏసీ రూ.900ను రూ.2400గా పెంచేశారు .రెట్టింపుధరలు పెంచేయడంతో ప్రయాణీకులు గగ్గోలు పెడుతు న్నారు. ఒకవ్యక్తి రానుపోను చార్జీలు సుమారు రూ.5000 ఖర్చుఅయితే ఒక కుటుంబం పండుగకు ఇంటికివచ్చి వెళితే రూ.25000 టికెట్టు చార్జీ లకే ఖర్చుఅయితే మిగతా పండుగఖర్చుల మాటేమిటని మధ్య తరగతి,కూలిపనులు చేసుకునే ప్రజలకు ఈ ధరల కారణంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేటు ట్రావెల్స్‌కు ఏమాత్రం తీసిపోకుండా ఆర్టీసీ కూడా రేట్లు రెట్టింపు చేసింది. రెగ్యులర్‌గా తిరిగే హైదరాబాదు సర్వీసులకు అదనపుచార్జీలు లేకుండా కేవలం సంక్రాంతి కోసం కొన్ని ప్రత్యేక సర్వీసులను తిప్పుతున్నారు. వాటిపై అధనపు బారం ప్రయాణి కులకు తప్పడంలేదు. విశాఖ నుంచి హైదరాబాద్ కు నాన్‌ఏసీ రూ850 రెగ్యులర్‌ధర అయితే రూ.1200 పండుగరేటుగా,ఏసీ రూ.1200 వుంటే రూ.1800 స్పెషల్‌దరగా నిర్ణయించారు. అలాగే బెంగుళూరు,చెన్నయ్‌లకు కూడా ధరలు 50శాతం అధికంగా పెంచే శారు. హైదరాబాదుకు 25సర్వీసులు రెగ్యులర్‌గా వుండగా పండుగ తేదీ9నుంచితేదీ13 వరకూ అయిదురోజులు 70సర్వీసులు అదనంగా ఆర్టీసీ నడుపుతోంది. అదేవిదంగాబుంగుళూరు,చెన్నయ్‌లకి ప్రతిరోజు ఒక ఏసీ సర్వీసువుండగా పండుగకు ప్రతిరోజు రెండు నాన్‌ఏసీ సర్వీ సులు నడుపుతున్నారు. బెంగుళూరుకు ఏసీరెగ్యులర్ ధర రూ. 1800కాగా పండుగకు నాన్‌ఏసీ రూ1800 గా,చెన్నయ్‌కి రెగ్యులర్‌ఏసీధర రూ.1200కాగా పండుగకు నాన్‌ఏసీ రూ.1200గా పెంచేశారు. ఇలా సమయాన్ని ఆసరాగా తీసుకుని ధరలు పెంచడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రత్యేక సర్వీసులకే అదనపు ఛార్జీలు

ప్రయాణీకుల సౌలభ్యం దృష్ట్యా అదనపు సర్వీసులు నడుపుతూ వాటికి మాత్రమే అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నాం. రెగ్యులర్ సర్వీసులకు ఎలాంటి అదనపు ఛార్జీలు తీసుకోవడం లేదు. పండుగ సమయాల్లో ఒకవైపు మాత్రమే ప్రయాణీకులు వుంటారని రెండోవైపునుంచి ఖాళీగా బస్సులు వెనుతిరగాల్సివస్తుంది. విశాఖనుంచి కాకినాడ, రాజమండ్రి, విజయవాడ, శ్రీకాకుళం, సోంపేట, పలాస, పర్లాకిమిడి, ఇచ్ఛాపురం వంటి సదూరప్రాంతాలకు సర్వీసులు నడుపుతున్నప్పటికీ ఎలాంటి అదనపుచార్జీలు వసూలుచేయం.

- సుదీష్‌కుమార్, రీజనల్ మేనేజర్, ఏపీఎస్‌ఆర్టీసీ

(మొదటి పేజీ తరువాయి)

బస్సు ఆపరేటర్లు కూడా తత్కాల్ విధానాన్ని అమలు చేస్తున్నారని చెబుతున్నారు. డిమాండ్ ఉన్న రూట్లలో టికెట్ ధరను మూడు రెట్లు పెంచ డంతోపాటు 50 శాతం అదనంగా వసూలు చేస్తున్న ట్లు ప్రయాణికులు తెలిపారు. రవాణాశాఖ వీరికి పరోక్షంగా సహకరిస్తోందని ఆరోపిస్తున్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్‌లో రెట్టింపు ధరలు.. ప్రైవేట్‌కు ధీటుగా ఆర్టీసీ పయనం

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ట్రావెల్స్‌తో పాటుగా ఆర్టీసీ కూడా ప్రయాణీకుల నుంచి రెట్టింపు

రైతుల భూములు క్వారీకి కట్టబెట్టారు

(మొదటి పేజీ తరువాయి)

అనుమతి ఇవ్వడమే పెద్ద తప్పిదం కాగా, వచ్చిన అనుమతికి మించిన పరిధిలో క్వారీలు నడుస్తున్నా పట్టించుకోకపోవడం మరింత దారుణం. అనుమతి వచ్చింది ఒక సర్వే నెంబరులో అయితే, క్రషర్లు మాత్రం వేరే సర్వే నెంబరులో ఉంటున్నాయి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు పరిశీలిస్తే వి.వి.ఆర్. క్రషర్స్ & కనస్ట్రక్షన్స్ సంస్థకు పద్మనాభం మండలం సర్వే నెంబరు 1లో, నాతరవరం మండలం గన్నవరం సర్వే నెంబరు 18లో, అనకాపల్లి మండలం కుంచంగి సర్వే నెంబరు 306,307,308లోను, అనకాపల్లి మండలం వెంకుపాలెం సర్వే నెంబరు 193,303లో క్రషర్లు ఉన్నాయి. అయితే వెంకుపాలెంలో గల క్రషర్, క్వారీ పూర్తి అనధికారికంగా నడుస్తున్నాయి. ఈ క్వారీ, క్రషర్ నిర్వహణకు గాను సంస్థ యజమాని పచ్చర్ల వెంకటేశ్వరరావు ఎంవీపీ కాలనీలో గల తన ఇంటిని హామీగా చూపించాడు. దాని విలువ అక్షరాలా 2.20కోట్ల రూపాయలు. హామీని చూస్తేనే అర్థమవుతోంది అక్కడ ఎంత పెద్ద క్వారీ ఉందనేది. అక్కడ దాదాపుగా పది ఎకరాల విస్తీర్ణంలో ఆ సంస్థ క్వారీ నడుస్తోంది. కానీ నిజానికి అదంతా సంస్థకు చెందిన స్థలం కాదు. ప్రభుత్వ భూమి. పైగా వ్యవసాయానికి ఉపయోగకరమైనది. గ్రామానికి చెందిన రాపేటి, లెక్కల కుటుంబీకులు అనాదిగా ఆయా భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ వస్తున్నారు. వారు ఆ భూములకు శిస్తు కట్టిన ఆధారాలు కూడా ఉన్నాయి. కానీ అవేవీ పట్టించుకోకుండా అధికారులు ఆ వ్యవసాయ భూముల్లో క్వారీ నిర్వహణకు గాను అనుమతులు ఎలా ఇచ్చారో అర్థం కావడం లేదు. సీతానగరం రెవెన్యూ పరిధిలోని వెంకుపాలెం సర్వే నెంబరు 193లో గల 2.7ఎకరాల్లో, అదే గ్రామంలోని సర్వే నెంబరు 303లో గల 5.4ఎకరాల్లో క్వారీ నిర్వహణకు గాను అనుమతులివ్వాల్సిందిగా మైన్స్ కార్యాలయంలో 2010 మే 11వ తేదీన దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తు వెంకటేశ్వరరావు కుమారుడు శ్రీనివాసులు బాబు పేరు మీద ఉంది. దరఖాస్తు తేదీనే మైన్స్ శాఖ సదరు భూములకు సంబంధించిన క్లాసిఫికేషన్ వివరాలు ఇవ్వాలంటూ అనకాపల్లి తహశీల్దార్‌కు లేఖ రాసింది. కానీ అప్పటి నుంచి సుమారు మూడున్నర సంవత్సరాల పాటు రెవెన్యూ శాఖ నుంచి ఎలాంటి ఎన్‌ఓసీ విడుదల కాలేదు. దాంతో తిరిగి శ్రీనివాసులు బాబు అర్జీ చేసుకోగా 2016 ఏప్రిల్ 2వ తేదీన అప్పటి తహశీల్దార్ భాస్కరరెడ్డి ఆర్ఐ, వీఆర్వో, సర్వేయరుతో కలిసి సర్వే చేయించారు. సర్వే నెంబరు 193లో 2.7ఎకరాల కొండ పోరంబోకు ఉందని పేర్కొన్నారు. అలాగే 303సర్వే నెంబరులో సబ్ డివిజన్ 1 నుంచి 12వరకు ఉన్నది కూడా ప్రభుత్వ భూమేనని ధృవీకరించారు. అయితే అప్పటికే ఆ గ్రామానికి చెందిన కొందరు అక్కడ సాగులో ఉంటూ పట్టాల కోసం ఆశిస్తూ వచ్చారు. తదుపరి శ్రీనివాసులు బాబు 20.9.2016న కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు ఈ విషయంపై అర్జీ చేసుకున్నారు. రెవెన్యూ శాఖ నుంచి ఎన్‌ఓసీ ఇవ్వాల్సిందిగా కోరారు. దానిపై జీఓ నెంబరు 107ను అనుసరించి ఎన్‌ఓసీపై పరిశీలన చేయాలని కలెక్టర్ కార్యాలయం నుంచి అనకాపల్లి ఆర్డీఓ కార్యాలయానికి లేఖ అందింది. తప్పితే ఎన్‌ఓసీ మంజూరు చేయమని చెప్పలేదు. అప్పటి ఆర్డీఓ



బి.పద్మావతి కూడా అదే ఆదేశాలను తహశీల్దార్ కార్యాలయానికి బదలాయించారు. 107జీఓ ప్రకారం క్వారీల మంజూరు అధికారాన్ని ప్రభుత్వం మైన్స్ శాఖ నుంచి మండల తహశీల్దార్‌కు బదలాయించింది. అదే అప్పటి తహశీల్దార్‌గా ఉన్న పి.కృష్ణమూర్తికి ఆసరాగా మారింది. వెనువెంటనే తన చేతి వాటం చూపించి క్వారీని మంజూరు చేయడంతో మైన్స్ శాఖ కూడా పచ్చ జెండా ఊపేసింది. అదే సమయంలో సర్వే నెంబరు 303కు సంబంధించి పెద్ద కుంభకోణం జరిగింది. అంతకు ముందు వరకు ప్రభుత్వ భూమిగా ఉన్న దానికి బదులు మీ భూమి పోర్టల్‌లో కొన్ని సబ్ డివిజన్లలో అనుభవ దారులు ఉన్నట్టుగా సృష్టించారు. సబ్ డివిజన్ 1లో పది సెంట్ల భూమిని ముమ్మిన వరహాలు పేరు మీదకు, సబ్ డివిజన్ 4లోని 13సెంట్ల భూమిని పొలమరశెట్టి రాంబాబు పేరు మీదకు, సబ్ డివిజన్ 5లోని 51సెంట్ల భూమిని ఎవరైతే క్వారీ యజమాన్ని ఉన్నారో పచ్చవ వెంకటేశ్వరులు అతని పేరు మీదకు, మళ్లీ సబ్ డివిజన్ 11లోని 52సెంట్ల భూమిని ముమ్మిన వరహాలు పేరు మీదకు, 12లో ఉన్న 62సెంట్ల ప్రభుత్వ భూమిని పచ్చవ వెంకటేశ్వరుల పేరు మీదకు మార్చేసి పాస్ పుస్తకాలు ఇచ్చేశారు. దాంతో ఆ భూములు వారిష్టారాజ్యంగా మారిపోయాయి. అప్పటి వరకు ఆ భూముల్లో సాగులో ఉన్న వారికి తీరని అన్యాయం జరిగింది. నిజానికి శ్రీనివాసులు బాబు సర్వే నెంబరు 194లో రాపేటి అప్పలనాయుడు అనే వ్యక్తి పేరు మీద ఉన్న 2.43ఎకరాల భూమిని కొనుగోలు చేసి దానిలో క్వారీ అనుమతులు పొందాడు. పక్కనున్న ప్రభుత్వ భూముల మీద కన్నేసిన తర్వాత ఆ భూముల్లో కూడా క్వారీ నడుపుకోవడానికి అనుమతులు కోరాడు. అంతటితో ఆగకుండా ప్రభుత్వ భూమిని అనుకుని సర్వే నెంబరుల 303లో ఉన్న సబ్ డివిజన్లు 13 నుంచి 18వరకు గల 2.56ఎకరాల స్థలాన్ని కూడా ఆక్రమించేశాడు. దీనిపై అప్పటి నుంచి ఫిర్యాదుల పర్వం కొనసాగుతూనే ఉంది. వెంకుపాలెం వీఆర్వోగా రాపేటి అప్పారావు ఉన్నప్పుడు ఈ భూ కుంభకోణం, అక్రమ క్వారీ స్థాపన జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ క్వారీ ఎంత అన్యాయంగా నడుస్తోందంటే దాని నిర్వహణకు పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని పంచాయతీ కార్యదర్శి లిఖిత పూర్వకంగా ఇచ్చారు. పంచాయతీ అనుమతి లేకుండానే క్వారీ నిర్వహణకు మైన్స్, రెవెన్యూ, అటవీశాఖలు అనుమతించాయంటే అవినీతి ఎంత భారీగా జరిగిందో అర్థమవుతోంది. పాత ఎస్‌ఎఫ్‌ఐలో ఉన్న పేర్లు తొలగించి మీ భూమి ఆవిర్భావం తర్వాత రూపు దిద్దుకున్న కొత్త ఎఫ్ ఎంబీలో అక్రమార్కుల పేర్లు చేర్చారు. అయితే 251సర్వేనెంబరులో శ్రీనివాసులు బాబుకు ఒక క్రషర్ ఉంది. దాని వలన ఎగిసి పడే దుమ్ముధూళి కారణంగా పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో సాగు చేసుకుంటున్న వారు ఇబ్బందులు పడే వారు. ఏడాదికి పది వేల రూపాయలు ఇవ్వడానికి, సాగు భూముల్లో ఉన్న వ్యర్థాలను రైతులే తొలగించుకోవడానికి ఒప్పందం కుదిరింది. అదే ఒప్పంద పత్రాన్ని శ్రీనివాసులు రాజు తాను రైతుల భూమిని లీజుకు తీసుకున్నట్టుగా మార్చేసి క్వారీ నిర్వహణ కోసం అనుమతులకు అర్జీ పెట్టుకున్నాడు. అధికారులు క్షేత్ర స్థాయి విచారణ చేపట్టకుండానే , విచారణలో ఇబ్బందులు లేవని తేలిందంటూ నివేదిక తయారు చేశారు. దాంతో క్వారీ మంజూరైపోయింది. కనీసం రైతుల నుంచి లీజుకు తీసుకున్నట్టుగా పత్రాలు ఇచ్చినప్పుడైనా అది వ్యవసాయ భూమి గనుక క్వారీ మంజూరు చేయకూడదని అధికారులు గుర్తించ లేకపోయారు. ఈ అక్రమ భాగోతంపై భూములు కోల్పోయిన రైతులు సిట్‌కు, జిల్లా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు ఆవిషయాన్ని ఆర్డీఓ కార్యాలయానికి బదలాయించగా ఈ ఏడాది నవంబర్ 21వ తేదీన క్వారీ నిర్వహణకు ఉన్న అనుమతి పత్రాలతో విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ అయినా ఇంత వరకు వీవీఆర్ క్రషర్స్ యాజమాన్యం హాజరు కాకుండా అధికారులను మేనేజ్ చేస్తోంది. దీన్ని బట్టి అధికారులు ఆ సంస్థకు ఎంతగా అమ్ముడుపోయారనేది తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి క్వారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అంతన్నారింతన్నారే !

(మొదటి పేజీ తరువాయి)

నిరుత్సాహానికి గురయ్యారు. ఈ క్రమంలోనే జన్మభూమి-మావూరు నిర్వహణపై సగంమంది బాగోలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఐవీఆర్‌ఎస్ ద్వారా నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణలో గణాంకాలే ఇందుకు సాక్ష్యం. అందిన వినతుల్లో అత్యధికంగా గుంటూరు జిల్లాలో 1,21,814, అత్యల్పంగా శ్రీకాకుళం జిల్లాలో 24,165 వచ్చాయి. అప్‌లోడ్ చేసిన వినతులు 7,09,955 (75శాతం) అంఅదులో అత్యధికంగా కృష్ణా జిల్లా నుంచి 1,05,964 (99శాతం), అత్యల్పంగా కర్నూలు జిల్లా నుంచి 46,589 (51శాతం), అప్‌లోడ్ చేసిన వాటిలో ఆర్థిక వినతులు (వ్యక్తిగతం) 6,29,816. అందులో అత్యధికంగా కృష్ణా జిల్లా 98,277, అత్యల్పంగా శ్రీకాకుళం జిల్లాకు 15,675 ఉన్నాయి. అప్‌లోడ్ చేసిన వాటిలో ఆర్థికేతర వినతులు (వ్యక్తిగతం) 20,438 కాగా అందులో అత్యధికంగా గుంటూరు జిల్లా నుంచి 4,373, అత్యల్పంగా నెల్లూరు జిల్లా నుంచి 621 అప్‌లోడ్ చేసిన వాటిలో ఆర్థిక వినతులు (సమూహం) 21,724లో అత్యధికంగా విశాఖ జిల్లా నుంచి 3,078, అత్యల్పంగా కర్నూలు జిల్లా నుంచి 557 ఉన్నాయి. అప్‌లోడ్ చేసిన వాటిలో ఆర్థికేతర వినతులు (సమూహం) 37,979 కాగా అత్యధికంగా తూర్పు గోదావరి నుంచి 4,656 అత్యల్పంగా శ్రీకాకుళం జిల్లా నుంచి 1,253 ఉన్నాయి. అప్‌లోడ్ చేసిన వాటిలో పరిష్కరించిన వినతులు 2,36,104 కాగా అత్యధికంగా కృష్ణా జిల్లా నుంచి 63,151,అత్యల్పంగా పశ్చిమ గోదావరి నుంచి 1,958 అందాయి.

పవన్‌పై అజ్ఞాతవాసి ఎఫెక్ట్ ?

(మొదటి పేజీ తరువాయి)

థియేటర్ల దగ్గర ప్రేక్షకులను కిక్కిరిసిపోయేలా చేసేందుకు అవసరమైన హైప్ తీసుకురావడానికి నానా హైరానా పడ్డారు. అంతేనా ! ప్రత్యేక షోలకు అనుమతి కూడా తెచ్చుకున్నారు. ఈ అదనపు షోల విషయంలోను పెద్ద హైడ్రామా నడిచింది. చిత్ర నిర్మాతలు రోజుకు ఏడు ఆటల ప్రదర్శనకు అనుమతి కోరడం, తర్వాత ప్రభుత్వం దానిని 5కు కుదించి అనుమతించడం జరిగింది. ఇంత భారీగా అడుతుండుకున్న అజ్ఞాతవాసి తొలి ఆటకే బాక్స్ ఆఫీస్ దగ్గర బోల్తా కొట్టేసింది. ఎంతో కంగారు పడి 170రూపాయలు పెట్టి టికెట్ కొన్న చాలా మంది సినీ అభిమానులు తొలి ఆట టాక్ బయటికి వచ్చాక వాటిని సగం ధరకే అమ్ముకుని ఇంటికి వెళ్లిపోయారంటే చిత్రం ఎంత బాగుందో అర్థం చేసుకోవచ్చు. సామాన్య ప్రేక్షకులే కాకుండా పవన్ అంటే పీకలు కోసుకునే అభిమానం ఉన్న వారికి కూడా సినిమా అంతగా నచ్చినట్టు కనిపించడం లేదు. పూర్తి స్థాయి రాజకీయాల్లోకి వచ్చే ముందు ఈ చిత్రం ఘన విజయం సాధించి ఉంటే పవన్ పొలిటికల్ కెరీర్‌కు కొత్త ఊపు వచ్చేది. కానీ ఇలా పరాజయం చవి చూడడం ఇతరత్రా సంకేతాలకు అవకాశమిస్తోంది. పైగా ఇకపై పవన్ సినిమాలు చేయకుండా రాజకీయాలకు పరిమితమైపోతే గనుక ఒక హీరోగా పవన్ కల్యాణ్ ఆఖరి చిత్రం ఒక చేదు అనుభవంగా మిగిలిపోతుంది.

మట్టిని మనీగా మార్చేశారు

(మొదటి పేజీ తరువాయి)

మంచి గిరాకీ ఉంది. ఈ డిమాండ్‌ను సొమ్ముచేసుకొనేందుకు తెలుగు తమ్ముళ్లు నడుం బిగించారు. ఎమ్మెల్యే సిఫార్సులేఖలతో నీరు-చెట్టు పథకంలో అనుమతులు పొంది, తర్వాత నిబంధనలకు తూట్లు పొడుస్తూ అక్రమ సంపాదన కోసం మట్టి కరుస్తున్నారు. ఈ తతంగంలో కక్కుర్తి పడుతున్నది అధికార పార్టీ నేతలు కావడంతో అధికారులు సయితం చేతులు ముడుచుకొని కూర్చుంటున్నారు. దీంతో మట్టి మనీగా మారిపోతుంది. అధికార మట్టిపాములు మన్నును మింగేస్తున్నారు. చెరువులు ధీనంగా నోళ్లు తెరుస్తున్నాయి. భూగర్భ జలాల పెంపు సంగతి పక్కనబెట్టి టిడిపి నాయకులు అవినీతి బురదలో కూరుకుపోయి జలతాండవమాడుతున్నారు. చెరువుల్లో మట్టి అక్రమ తరలింపుపై లీడర్ ప్రత్యేకథనమిది. గాజువాక పారిశ్రామికవాడగా అభివృద్ధి చెందడంతో వ్యవసాయేతర పనులకోసం భూ వినియోగం పెరిగింది. దీంతో చెరువులు ఏళ్ల తరబడి మట్టితో కప్పబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో జలసిరులు పెంపొందించాలన్న ఉద్దేశ్యంతో నీరు-చెట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే అధికారులు మాత్రం లోతు చేయాల్సిన అవసరమున్న చెరువులను గుర్తించి పనులు కలెక్టర్ ద్వారా మంజూరు చేయాల్సి ఉంది. దీన్ని పట్టించుకోని ఇరిగేషన్‌శాఖాధికారులు కేవలం రాజకీయ సిఫార్సులను అధారం చేసుకొని పనులు మంజూరు చేస్తున్నారు. దీంతో మట్టికి డిమాండ్ ఉన్న చెరువులను టిడిపి కార్యకర్తలు గుర్తించి ఎమ్మెల్యే సిఫార్సుల ద్వారా పనులు చేజిక్కించుకొంటున్నారు. గాజువాక మండలం జగ్గరాజుపేట రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 23,24లలో పెద్దయ్య చెరువు ఉంది. వీటి విస్తీర్ణం 13.62, 5.58గాఉంది. మొత్తం విస్తీర్ణం 19.2ఎకరాలుగా ఉంది. దీనిపై కన్నేసిన టిడిపి నేత ఒకరు కలెక్టర్ నుంచి అనుమతి పొందారు. అయితే ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజినీరు(వాటర్ రిసోర్సెస్)అనుమతి ప్రకారం కేవలం మీటరు లోతు మట్టిని(డిసిల్ట్)తొలగించాల్సి ఉంది. అలాగే తొలగించిన మట్టిని గట్టు పటిష్టానికి వినియోగించాలి. రూల్ (10)హెచ్ కు విఘాతం కలగకుండా స్లూయిస్‌లు ధ్వంసం కాకుండా లోతు చేయాల్సి ఉంది. అయితే ఇవేమీ పట్టించుకోకుండా వందలాది లారీలతో మట్టిని విక్రయించుకొంటు సొమ్ముచేసుకుంటున్నారు. ఈ చెరువు తవ్వడం వలన సమీపంలో నిర్మించిన అపార్ట్‌మెంటులకు ఇబ్బంది కలుగుతుందని అపార్ట్‌మెంట్ వాసులు చేస్తున్న ఆందోళనను సయితం పట్టించుకోకుండా మట్టితవ్వకాలు సాగిస్తున్నారు. లక్షలాది క్యూబిక్ మీటర్ల మట్టిని విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. మీటరు లోతుకు మించి మట్టిని తవ్వకూడదన్న నిబంధనను పక్కనబెట్టి మట్టికోసం కక్కుర్తితో లోతు చేయడం ఇబ్బందిగా మారింది. అలాగే సీనరేజ్ చార్జీలుగా క్యూబిక్ మీటరుకు 30రూపాయలు పంచాయతీ లేదా జీవిఎంసీ వార్డుకు జమచేయాలన్న నిబంధనను ఇక్కడ పట్టించుకోవడం లేదు. అయితే మట్టి విక్రయాలు ఇంత బహిరంగంగా సాగిపోవడానికి కారణం నీకిది-నాకిది అన్న వ్యవహారమే కారణమంటున్నారు. మట్టిని విక్రయించగా వచ్చిన సొమ్ము కార్యకర్త జేబులోకి, ప్రభుత్వం నుంచి వచ్చిన బిల్లు నాయకులు జేబులోకి చేరడమే అధికారుల మౌనానికి కారణమంటున్నారు. ఇకనైనా సంబంధిత ఇరిగేషన్, మైన్స్‌అండ్‌జియాలజీ అధికారులు అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై కొరడా ఝుళిపించాలని పలువురు కోరుతున్నారు.

FLAT FOR SALE
పూర్ణామార్కెట్ కి అతి చేరువులో నూతనంగా నిర్మించబడిన ఫ్లాట్స్, గ్రూప్ హౌస్ నందు 1 BHK 18 లక్షలకే అమ్మకమునకు కలవు.
2 ఫ్లాట్స్ మాత్రమే కలవు.
91602 93999
91605 99333

వైష్ణవి మాతా యాత్ర స్పెషల్
పాపికొండలు, బస్సు, బోటు యాత్ర. ఉత్తర, దక్షిణ దేశ యాత్రలు వేయబడును. చార్‌దామ్ యాత్ర రైలులో తీసుకొని వెళ్ళబడును.
సి.ఎస్.ఎమ్ కాంప్లెక్స్, కంచరపాలెం మెట్టు, విశాఖపట్నం.
97039 16308
92900 57003

Dwaraka

సంచలన వార్తాపత్రిక లీడర్

విశాఖపట్నం సిటీ

3

విశాఖపట్నం

శుక్రవారం 12-1-2018

16 వరకు సెలవులో జీవీఎంసీ కమిషనర్

విశాఖసిటీ న్యూస్‌లీడర్ : జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ గురువారం నుంచి సెలవులో వెళ్లను న్నారు సంక్రాంతి పండగ సందర్భంగా ఈ నెల 11 నుంచి 16 వ తేది వరకూ కమిషనర్ సెలవులో ఉంటారు 17 వ తేదిన విధులకు హాజరు కానున్నారని కమిషనర్ చాంబర్ సిబ్బంది తెలిపారు. సెలవు కాలంలో జీవీఎంసీ అదనపు కమిషనర్(జనరల్) జీవీవీఎస్ మూర్తి ఇన్ చార్జి కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు.

వినియోగదారుల హక్కుల సాధనకు ఉద్యమిస్తాం

కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి మూర్తి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మూర్తి

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: వినియోగదారుల హక్కుల, సమస్యల పరిష్కారినికై సూచనలు, సలహాలు తెలియజేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది వాలంటీరిలను నియమించనున్నట్లు కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి వి.యస్.యస్. మూర్తి తెలియజేశారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ వికాస్ పాండే ఆధ్వర్యం లో 73 వినియోగదారుల అవగాహన కార్యక్రమాలు జరిగాయన్నారు. ఇందులో విశాఖలో అత్యధికంగా 45 కార్యక్రమాలు నిర్వహించామన్నారు. 2018 సంవత్సరం లో రాష్ట్ర వ్యాప్తంగా 500 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వినియోగదారులను చైతన్యపరచనున్నామని వెల్లడించారు. అనైతిక విద్య విధానముపై ఉద్యమం ప్రారంభిస్తామన్నారు. నగర ఉపాధ్యక్షుడు మార్టిన్‌లెస్లీ మాట్లాడుతూ నరగంలో 82 వార్డులలో కమీటిలు నియమించి వారి ద్వారా వినియోగదారుల హక్కులు, బాధ్యతలుపై అవగాహన కల్పిస్తామన్నారు. సమస్యలు, సలహాలకు 99636 33653, 96764 94569 సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వి. రవి.కుమార్ పాల్గొన్నారు.

ఇగ్నో కోర్సులలో పూర్తి ఫీజు రాయితీ

- జనవరి 2018 సెషన్‌లో చేరే వారికి ఈ సదుపాయం
- సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ కోర్సులవారికి మాత్రమే
- జనవరి 31 అడ్మిషన్స్‌కు ఆఖరు తేదీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జనవరి 2018 సెషన్‌లో తమ కోర్సులలో చేరే విద్యార్థులకి పూర్తి ఫీజు రాయితీ పథకాన్ని ప్రకటించింది. ఇదివరకు ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ పథకానికి ఇది కొనసాగింపు. ఇగ్నో అందించే అన్ని సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ, పరిశోధన కోర్సులకు జనవరి 2018 సెషన్లో చేరే విద్యార్థులకి ఈ రాయితీ వర్తిస్తుంది. ఈ విధానంలో ఇగ్నో కోర్సులలో ఫీజు రాయితీ పొందాలనుకునే అభ్యర్థులు విశాఖపట్నంలోని ప్రాంతీయ కేంద్రంలో గానీ వివిధ పట్టణాలలో ఉన్న ఇగ్నో అధ్యయన కేంద్రాలలో గానీ అప్లికేషన్ స్వయంగా అందజేయవచ్చునని ఇగ్నో ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ ఎస్.రాజారావు తెలిపారు.

అడ్మిషన్ ఫారం ఇగ్నో వెబ్సైటు నుండి ఉచితంగా డౌన్లోడ్ చేసుకుని, పూర్తిగా నింపి, అవసరమైన విద్యార్హతల పత్రాలతో పాటు కుల ధృవీకరణ పత్రాలను కూడా జతపరిచి అందజేయాలని తెలియజేశారు. ఆఫ్ లైన్ ద్వారా అనగా స్వయంగా వచ్చి అప్లికేషన్ అందజేయాలనుకునేవారు ఎటువంటి ఫీజును చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న ఆన్‌లైన్ విధానం ద్వారా అప్లికేషన్ సబ్మిట్ చేసేవారు పూర్తి ఫీజును ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వీరికి అడ్మిషన్ పూర్తయిన తరువాత ఇగ్నో ద్వారా ఫీజు వాపసు చేయబడుతుందని పేర్కొన్నారు. అన్ని రకాల అడ్మిషన్లకు ఈ నెల 31వ తేదీ చివరి తేదీ అని తెలిసారు.

కామన్ సర్వీసు సెంటర్లు/మీ సేవ కేంద్రాలు ద్వారా ఇగ్నో సేవలు..

ఇగ్నో దేశంలో ఉన్న అని కామన్ సర్వీసు సెంటర్లు, మీసేవ కేంద్రాలతో తమ ఆన్‌లైన్ సేవల (అడ్మిషన్లు) కోసం ఒప్పందాన్ని ఖరారు చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఇగ్నోలో వివిధ కోర్సులలో చేరాలనుకునే అభ్యర్థులు ఇగ్నోకి సంబంధించిన డిజిటల్, ఆన్ లైన్ సేవలకోసం ఈ సర్వీసు సెంటర్లని సంప్రదించాలి. ఈ సెంటర్ల నిర్వాహకులు వారి నెట్‌వర్క్ ద్వారా ఇగ్నో ఆన్‌లైన్ అడ్మిషన్లను నిర్వహిస్తారు. అడ్మిషన్లకు అవసరమైన పత్రాలను, ఫోటోలను స్కాన్ చేయడం, వాటిని అప్ లోడ్ చేయడం, ఆయా కేంద్రాల అకౌంట్ ద్వారా ఫీజులు చెల్లించడం వంటి సహకారాన్ని ఈ సెంటర్ల ద్వారా పొందవచ్చు. దీనికోసం నామ మాత్రపు ఫీజును వసూలు చేస్తారు. ఆన్ లైన్ ద్వారా ఇగ్నో అప్లికేషన్లు పంపడానికి సదుపాయాలు లేని గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులకు ఈ విధానం చాలా ఉపయోగ పడుతుంది. మరిన్ని వివరాల కోసం ఉషోదయ జంక్షన్, ఎంవిపి కాలనీ లో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని లేదా ఇగ్నో అధ్యయన కేంద్రాలనుగాని, 0891-2511200/300/400, 8499084428 ఫోన్ నెంబర్లలో కూడా సంప్రదించవచ్చు.

పిచ్చుకలను రక్షించుకుందాం

సూరపనేని విజయకుమార్



వరికంకెలను ప్రదర్శిస్తున్న సంస్థ సభ్యులు

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: పిచ్చుకల రక్షణకు ప్రతి ఒక్కరు ఇంటి వద్ద చిన్నగూడు, నీటిసదుపాయం కల్పించాలని పర్యావరణ మార్గదర్శి వైశాఖి వ్యవస్థాపకులు డాక్టర్ సూరపనేని విజయకుమార్ కోరారు. విశాఖ పౌరగ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిచ్చుకల కోసం ప్రతి ఏటా మన ఇంటి వద్ద వరికంకుల గుత్తులు వ్రేలాడదీయటమనేది అనాదిగా వస్తున్న సాంప్రదాయమన్నారు. తద్వారానైనా వాటిని సంరక్షించుకునేందుకు ఈ సాంప్రదాయాన్ని బ్రతికించడానికి తమ సంస్థ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఏయూ ప్రొఫిసర్ సి. మంజులత మాట్లాడుతూ ప్రతి ప్రాణిని రక్షించుకున్నపుడే మానవమనుగడ సాధ్యమన్నారు. అంతరించిపోతున్న పక్షులను మనమే రక్షించుకోవాలన్నారు. అవి అనేక కారణాల వలన చనిపోతున్నాయని వాటన్నింటికి కారణం మనమేనని అన్నారు. పిచ్చుకలు పెట్టె గూడులను నాశనం చేయకూడదని, వీలుంటే మనమే వాటికి గూడు నీరు, ఆహారం కల్పించే వాతావరణాన్ని రూపొందించాలని కోరారు. ఈ సమావేశంలో రిటైర్డ్ టెలికాం ఇంజనీర్ కెఎం.రావు, పర్యావరణ ప్రేమకుడు టి.వి.సుబ్బారావు, పర్యావరణ మార్గదర్శి నిర్వాహకులు పి.వీ.శిరిషా, జయ రాజేశ్వరి, కె. రోహిని తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఎస్టీలో చేర్చాలి



చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలుపుతున్న మత్స్యకారులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: మత్స్యకారులను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని చేపట్టిన రిలేనిరహార దీక్షలు గరువారం 16వ రోజుకు చేరుకుంది. జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న దీక్షలో చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలియజేశారు. ముందుగా పెదజాలరిపేట కుల పెద్దలు, మాజీ కార్పొరేటర్ పోతురాజు, జంపయ్య, మురళీ ఆధ్వర్యంలో నుండి దీక్ష శిబిరం వరకు మత్స్యకారులు ర్యాలీగా వచ్చి శిబిరంలో నినాదాలు చేశారు. మాజీ కార్పొరేటర్, మత్స్యకార నాయకులు బుద్దా నీలకంఠం, కన్వీనర్ మూగి శ్రీరామమూర్తి సంయుక్తంగా మాట్లాడుతూ నిత్యం ప్రాణాలతో పోరాడుతూ సముద్ర సంపదపై ఆదారపడి వున్న మత్స్యకారులను ఇచ్చిన హామిపై నేరవేర్చేవరకు పలు వినూత్న నిరసనలు ద్వారా తమ గోడును విలపిస్తామని అన్నారు. సామాజిక వర్గానికి చెంది, పూర్తిగా వెనుకబడిన తమ వర్గాన్ని ఎస్టీజాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు గంటా పాపారావు, మాజీ మేయర్ పులుసు జనార్ధన్‌రెడ్డి, బర్రి కొండబాబు, కంటుముచ్చు తాతారావు, డి. రామకృష్ణ, మూగి సూర్యనారాయణ, మూగి రాముడు, తిరుపతి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ సైకిల్ సవారి



(మొదటి పేజీ తరువాయి)

తిని తిరిగి సైకిల్‌పై వెళ్లిపోయారు. 25 కి.మీ. వరకు సైకిల్‌పై నారాయణ పర్యటించారు. బుధవారం సీపీఐ సమితి సమావేశాలు ముగియడంతో అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు చూద్దామని వచ్చినట్లు ఆయన తెలిపారు.

చంద్రబాబు, జగన్‌లు కేసులకు భయపడుతున్నారు..!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికలు బాగున్నాయి. రోడ్లు దీర్ఘకాలికంగా ఉండేలా వేస్తున్నారు. చంద్రబాబు ఆలోచనలు బానే ఉన్నా..ఆచరణ లో మాత్రం సాధ్యం కాకపోవచ్చు. ప్రధాని మోడీ పైకి చిరునవ్వు చిందిస్తూ...మొండి చెయ్యి చూపిస్తున్నారు. కడుపులో కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి కాపిటల్ నిర్మించాల్సిన బాధ్యత కేంద్రం మీద ఉంది. మట్టి ,నీరు ఇస్తే రాజధాని అయిపోతుందా? రెండేళ్ళుగా ముఖ్యమంత్రికి అప్పాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం ఏంటి..? అమరావతి, పోలవరం నిర్మించాల్సిన భాద్యత కేంద్రానికి ఉంది.

రాష్ట్రానికి రావాల్సిన హక్కులపై ముఖ్యమంత్రి ఎందుకు పోరాటం చేయడం లేదు. చంద్రబాబు, జగన్‌లు కేసులకు భయపడి మోడీని ఏమి అనలేకపోతున్నారు.భయపడి, బతిమలాడేతే నిధులు ఎలా వస్తాయి. పోరాడితే లాలూప్రసాద్ యాదవ్‌లాగా జైల్లో పెడతారేమో అని భయపడుతున్నారు. జైలుకి వెళితే ఏం అవుతుంది. తర్వాత హీరోలు అవుతారు. లాలుప్రసాద్ యాదవ్‌ని జైల్లో పెట్టారు, 2019లో బీహార్‌లో ఆయన సత్తా ఏంటో చూపిస్తాడు.ఇకనైనా చంద్రబాబు తన వైఖరిని మార్చుకోవాలి. దక్షిణాది రాష్ట్రాల్లో మోడీ సత్తా ఏ పాటిదే మొన్న తమిళనాడు ఆర్కే నగర్ ఎన్నికల్లోనే తేలిపోయింది. నోటా కంటే తక్కువ ఓట్లు బీజేపీకి రావడంతో మోడీ మళ్ళీ ఆలోచనలొ పడ్డారు.మొన్నటి వరకు ఒంటరిగా వెల్దామని అనుకున్నారు. ఆర్కే నగర్ దెబ్బతో వెనక్కి తగ్గినట్లు ఉన్నారు.10 ఏళ్ళు హక్కు ఉందని ఏడాది హైదరాబాద్ లో చంద్రబాబు ఉన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఇక్కడికి వచ్చి ఉంటె, తాత్కాలిక భవనాలకు బదులు శాశ్వత భవనాలు పూర్తి చేసేవారు.

ఎస్పీఎఫ్ సిబ్బందిని పరుగులు పెట్టించిన నారాయణ

అమరావతి: సీపీఐ అగ్రనేత నారాయణ ఏపీ సెక్రటేరియట్ వద్ద ఎస్పీఎఫ్ సిబ్బందిని పరుగులు పెట్టించారు. వేకువజామునే సైక్లింగ్ చేసుకుంటూ వెలగపూడిలోని సచివాలయానికి వచ్చిన నారాయణ సైకిల్‌తో సహా లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. సచివాలయం చూద్దామంటూ మరో ఇద్దరు నేతలతో కలిసి వచ్చిన నారాయణ నేరుగా లోపలికి ప్రవేశిస్తుండడంతో గమనించిన ఎస్పీఎఫ్ సిబ్బంది పరుగుపరుగున అక్కడికి వచ్చి అడ్డుకున్నారు. ఈ సమయంలో లోపల ఎవరూ ఉండరంటూ నారాయణను బయటకు పంపించేశారు. ఇక చేసేది లేక అసెంబ్లీ బయట ఉన్న లాన్‌లో కాసేపు కూర్చొని నారాయణ వెనుతిరిగారు.

శ్రీవారి సేవలో ఉపరాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి)

శ్రీవారి పుష్కరిణిలోకి చేరుకుని పవిత్ర జలాలను ప్రోక్షణం చేసుకున్నారు. అనంతరం శ్రీవరాహ స్వామివారిని దర్శించుకుని కుటుంబ సమేతంగా వైకుంఠం-1 కాంప్లెక్స్‌కు చేరుకున్నారు. సామాన్య భక్తులతో పాటు క్యూలైన్ మార్గంలో శ్రీవారి ఆలయానికి వచ్చారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం అద్దాల మండపంలో ఆయనకు పండితులు వేద ఆశీర్వచనం చేశారు. తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఏఈవో శ్రీనివాసరాజు ఆయన స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఉపరాష్ట్రపతి వెంట ఏపీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, చిత్తూరు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న ఉన్నారు.

దేశ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

దేశ ప్రజలకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు చెప్పారు. ఉపరాష్ట్రపతికి ఆలయ మహాద్వార ప్రవేశం ఉన్నప్పటికీ సామాన్య భక్తులతో పాటు ఆలయానికి చేరుకోవడం విశేషం.

అవసరమైతే వ్యక్తిగత సమాచారమైనా ఇవ్వాలి

ఆర్టీఐ చట్టం రాష్ట్ర అవార్డుగ్రహీత కాండ్రేగుల వెంకటరమణ

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: ప్రజా ప్రయోజనాలుంటే అధికార యంత్రాంగం వ్యక్తిగత సమాచారాన్నైనా దరఖాస్తుదారులకు ఇవ్వాలని సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం రాష్ట్ర అవార్డుగ్రహీత, ఉద్యమకర్త కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయుసీ) యువజన విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఈస్ట్ కోస్ట్ ఆర్ఎస్‌సీ కార్యాలయంలో జరిగిన 'సమాచార హక్కు చట్టం-ప్రభుత్వ కార్యాలయాలు-పారదర్శకత'అంశంపై జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండా ల్సిన ప్రజాప్రతినిధులు, అధికారయంత్రాంగానికి వ్యక్తిగత గోప్యత హక్కు వర్తించదన్నారు. అయితే ప్రభుత్వ విధులతో సంబంధం లేని వ్యక్తిగత విషయాల జోలికి ఎవ్వరూ వెళ్లకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పనులను అధికారులు, నాయకులు వ్యక్తిగత పనులుగా మార్చుకోరాదని హితవు పలికారు. రికార్డులు లేవంటే కుదరదు, అందుకు కారణాలు వెల్లడించాలని, కార్యాలయంలో లేని రికార్డుల బాధ్యులపై పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు. ఎక్కువ రికార్డుల్లో ఉన్న సమాచారాన్ని కోరితే రికార్డుల తనిఖీకి దరఖాస్తుదారులను ఆహ్వానించాలని, రికార్డుల్లో ఉన్న యథాతథ సమాచారాన్ని మాత్రమే ప్రజా సమాచార అధికారులు ఇవ్వాలని చెప్పారు. ఆర్టీఐ విజయాలు, సమాచార కమిషన్, కోర్టుల తీర్పులు, ప్రభుత్వ ఉత్తర్వులు, తాజా పరిణామాల గురించి మాడభూషి శ్రీధర్ ఆచార్యులు, శైలేష్ గాంధీలు కార్యక్రమంలో వివరించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఐఎన్‌టీయుసీ (యువజన విభాగం) జిల్లా అధ్యక్షుడు జి.గోవిందరావు, శ్రామిక కాంగ్రెస్ అధ్యక్షుడు కె.ఎస్.మూర్తి, ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు మంత్రి రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.ఎస్.మోహన్‌కుమార్, శ్రామిక కాంగ్రెస్ జిల్లా కో-ఆర్డినేటర్ టి.వి.మౌళేశ్వరరావు, రైల్వే, షిప్‌యార్డు ఐఎన్‌టీయుసీ ప్రధాన కార్యదర్శి గల్లా అప్పారావు, అఖిలభారత రైల్వే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం డివిజనల్ సెక్రటరీ పి.వి.ఆర్. మోహనరావు, కార్యాలయ కార్యదర్శి పినపల్లి వెంకటరమణ, నేవల్ డాక్‌యార్డు, స్టీల్‌ప్లాంట్, బీహెచ్‌పీవీ, మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్, ఎన్ఎస్‌టీఎల్, ఎన్ఎండీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ముఖాముఖిలో ఆర్టీఐ చట్టం అమలు, సమాచార సేకరణ, సమాధానాలు ఇవ్వడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సందేహాలను నివృత్తి చేశారు.



మాట్లాడుతున్న కాండ్రేగుల వెంకటరమణ

15, 16 తేదిల్లో పర్యటించనున్న ఎస్సీఎస్టీ పార్లమెంట్ కమిటీ

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: పదిమంది రాజ్యసభ సభ్యులతో కూడిన ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ కమిటీ రెండు రోజుల పాటు విశాఖలో పర్యటించనుంది. ఈ కమిటీకి డాక్టర్ కిరిట్ పి. సోలంకి చైర్మన్‌గా వ్యవహిరించనున్నారు. ఈ మేరకు కలెక్టర్ ప్రకటనలో విడుదల చేశారు. 15, 16 తేదిల్లో ఈ కమిటీ నరగంలో పర్యటించనుందని తొలిరోజు పర్యటనలో భాగంగా విశాఖ పోర్టు, స్టీల్‌ప్లాంట్ లోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులతో, ఉన్నతాధికారులతో సమావేశమై చర్చిస్తారని తెలిపారు. తదుపరి కమిటీ సభ్యులు నోవోటెల్ హోటల్‌లో బస చేస్తారని, 16న పలువురు ఎస్సీ, ఎస్టీ ప్రతినిధులను కలువనున్నారని తెలిపారు.

వ్యర్థ రహిత నగరంగా విశాఖి

నగరంతోబాటు బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచండి

స్వచ్ఛభారత్ మిషన్‌లో నగరానికి ఉత్తమ స్థానం

కమిషనర్ హరినారాయణన్



చెత్త తీస్తున్న జీవీఎంసీ కమిషనర్, సిబ్బంది

విశాఖపట్నం,విశాఖపట్నం: విశాఖనగరంతో బాటు బీచ్‌ను చెత్తరహితంగా ఉంచాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఏ.పి పొల్యుషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా- గ్రీన్‌ఇండియా ర్యాలీ, బీచ్ క్లీనింగ్ కార్యాక్రమాలలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెత్త ఏరి వేయకుండా - చెత్త వేయకుండా ఉండేలా మార్పు రావాలని అభిలషించారు. స్వచ్ఛ భారత మిషన్ - స్వచ్ఛ సర్వేక్షణ్ 2017 లో మూడవ స్థానం 2018 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమస్థానం సాధించడానికి అన్ని చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. స్వచ్ఛతతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని పేర్కొన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజారోగ్యశాఖ డంపర్‌బిన్లు, తడి-పొడి చెత్త డబ్బాలను నగరంలోని అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసినందున చెత్తను వాటిలో వేయాలని కోరారు. ప్రజలను అన్ని విధాలుగా చైతన్యవంతం చేశారని, అన్ని ప్రసార, ప్రచార మాధ్యమాలను వినియోగించినట్లు వెల్లడించారు. స్టేటస్టికల్ అడ్వయిజర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లయిమేటిక్ ఛేంజ్ జాన్సన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో పరిశీలనకు వచ్చానని, తెలంగాణాలో పరిశీలన పూర్తయిందని పేర్కొన్నారు. గురువారం ఆర్.కె.బీచ్‌లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏ.పి.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అటవీశాఖ, పోలీసు శాఖ, గ్రీన్ కార్ప్స్, ప్రజారోగ్యశాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన గ్రీన్ ర్యాలీ, బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటడం, బీచ్ క్లీనింగ్ ప్రాధాన్యతలుగా పేర్కొన్నారు. విశాఖనగరం పరిశుభ్రతతో భేష్‌గా ఉందని, మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించాలని అభిలషించారు.

కార్యక్రమంలో జోనల్ కమిషనర్ భాస్కరరావు, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, జోనల్ కమిషనర్లు పి.నల్లనయ్య, వి.చక్రధరరావు, ఏ.యం.ఓ.హెచ్‌లు డా.సుధాకర్, డా.లక్ష్మితులసి, అటవీశాఖ అధికారులు, సిబ్బంది, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



బీచ్‌లో స్వచ్ఛభారత్ చేస్తున్న విద్యార్థులు



వాక్‌ను ప్రారంభిస్తున్న జాన్సన్

ఉచిత కంటిపరీక్ష శిబిరానికి విశేష స్పందన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ మ్యాక్స్‌విజన్ సూపర్‌స్పెషాలిటీ ఐ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్థానిక అక్కయ్యపాలెం బ్రాంచిలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు బ్రాంచి మేనేజరు జి. శ్రీనివాసుబాబు మాట్లాడుతూ ఉచిత కంటి పరీక్ష కార్యక్రమాన్ని నిర్వహించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఖాతాదారులు కూడా ఎల్లప్పుడూ సభ్యుల శ్రేయస్సుకై వారి సేవలకై పని చేస్తుందని బ్రాంచి మేనేజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మ్యాక్స్‌విజన్ సిబ్బంది, విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం
ఎడిటోరియల్
శుక్రవారం 12-1-2018
4


పంచాంగం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయణం, హేమంతఋతువు పుష్యమాసం శుక్లపక్షం
బ. ఏకాదశి రా. 9:24 వరకు
విశాఖ ఉ.7:16 వరకు
వర్జ్యం ప. 11:43 నుండి 1:31 వరకు
దు.ము: ప.8-42 నుండి 9-35 వరకు
పు.దు.ము: మ. 12-22 నుండి 1-18 వరకు
రా.కా: ప. 10-37 నుండి 12-11 వరకు

చరిత్రకు కళంకం

చాలా తెలివిగా ప్రభుత్వాలను ప్రజలను బోల్తా కొట్టించగలిగామని సంబరపడిపోతున్న 'పద్మావత్' - 'పద్మావతి' - హిందీ చిత్ర నిర్మాతలకు రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయం బహుశా ఊహించని ఎదురుదెబ్బ! జనవరి 25వ తేదీన తమచిత్రం విడుదల కాగలదని చిత్రాన్ని నిర్మించిన బౌద్ధిక బీభత్సకారులు - ఇంటలెక్చువల్ టెర్రరిస్టులు - ఆర్భాటంగా చేస్తున్న ప్రకటనలు వారి అత్యాశకు నిదర్శనం. తమ రాష్ట్రంలో 'పద్మావత్'ను విడుదల చేయడానికి, ప్రదర్శించడానికి అనుమతించబోమని రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధర రాజే స్పష్టం చేయడం జనాభీష్టానికి అనుగుణం! "రాణీ పద్మావతి చేసిన త్యాగం జాతీయ మర్యాదకు సంబంధించిన వ్యవహారం. పద్మినీదేవి జీవితం కేవలం చరిత్రలో ఒక అధ్యాయం కాదు, జీవన గరిమకు సంబంధించిన శాశ్వత వాస్తవం. ఆమె సౌశీల్యాన్ని కించపరిచే చిత్రీకరణలను అనుమతించబోము..." అని రాజస్థాన్ ముఖ్యమంత్రి తమ ప్రకటనలో స్పష్టం చేయడం అభినందనీయం, ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలకు అనుసరణీయం! రాణీ రుద్రమదేవివలె, ఝాన్సీ రాణీ లక్ష్మీబాయివలె మేవాడ్ మహారాణి పద్మావతి కూడ భారతీయులందరికీ గర్వకారణమైన ఆదర్శనారి, వీరవనిత! ఆమెకు 'కళంకాన్ని', 'అపవాదుల'ను అంటగట్టడానికి యత్నించిన 'సంజయ్‌లీలా బన్సాలీ' ముఠావారు చరిత్రకు ద్రోహం చేశారు. జాతికి ద్రోహం చేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ యోగి వ్యాఖ్యానించినట్టు భౌతికంగా హత్యలు చేస్తున్నవారిని, హత్యాయత్నం చేస్తున్నవారిని శిక్షించడానికి చట్టాలు ఉన్నాయి, కానీ సంస్కృతిని సంస్కారాలను హత్య చేస్తున్నవారిని, హత్యాయత్నం చేస్తున్నవారిని శిక్షించగల చట్టాలు లేవు!..". అందువల్లనే సంజయ్‌లీలా బన్సాలీ వంటి చలనచిత్ర దర్శకులు నిర్మాతలు శిక్షలు తప్పించుకోగలుగుతున్నారు. అల్లాఉద్దీన్ ఖిల్జీ అనే జిహాదీ బీభత్సకారుడు మేవాడ్ మహారాణి పద్మినీదేవిని అపహరించడానికి చేసిన ప్రయత్నం చారిత్రక వాస్తవం! రావణుణ్ణి అసహ్యించుకున్న సీతమ్మవలె, సైంధవుణ్ణి, కీచకుణ్ణి నిరసించిన పాండవపత్నివలె మహారాణి పద్మినీదేవి - పద్మావతి - అల్లాఉద్దీన్ ఖిల్జీని తృణీకరించడం చరిత్ర.. కానీ 'బన్సాలీ' నిర్మించిన 'పద్మావతి' చిత్రంలో ఈ మేవాడ్ మహారాణి అల్లాఉద్దీన్ ఖిల్జీని చూసి కొంతసేపు "శృంగార భావోద్వేగానికి" గురి అయినట్టు చిత్రీకరించారన్నది జరిగిన ప్రచారం! ఈ ప్రచారాన్ని చిత్ర నిర్మాతలు దర్శకుడు ఖండించలేదు, నిరాకరించలేదు... అందువల్ల అనుమానాలు బలపడినాయి! ఈ వివాదం కారణంగానే డిసెంబర్‌లో విడుదల కావలసి ఉండిన 'సినిమా' ఆగిపోయింది! వివాదం సర్వోన్నత న్యాయస్థానానికి నివేదితమైంది! 'పద్మావతి' అన్న పేరును 'పద్మావత్'గా మార్చినట్టయితే ఐదు చిన్న సవరణలను చేసినట్టయితే 'సినిమా'ను విడుదల చేసుకోవచ్చునని డిసెంబర్ ముప్పయ్యవ తేదీన 'కేంద్రీయ చలనచిత్ర అనుమతి ప్రదాన మండలి' - సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికెట్ - సిబిఎఫ్‌సి - వారు నిర్దేశించడం విచిత్రమైన పరిణామం. ఈ 'చిత్రం చారిత్రకం కాదని చరిత్ర ఆధారంగా నిర్మించలేదని, కేవలం కల్పితమని చిత్రం ఆరంభంలో 'స్పష్టీకరణ' - డిస్‌క్లెయిమర్-ను చొప్పించడం మరో విస్మయకరమైన వ్యవహారం! "ఇది చరిత్ర కాదు.." అని అనుకున్నప్పుడు నిర్మాతలు-వయాకమ్ సంస్థవారు -, దర్శకుడు బన్సాలీ ఆ సంగతిని నిర్మాణం మొదలయినప్పుడు ప్రచారం చేసి ఉండాలి! కానీ ఇది గొప్ప చారిత్రక చిత్రమన్న ప్రచారం జరిగి పోయింది. అనుమతికోసం 'కేంద్రీయ చిత్ర మండలి'కి పెట్టుకొన్న దరఖాస్తులో "ఇది చరిత్ర కథనమా? కల్పితమా? సాంఘికమా?" అన్న ప్రశ్నలకు సమాధానం వ్రాయకుండా నిర్మాతలు 'ఖాళీ'గా వదలిపెట్టారు. ఈ విషయమై 'సిబిఎఫ్‌సి' బహిరంగంగా నిర్మాతలను, దర్శకుణ్ణి అభిశంసించింది. చిత్రాన్ని ఆమోదించ కుండా తిప్పి పంపింది! కానీ 'సిబిఎఫ్‌సి అనుమతి పత్రం' - సర్టిఫికెట్ - రాకపూర్వమే నిర్మాతలు మాధ్యమాల నుండి ఎంపిక చేసుకున్నవారికి, తమకు ఇష్టులైనవారికి సినిమాను ప్రదర్శించి చూపారు. ఇలా చూపడం చట్ట వ్యతిరేకమని 'సిబిఎఫ్‌సి' ప్రసూన్ జోషి వ్యాఖ్యానించాడు! కానీ ఈ చిత్రాన్ని వ్యతిరేకిస్తున్న 'రాజపుత్ర కరణీ సేన' ప్రతినిధులకు మాత్రం నిర్మాతలు చూపించలేదు. సేన ప్రతినిధులకు చూపించగలమని మాట ఇచ్చిన నిర్మాతలు మాట తప్పారు! ఇలా మొత్తం వ్యవహారానికి నిర్మాతలు అనుమానాస్పద రీతిలో నిర్వహించడానికి కారణం దుర్బుద్ధిపూర్వకమైన చారిత్రక వక్రీకరణం.. క్రీస్తుశకం ఎనిమిదవ శతాబ్దిలో మన దేశంలోకి చొరబడి బీభత్సం సృష్టించిన జిహాదీల పరంపరలోనివాడు అల్లాఉద్దీన్ ఖిల్జీ. పదునాలుగవ శతాబ్ది ఆరంభంనాటి ఈ జిహాదీ ముష్కరుడు 'పరిపాలన' పేరుతో అనాదిగా స్వజాతీయులైన హిందువులను బీభత్సకాండకు బలిచేయడం చరిత్ర! వంచించడం, దొంగచాటుగా దాడి చేయడం, హత్యలు చేయడం, మతం మార్చడం, మహిళలను అపహరించడం, లైంగిక అత్యాచారాలకు గురి చేయడం వంటి దుశ్చర్యలకు జిహాదీలు ఒడిగట్టడం శతాబ్దుల చరిత్ర! కాకతీయ సామ్రాజ్యంపై దురాక్రమించి ఆరుసార్లు ఓడిపోయిన అల్లాఉద్దీన్ ఖిల్జీ ముఠావారు ఏడవసారి వంచనతో ప్రతాపరుద్రదేవుని ఓడించడం చరిత్ర! అప్పటినుంచి, క్రీస్తుశకం 1323 నుంచి 1948 వరకు తెలంగాణ ప్రాంతం జిహాదీ బీభత్సకాండకు బలికావడం కూడ చరిత్ర! వరంగల్లు కోటను వంచనతో ధ్వంసం చేసినట్టుగానే రాజస్థాన్‌లోని మేవాడ్ రాజధాని 'చిత్తూరు' - చిత్తోడ్ - కోటను కూడ వంచన పద్ధతుల ద్వారా అల్లాఉద్దీన్ ఖిల్జీ పట్టుకున్నాడు. చిత్తోడ్ రాజు భీమసేన్ రతన్‌సింగ్ - భీమ్‌సింగ్ - భార్య మహారాణి పద్మావతి వందలాది ఇతర మహిళలు అల్లాఉద్దీన్ ఖిల్జీ సైనికులకు దొరకలేదు. జిహాదీలనుంచి రక్షించుకొనడానికై వారందరూ అగ్నిజ్వాలలో దూకి 'జోహార్' చేశారు!!

కమలం కోటలో కాంగ్రెస్ చిచ్చు

అది మహారాష్ట్ర ప్రాంతం, బీజేపీ పాలిత రాష్ట్రం. పూనా నగరం సమీపంలో కోరేగావ్, గత మూడు రోజులుగా విద్వేషాలతో రగిలిపోతున్నది. 1818 జనవరి 1వ తేదీ బ్రిటీషు సేనలపై మరాఠావీరులు దాడి చేశారు. ఇది కోరేగావ్ వద్ద జరిగింది. పీష్వాలకు గైక్వాడ్‌లకు ఆదాయ పంపకం విషయంలో విభజించి పాలించు నీతితో చిచ్చు రగిల్చింది నాటి బ్రిటీషు ప్రభుత్వం. దీని పర్యవసానమే కోరేగావ్ వద్ద జరిగిన యుద్ధం. ఈ యుద్ధంలో వందల సంఖ్యలో బ్రిటీషు బలగాలు నేలకొరిగాయి. పీష్వా పంపిన వారిలో 50మంది చనిపోయారు. 105 మంది క్షతగాత్రులైనారు. ఇందులో 22మంది మహర్‌లు, 16మంది మరాఠాలు, 8మంది రాజపుత్రులు, ఇద్దరు ముస్లింలు, ఒకళ్లిద్దరు యూదులు వున్నారు. కాని అందరూ భారతీయులుగా యుద్ధం చేశారు. బ్రిటీషు వారి అధికారాన్ని సవాలు చేస్తూ జరిగిన యుద్ధమది. అక్కడ ఒక యుద్ధ స్థూపం నిర్మాణమైంది. దేశ దాస్య విముక్తి తరువాత ఏటా అక్కడ వేలమంది కలుస్తారు. గతంలో 'మహర్'లపట్ల అస్పృశ్యత పాటించేవారు. జనవరి 1, 1927నాడు అంబేడ్కర్ ఈ స్థూపాన్ని దర్శించాడు. ఆ స్థూపంపై రాసి వున్న మహర్ల పేర్లనుద్దేశించి ఆయన మాట్లాడుతూ అస్పృశ్యత కారణంగా మహర్‌లు బ్రిటీషు సైన్యంలో చేరి భారత్‌కు వ్యతిరేకంగా పోరాడాల్సి వచ్చిందని బాధపడ్డాడు. కానీ గత 90 ఏళ్లుగా అక్కడ ఒక్క సంఘటన కూడా జరగలేదు. ఈ డిసెంబరు 31 రాత్రి కోరేగావ్‌కు 5 కి.మీ. దూరంలో వధూకుద్రవ్ గ్రామంలో గోపాల్ గోవింద్ మహర్‌ల స్మారక సమాధి వద్ద ఒక విభజనవాదం తాలూకు పలక ప్రత్యక్షమైంది. గోపాల్ గోవింద్‌లు శివాజీ మహారాజు కొడుకు శంభాజీ అంత్యక్రియలు జరిపారు. 31 రాత్రి ప్రత్యక్షమైన పలకలో ఔరంగజేబును సైతం ఎదిరించి శంభాజీ అంత్యక్రియలు జరిపిన 'మహర్‌లు' వీరులని మరాఠాలు పిరికివాళ్లని రాసి వుంది. అసలు కథ యిక్కడే మొదలైంది. 'ఈ పలకను ఎవరు పెట్టారనేదే ప్రస్తుత ప్రశ్న. ఈ పలకను కొందరు విరగ్గొట్టారు. 49మంది మీద 'దళితులపై అత్యాచారాల నివారణ చట్టం' కింద కేసులు నమోదయ్యాయి. మరునాడు రాష్ట్రవ్యాప్తంగా వున్న వెనుకబడిన వర్గాలు, దళితులు, ఏకత్రితమయ్యారు. అయితే ఆ సభకు జెఎన్‌యు వేర్పాటువాద నాయకుడు ఉమర్‌ఖలీద్ రావడమే అనేక ప్రశ్నలకు తావిచ్చింది. భారత్‌ను ముక్కలు చేస్తామన్నవాడు ఉమర్‌ఖలీద్. తరువాత గుజరాత్‌లో ఈ మధ్యనే ఎన్నికైన దళిత నాయకుడు జిగ్నేష్ వచ్చాడు. ప్రజలను రెచ్చగొట్టాడు. గుజరాత్‌లో కుల రాజకీయ పబ్బం గడుపుకున్న రాహుల్‌గాంధీ ఈ లోపలే ఒక ట్వీట్ చేశాడు. ఆర్‌ఎస్‌ఎస్ బీజేపీ శక్తులే మహారాష్ట్ర గొడవలకు కారణమని, దళితులను అణచివేస్తున్నారని ఆయన ట్వీట్ చేశాడు. ఇందులో పూర్తిగా కాంగ్రెస్ హస్తముందని తెలిసిపోతున్నది. నాడు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కూడా వేముల రోహిత్ ఆత్మహత్య విషయమై రాహుల్ యాగీ చేశాడు. చివరికి ఆయన దళితుడు కాదని విచారణలో తెలిసింది. తీవ్రవాది అఫ్జల్‌గురు ఉరితీసిన ఫిబ్రవరి 9వ తేదీ జెఎన్‌యులో 'దేశాన్ని ముక్కలు చేస్తామని, కశ్మీర్‌కు స్వాతంత్ర్యం కావాలని గొడవచేసి అరెస్టయి విడుదలయిన ఉమర్‌ఖలీద్ ఒక్కసారిగా దళిత ఉద్యమకారుడెలా అయ్యాడు? పోరాట పటిమ నశించి చేష్టలుడిగి కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయోద్యమాన్ని ఇతర నాయకులకు అరువిచ్చి అగ్నికి ఆజ్యం పోసి నడపాలనుకుంటున్నది. 4.33 కోట్ల మంది గుజరాత్‌లో 12శాతం పటిదర్లున్నారు. 22 ఏళ్ల పాలన తరువాత ఈ కుల రాజకీయాలవల్ల కొంత బీజేపీకి నష్టం జరిగింది. అసలు బీజేపీని దళిత వ్యతిరేకిగా చిత్రించి గత మూడున్నరేళ్లుగా రాహుల్‌గాంధీ సాధించింది సున్న. 2014లో దేశ ప్రజలంతా భారతీయులుగా మోదీ అభివృద్ధి నినాదానికి అవినీతి వ్యతిరేక శంఖారావానికి స్పందించి బీజేపీని



గెలిపించారు. అభివృద్ధి విషయంలో హెచ్చుతగ్గులుంటే అందరూ అర్థవంతంగా చర్చించాలి. తమది అవినీతి వ్యతిరేక ప్రభుత్వమని మోదీ ఆయన మంత్రివర్గం ఋజువు చేసుకున్నారు కదా. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగంగా ఈ విషయమై మోదీని ప్రశంసించారు. ఈ రెండు విషయాల్లో మోదీని ఎదుర్కొనలేక చౌకబారు కుల రాజకీయాలను ఎగదోస్తూ రాహుల్ విజయం సాధించాలనుకుంటున్నారు. ఇది ఆత్మహత్యా సదృశమై తమను నిలువునా ముంచుతుందని కాంగ్రెస్ పార్టీ గ్రహించాలి. ప్రస్తుతం బీజేపీ 19 రాష్ట్రాల్లో పాలన చేపట్టింది. 2014 తరువాత బీజేపీ గెలిచిన ప్రతిచోట కాంగ్రెస్ పార్టీ కుల రాజకీయాలు, విద్వేషాలు రెచ్చగొడ్తోంది. 90 సీట్లున్న హర్యానా అసెంబ్లీలో 2005లో 67 సీట్లతో, 2009లో 40 సీట్లతో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ 2014లో 14 సీట్లకు పరిమితమై అధికారం కోల్పోయింది. బీజేపీ 47 సీట్లతో అధికారం లోకి వచ్చింది. దళితులు, ఎస్‌సిలు, వెనుకబడిన వర్గాలు, జాట్‌లు అంతా బీజేపీకి మద్దతు ఇచ్చారు. దళితులపై పెరిగిపోతున్న దౌర్జన్య ఘటనలు, వారిని కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపేలా చేశాయి. బీజేపీకి 9 మంది ఎస్‌సిలు ప్రాతినిధ్యం వున్న సీట్లు లభించాయి. సుప్రీంకోర్టు రూలింగ్ యిచ్చినా దళితులకు 'అరక్షణ' కల్పించలేకపోయింది, కాంగ్రెస్ ప్రభుత్వం. 2010లో 238, 2013లో 257 దళిత వ్యతిరేక సంఘటనలు జరిగాయి. కానీ చాలా తక్కువ మందికి శిక్ష పడింది. అగ్రవర్ణ జాట్‌లకు భూపేంద్రసింగ్ హుడా నాయకుడు. ఆయనను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నేత ఇంద్రజిత్ సింగ్ కాంగ్రెస్‌ను వదిలి బీజేపీలో చేరారు. 2014లో మొదటిసారి హర్యానాలో బీజేపీ అధికారం చేపట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ సహించలేకపోయింది. హర్యానాలో జాట్‌లను రెచ్చగొట్టింది. 2015 జనవరిలో 22 జిల్లాల్లోని 19 జిల్లాల్లో జాట్‌ల ఆందోళన మొదలయింది. గుజరాత్‌లో పటిదార్, పటేల్ ఆందోళన.. రాజపుత్రులు, గుజ్జర్ ఆందోళన రాజస్థాన్‌లో... మరాఠా, దళితుల ఆందోళన మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రారంభించింది. ఇవన్నీ బీజేపీ పాలిత రాష్ట్రాలు. కాంగ్రెస్ పాలిత కర్నాటకలో, పంజాబ్‌లో ఏ గొడవా లేదు. ఎంత కుల కుంపటి పెట్టినా కాంగ్రెస్ గుజరాత్‌లో అధికారం పొందలేకపోయింది. కాకపోతే ఓట్లు చీల్చ గలిగారు. అది రాహుల్ గాంధీ కాంగ్రెస్ విజయంగా ప్రచారం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ కొమ్ముకాస్తున్న కొందరు సీనియర్ పత్రకారులు కూడా విభజన రాజకీయాలతో ప్రభావితులై విచిత్రంగా ట్వీట్ చేశారు. రాజ్‌దీప్ సర్దేశాయి హిమాచల్ ప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఎన్నికోబడ్డ ఠాకూర్‌నుద్దేశించి, ఇప్పటివరకు ఆ రాష్ట్ర సీఎంలలో ఇద్దరు మాత్రమే ఓబీసీలని మిగిలిన వాళ్లంతా అగ్రవర్ణాలవారని ట్వీట్ చేశారు. శేఖర్‌గుప్త గడ్డి కుంభకోణంలో వెనుకబడిన వర్గాలకు చెందిన లాలూను అవినీ పరుడిగా, అగ్రవర్ణ బ్రాహ్మడు జగన్నాథ మిశ్రాను ఆరోపణలు లేనివాడుగా తీర్పునివ్వడం కులతత్వంలా కన్పిస్తోందన్నాడు. రాజ్‌దీప్ 1818 ఆందోళన నేరం, కానీ 1526లో ఆంగ్లేయులపై జరిగిన మరాఠాల దాడి నేరం కాదా? అంటూ ట్వీట్ చేశాడు. బాధ్యతగల పాత్రికేయులు చేయవలసిన పనేనా ఇది. ఏ అరతవున్నా లేకున్నా, వంశపారంపర్యంగా లభించిన ఆస్తిగా కాంగ్రెస్ అధ్యక్ష పీఠం ఎక్కిన రాహుల్, అక్కడికి 2,3 వారాల్లోనే హింస ప్రజ్వరిల్లడానికి కారణభూతమయ్యాడు. ఆయన మాటల్లో మాత్రం శాంతివచనాలు, చేతల్లో అపరిపక్వత, ఆచరణాత్మక దృష్టి కొరవడి, వేర్పాటువాదులతో చేతులు కలిపి మోదీ వ్యతిరేకతను దేశ వ్యతిరేక ధోరణిగా వీధి మూకలను ఎగదోస్తున్న వైనం దేశానికి మేలు చేస్తుందా? లాన్స్‌నాయక్, హనుమంతప్ప వంటి వీరులు సరిహద్దులు కాపాడుతూ మంచులో కూరుకుపోతే, నివాళి ఘటించడానికి సమయంలేని రాహుల్ తీవ్రవాద అనుకూల వర్గాలతో జతకట్టి రాజకీయం చేయాలనుకుంటే ప్రజలు మట్టికరిపించకమానరు. కేజ్రీవాల్, కన్హయ్యకుమార్‌ల నోళ్లు మూతపడినట్లే రాహుల్, జిగ్నేష్, హార్దిక్, అల్పేష్ ఠాకూర్‌లు కూడా నోరుమూసుకుని పడివుండే రోజు దగ్గరలోనే ఉంది. జాతి క్షేమం కోరేవారెవ్వరూ ఈ తరహా చిచ్చును చూస్తూ ఊరుకోరు. సమైక్య సమగ్ర భారతావని ఆవిష్కరణలో వెనుకడుగువేయరు. భారతమాతకు జయమగుగాక.

-తాడేపల్లి హనుమత్‌ప్రసాద్

తెలుగు వెలుగుల జిలుగుల పండగ



పండగ... పండగ...
తెలుగిళ్ల లోగిళ్లు, తళతళ మెరిసే పండగ
పెద్దలు నచ్చే పండగ, పిన్నలు మెచ్చే పండగ
పెద్దల్ని కొలిచే పండగ , సుద్దుల్ని పంచే పండగ
భూమాత ఈస్ట్‌మన్ కలర్లో...
గోమాత పొదుపు ముంతడు పాలతో...
పొంగి పొర్లే పండగ
ఇబ్బడి ముబ్బడిగా పంట కళ్లాల...
రాశులు నిండే పండగ.
పిల్లా, పెద్దా, గొడ్డు, గోనా...
నవ్వగలిగే పండగ.
తుళ్లి తుళ్లి ఎగరగలిగే పండగ.
భగభగమంటు, భుగభుగ ఎగిసే...
భోగి మంటల పండగ.
ఆకలి పేగుకి అమృతమిచ్చే...
'కక్క ముక్కల' కనుమ పండగ.
పశువుల పండగ, శిశువుల పండగ.
అల్లుళ్ల అలకల పండగ.
మరదళ్ల సొగసుల పండగ.
పైసలు లేని మావల గుండెల...
గుండె గుబేళ్లు పండగ!!
గొబ్బెమ్మల పండగ, డుడు బసవన్నల పండగ.
హరిదాసు తత్త్వాలు తారేడే పండగ
రంగవల్లులు ముంగిట్లో తారాడే పండగ.
రయ్‌మని ఎగిరే కోడిపుంజుల పండగ.
మీసాలు మెలేసే, పందెం రాయుళ్ల....
"పొగరు" బొత్తనాల పండగ!
బుడబుక్కల బూచోళ్లు, గజిబిజి వేషాల
పండగ!!
అందాల పండగ, ఆనందాల పండగ.
సంతసాల పండగ, సంరంభాల పండగ!
పిల్లా పెద్దా, రాజూ, పేదా...
అందరూ ఒకటయ్యే పండగ!!
భోగి, కనుమలు తోడుగ రాగ...
ముక్కనుమ కూడ వేడుక కాగా...
గాదెలు, బోదెలు, గేదెలు...
నిండుగ, మెండుగ, దండిగ నిండే
ఉత్సాహాల, ఉల్లాసాల, సల్లాపాల పండగ!!
దశదిశల,నలుదెసల
కాంతిని నింపే, క్రాంతిని నిలిపే...
తెలుగుల పండగ, వెలుగుల పండగ
తెలుగు వెలుగుల జిలుగుల పండగ
సమ్యక్ క్రాంతి పండగ...
సంక్రాంతి పండగ.

-రమాప్రసాద్ ఆదిభట్ల
డైరెక్టర్, 'దిదియు కేశల్ కేంద్ర ఆఫ్ యుజిసి'
9348006669

దిన ఫలాలు

శుక్రవారం -12-1-2018

మేషం: స్పెక్యులేషన్ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. స్నేహితులు, కుటుంబంతో సంతోషంగా గడుపుతారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి.

వృషభం: ఆర్థిక సాయం కోసం అర్థించేవారి విషయంలో అప్రమత్తంగా ఉండాలి. పెద్దల అభిప్రాయాలను గౌరవించడానికి ప్రయత్నిస్తారు. మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

మిథునం: ఆభరణాలపై పెట్టుబడుల వల్ల లబ్ధి పొందుతారు. స్నేహితులు తప్పుదారి పట్టించే అస్కారం ఉంది. ప్రయాణాల వల్ల ప్రయోజనం ఉంటుంది. మహిళలకు గుర్తింపు లభిస్తుంది.

కర్కాటకం: భావోద్వేగాలను అదుపులో ఉంచుకోకపోతే సమస్యలు తప్పవు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు లాభదాయ కంగా ఉంటాయి. స్కీములు కొనుగోలుదార్లను ఆకట్టుకుంటాయి.

సింహం: ఆర్థిక సమస్యలు విమర్శలకు దారితీస్తాయి. వైవాహిక జీవితంలో ఇబ్బందులు ఎదురవుతాయి. వాహనం నడపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. పునరాలోచన అవసరం.

కన్య: ఖర్చులు పెరిగా ఆదాయం బాగుంటుంది. జీవిత భాగస్వామితో సంతోషంగా గడుపుతారు. ప్రయాణాల సమయంలో విలువైన వస్తువుల పట్ల ఏకాగ్రత అవసరం.

తుల: ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఖర్చులు పెరిగే అస్కారం ఉంది. కొత్తవారితో పరిచయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. సహనానికి పరీక్షా సమయం.

వృశ్చికం: ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. స్నేహితులతో విభేదాలు తలెత్తే అస్కారం ఉంది. ఆశ్చర్యాన్ని కల్గించే ఆహ్వా నాలను అందుకుంటారు. సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

ధనస్సు: అసౌకర్యాన్ని కలిగించే ఆర్థిక సమస్యలకు తల్లిదండ్రుల సాయంతో ముగింపు పలుకుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు.

మకరం: ఆస్తి వ్యవహారాలు వాస్తవరూపం దాల్చి, అద్భుతమైన లాభాలను తెచ్చిపెడతాయి. దూరపు బంధువులను కలుసుకుంటారు. ప్రముఖులను కలుసుకుంటారు.

కుంభం: వృత్తిలో నైపుణ్యానికి పరీక్షా సమయం. పెట్టుబడులు, భవిష్యత్తు విషయాల పట్ల గోప్యత పాటించాలి. సన్నిహితుల ధోరణి ఆందోళన కలిగిస్తుంది.

మీనం: స్పెక్యులేషన్ వ్యవహారాలకు దూరంగా ఉండాలి. దురలవాట్లను వదిలించుకోడానికి ప్రయత్నిస్తారు. ఊహించని ప్రయాణాల వల్ల అసహానానికి గురవుతారు.

ఆరోగ్యం



రేగుపళ్లతో లాభాలు

పులుపు, తీపి రుచుల కలయికతో ఉండే రేగు పండ్లు మనకు ఈ సీజన్‌లో ఎక్కువగా లభిస్తాయి. ఇవి ఉష్ణ మండల ప్రాంతాల్లో ఎక్కువగా పండుతాయి. మన దేశంలో అనేక ప్రాంతాల్లో రేగు పండ్లు పండుతాయి. వీటిల్లో 40 జాతులకు పైగా ఉన్నాయి. పసుపు, కాఫీ రంగులు కలిసి, ఎరుపు లేదా బ్రిక్ రెడ్, గ్రీన్ తదితర రంగుల్లో ఇవి మనకు లభిస్తున్నాయి. ఇక కొన్ని రేగు పండ్లు పరిమాణంలో చిన్నవిగా ఉంటాయి. మరి కొన్ని పెద్దవిగా ఉంటాయి. ఈ క్రమంలోనే ప్రతి ఏటా సంక్రాంతి సమయంలో భోగి రోజున ఈ పండ్లను భోగి పండ్ల పేరిట చిన్నారులపై పోస్తారు. దీంతో వారు భోగభాగ్యాలతో తులతూగుతారని పెద్దల నమ్మకం. అయితే ఇదే కాకుండా రేగు పండ్లను ఈ సీజన్‌లో తినడం వల్ల మనకు అనేక ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. రేగు పండ్లలో వివిధ రకాల పోషక పదార్థాలు సమృద్ధిగా ఉంటాయి. సి విటమిన్ వీటిలో ఎక్కువగా ఉంటుంది. జామకాయ తరువాత ఈ విటమిన్ వీటిలోనే ఎక్కువగా ఉంటుంది. రేగు పండ్ల ఆకులను రెండింటిని ప్రతి రోజూ ఒకటి లేదా రెండు పూటల పాటు చిన్నారులకు తినిపిస్తే వారికి కలిగే అనారోగ్యాలు తగ్గుముఖం పడతాయి. కడుపులో మంటను తగ్గించే గుణం రేగు పండ్లకు ఉంది. అజీర్తికి బాగా పనిచేస్తాయి. గొంతు నొప్పి, ఆస్తమా, కండరాల నొప్పులను ఇవి తగ్గిస్తాయి. రేగు పండ్ల గింజలను పొడి చేసి నూనెతో కలిపి రాసుకుంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి. రేగు చెట్టు బెరడును నీటిలో మరిగించి డికాక్షన్‌లా చేసుకుని తాగితే నీళ్ల విరేచనాలు తగ్గుతాయి. చేతి నిండుగా రేగు పండ్లను తీసుకుని ఒక అరలీటరు నీటిలో వేసి అవి సగం అయ్యే వరకు మరగనివ్వాలి. ఆ ద్రవానికి చక్కెర లేదా తేనె కలిపి దాన్ని ప్రతి రోజూ రాత్రి నిద్రించే ముందు తాగితే చక్కని ఆరోగ్యం చేకూరుతుంది. ఈ మిశ్రమంలో ఉండే గ్లుటామిక్ యాసిడ్ మెదడు బాగా పనిచేసేందుకు ఉపయోగపడుతుంది. జ్వరం, జలుబు రాకుండా ఉండాలంటే తరచూ రేగు పండ్లను తినాలి. రేగు చెట్టు బెరడుతో చేసిన కషాయం మలబద్ధకానికి మంచి ఔషధంగా పనిచేస్తుంది.

చరిత్రలో జనవరి 12



1863 : ప్రముఖ భారతీయ తత్వవేత్త స్వామి వివేకానంద జననం (మ.1902). ఈ రోజును జాతీయ యువజన దినోత్సవంగా పాటిస్తారు.

1869 : భారతీయ తత్వవేత్త భగవాన్ దాస్ జననం (మ.1958).

1895 : ప్రముఖ వైద్య శాస్త్రవేత్త, యల్లాప్రగడ సుబ్బారావు జననం (మ.1948).

1896 : అమెరికాకు చెందిన డా.హెన్రీ.యెల్.స్మిథ్ మొట్టమొదటి ఎక్స్-రే తీశాడు.

1908 : చాలా దూర ప్రాంతాలకు రేడియో సందేశాలను ఈఫిల్ టవర్ నుండి మొట్టమొదటిసారి ప్రసారం చేసారు.

1940: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎం.వీరప్ప మొయిలీ జననం.

1998 : పంతొమ్మిది యూరోపియన్ దేశాలు మానవ క్లోనింగ్‌పై ఆంక్షలు విధించేందుకు ముందుకొచ్చాయి.

2004 : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే మరణం (జ.1926).

స్వామీ వివేకానంద (జనవరి 12, 1863 – జూలై 4, 1902), (బెంగాలీలో 'షామీ బిబేకానందో') ప్రసిద్ధిగాంచిన హిందూ యోగి. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగిం చిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు. హిందూతత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు. భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాం డులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాస ముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు.భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానందా. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్)లో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు.తిరిగి భారత దేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు.

తిరుమల చరితామృతం


వీరుకాక, పాప ప్రక్షాళనకు ప్రాయశ్చిత్తంతో వచ్చిన పాపులు ఎంతమందో ఈ తిరుమల క్షేత్రానికి, వీరందరూ, ఎలా వచ్చిందీ, ఎలా సాధన చేసిందీ స్వామివారి అనుగ్రహానికి అరత సంపాదించడానికి, ఎటువంటి కఠోరతపస్సు చేసిందీ ఎన్నో గాథల్లో విన్నాం. కాని ప్రాపంచిక సుఖాలు అనుభవించడానికి ఇక్కడికి వచ్చిన భక్తుల సందర్భాలు లేవు. ఇది ఒక దివ్యక్షేత్రం. పర్యాటక స్థలం కాదు గదా!

శుకులు, అగస్త్యుల వంటి మునీశ్వరులు, ఆ పర్వతాన్ని భగవంతుని రూపంగా చూశారని చెప్పకొన్నాం. పవిత్రమైన ఆ కొండపై నివసిస్తే శక్తి లేక పాపాలు చేస్తామేమోనని కొండకింద నివాసమున్నట్లు పురాణం చెబుతుంది.అదంతా పురాణకాలంలో అనుకుంటే చరిత్రలో చూశాం - ఎందరో మహారాజులు, చక్రవర్తులు, మంత్రులు, సామంతులు, సేనాధిపతులు, భక్తులు ఆర్తితో, భక్తితో స్వామికి కానుకలతో వచ్చి ఎన్నో కష్టాలకోర్చి, కొండ ఎక్కి స్వామివారి దర్శనం కోసం తపనతో కష్టపడ్డారని.

తీర్థయాత్రకు బయలుదేరేవారు, దీక్ష తీసుకోవడం మన హిందూ సంప్రదాయం. కొండకు దర్శనానికి వెళ్లామన్న సంకల్పం చేశాక, పూర్వం మన పెద్దలు, క్షురకర్మ చేసుకోవడం ఆపి, వేంకటాచలంలోనే జుట్టు సమర్పించడానికి పెంచేవారు.

తాము ధనవంతులైనా, తమ డబ్బుతో సుఖంగా యాత్రకు ఖర్చుపెట్టగలవారైనా, యాత్రకోసం అహం చంపకొని, పసుపుబట్టలు కట్టుకొని, వీధుల్లో బిచ్చమెత్తి, ఆ వచ్చిన ధనంతో కొండకు వచ్చే వాళ్లని చాలామందిని చిన్నతనంలో చూసేవాళ్లం. ఇప్పటికీ, ఎంతోమంది ఐశ్వర్యవంతులు, కొండకు వెళ్లడానికి కార్లు, బస్సులు, విమానాలు ఉన్నా వాటిల్లో వెళ్లే సుఖంకన్నా తమ గ్రామాలనుండి, పట్టణాల నుండి కాలినడకన తిరుమల క్షేత్రానికి పసుపుబట్టలతో దీక్షగా గుంపులుగుంపులుగా వెళుతుండటం చూసూంటాం. యాత్రకు వెళ్తామని సంకల్పం చేసినవారు ఆనాటినుండి సంసారసుఖం వదిలేసి, ఒక్కపొద్దు భోజనం చేసి, పక్కమీద పడుకోకుండా, నేలపై పడుకొని, కాళ్లకు చెప్పులు కూడా

ఎండైనా.. వానైనా కొండలరాయుడే దిక్కు



తొడగని వారిని ఈనాటికీ ఎంతోమందిని చూడగలం. చాలామంది భక్తులు కొండ ఎక్కేటప్పుడు చెప్పులు ధరించకుండా, కొండమీద కూడా చెప్పులతో నడవకుండా ఉండటం చూస్తూంటాం. రామానుజుల వారు చేసిన సంస్కరణలలో విధించిన నిషేధాలలో - కొండపై చెప్పులు వేసుకోకూడదని కొండమీద పుష్పాలు ధరించరాదని, స్వామివారి ప్రసాదమే భుజించాలని ఏదైనా కారణాన, కావలసినంత ప్రసాదం లభించకపోతే, నిషిద్ధపదార్థాలు కాకుండా తమ కోసం వండుకొని స్వామివారికి తామే నివేదన చేసి, లేదా వారివద్దనున్న స్వామివారి ప్రసాదాన్ని ఆ వండిన పదార్థంలో కలిపి, దానిని నైవేద్యంగా స్వీకరించాలని వుంది.

ఎండైనా, వానైనా ఆ కొండలరాయుడే దిక్కు అనుకుని యాత్రకు వచ్చినప్పుడు, తీర్థాల్లో స్నానం చేయడం ఒక విధిగా మన పురాణాలు చెప్తున్నా ఎంతమంది ఆచరిస్తున్నాం? పైగా వేడినీళ్లు లేందే స్నానం చెయ్యలేం. కొండమీద కూడా ఒకటి రెండురోజులు చన్నీళ్ల స్నానం (తీర్థస్నానం సంగతి వదిలేయండి) చేయడం కష్టమయింది. స్వామివారికి అర్చన చేసే వైఖానస అర్చకుల విషయంలో ఒక నిబంధన ఉంది. పూర్వం ఆలయంసిబ్బంది కొంతమంది, అర్చకులు, ఆచార్యపురుషులు కొండపైనే నివాసముండేవారు. మిగతా భక్తులందరూ సాయంత్రానికి కొండ దిగేవారు. కొండమీద సంసారసుఖాలు అనుభవించరాదన్నది నియమం. అందుకే మిరాశీదార్లు, ఇతర అర్చక గుమాస్తాలు ఇతర కొండమీద నివసించే ఆలయసిబ్బంది, కొండమీద కుటుంబాలతో ఉండే సంప్రదాయం లేదు. అర్చకుల విషయంలో కొండమీద రెండునెలలు బ్రహ్మచర్యం పాటిస్తూ అర్చకత్వవిధులు నిర్వర్తిస్తూ, తర్వాత తమ గ్రామానికి వెళ్లేవారు. వారి స్థానంలో ఇంకొక అర్చకత్వబృందం కర్తవ్యాలు నిర్వర్తించేవారు. ఇదే సంప్రదాయం అన్న ప్రసాదాలు, పడి (భక్ష్యాలు) చేసే వంటబ్రాహ్మణుల విషయంలోనూ ఉండేది. పురాణంలో చెప్పినదయితే, వేదం చదివిన బ్రాహ్మణులచే వండబడిన పదార్థాలు తనకు నైవేద్యంగా పెట్టాలని బ్రహ్మకు శ్రీనివాసుడు చేసిన ఆజ్ఞ. తొండమానునికి అవే ఆదేశాలిచ్చి, అతను అమలు చేసేటట్ల వ్యవస్థ చేస్తారు బ్రహ్మదేవులు. 20వ శతాబ్ది మొదటివరకూ కొండపైన ఉన్న అతిథిగృహాల్లో వసతిగృహాల్లో మంచాలు కూడా వుండేవికావు. క్షేత్రంలో మంచంమీద పడుకోరాదని, అది అపరాధమని, దేవుని సన్నిధిలో కటిక నేలపై పడుకునేవారు.

ఫేస్‌బుక్ బానిసలు మాకొద్దు

ఢిల్లీ: పశ్చిమ్‌బంగాలో మ్యాట్రిమోనియల్ ప్రకటనల్లో వినూత్న మార్పులు చోటుచేసుకుంటున్నాయి. సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్ లాంటి వాటికి బానిసలుగా మారిన అమ్మాయిలను పెళ్లి చేసుకునేందుకు అబ్బాయిలు ఇష్టపడడం లేదనేది ఈ ప్రకటనల సారాంశం. " మా అబ్బాయి ప్రభుత్వ ఉద్యోగి. తను పెళ్లి చేసుకునే అమ్మాయి వయసు 18 నుంచి 22 ఏళ్ళుండాలి. కనీసం ఇంటర్మీడియట్ పాసైతే సరిపోతుంది. అమ్మాయి సామాజిక ఫేస్‌బుక్, వాట్సాప్‌కు బానిస అయ్యుండకూడదు" ఇదీ ఒక మ్యాట్రిమోని ప్రకటన.

ఆధార్ హ్యాకింగ్‌పై స్పందించిన నందన్ నీలేకని



బెంగళూరు:

ఆధార్ డేటా హ్యాకింగ్‌పై యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడీఏఐ) మాజీ ఛైర్మన్ నందన్ నీలేకని ఎట్టకేలకు స్పందించారు. ఆధార్‌ను అప్రతిష్ట పాలు చేసేందుకే ఆధార్‌పై ఎవరు కావాలనే బురద చల్లుతున్నారని మండిపడ్డారు. ఆధార్‌ను దుర్వినియోగ పరిచేందుకు "కల్పిత ప్రచారం" చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ అవార్డ్ కార్యక్రమం సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రిబ్యూన్ కేసులో దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ గురించి ప్రస్తావిస్తూ ఆధార్‌పై నిర్మాణాత్మక దృష్టిలేకుండా.. ప్రతికూల అభిప్రాయాలతో .. చర్యలు కూడా ప్రతికూలంగానే ఉంటాయన్నారు. అందువల్ల ప్రజలు దానిపై నిర్మాణాత్మక అభిప్రాయాన్ని కలిగి ఉండటం మంచిదని పేర్కొన్నారు.

మరోవైపు యుఐడీఏఐ తాజా విధానాన్ని నందన్ నీలేకని స్వాగతించారు. ఈ వ్యవహారంలో ఆధార్ సంస్థ కీలక ప్రకటన చేసిందని ప్రశంసించారు. ఇక ప్రతివారు తమ వర్చువల్ ఐడీ క్రియేట్ చేసుకోవచ్చని, ఇది చాలా ముఖ్యమైన ఫీచర్లను అందిస్తోందని చెప్పారు. దీంతో ఇక ఆధార్ నెంబర్‌ను వెల్లడి చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అలాగే ఇతర ఏజెన్సీలు ఆధార్ నెంబర్లను సేకరించే ఛాన్స్ ఉందదని తెలిపారు. అటు సుప్రీంకోర్టు ఆధార్‌ను గుర్తిస్తుందనే నమ్మకం తనకుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

కాగా ఆధార్ వివరాలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రమవుతున్న నేపథ్యంలో యూనిక్ ఐడెంటిటీ అథారిటీ ఆఫ్ ఇండియా- యూఐడీఏఐ చర్యలు చేపట్టింది. వర్చువల్ ఐడీ, పరిమిత కేవైసీ కోడ్ అనే రెండంచెల వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. తాత్కాలిక వర్చువల్ ఐడీని జారీ చేసే విధానాన్ని ఇప్పటికే అభివృద్ధి చేస్తోంది. మార్చి ఒకటి నుంచి పూర్తిస్థాయి అమల్లోకి రానుంది.

రూ.లక్షకు పెరిగిన ఎమ్మెల్యేల వేతనం

వేతన పెంపు ముసాయిదా డీఎంకే వ్యతిరేకత

టీ.నగర్: అసెంబ్లీలో వేతనాల పెంపు ముసాయిదాను బుధవారం ప్రవేశపెట్టారు. దీంతో ఎమ్మెల్యేల వేతనం లక్ష రూపాయలకు చేరింది. రాష్ట్ర ఎమ్మెల్యేల వేతనాన్ని పెంచేందుకు సంబంధించిన చట్ట ముసాయిదా అసెంబ్లీ పక్షనేత, ఉప ముఖ్యమంత్రి ఓ.పన్నీర్‌సెల్వం శాసనసభలో బుధవారం ప్రవేశపెట్టారు. ఇందుకు ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా మద్దతు ప్రకటించడంతో ముసాయిదాకు అంగీకారం తెలిపినట్లు స్పీకర్ ధనపాల్ ప్రకటించారు. ఈ ముసాయిదాకు డీఎంకే తరఫున ఆ పార్టీ విప్ తీవ్ర వ్యతిరేకత తెలిపారు.

ముసాయిదాలోని వివరాలు.. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రిసీడియం ఛైర్మన్, డిప్యూటీ ప్రెసిడీయం ఛైర్మన్, ప్రతిపక్ష నేత, ప్రభుత్వ విప్, అసెంబ్లీ సభ్యుల వేతనాలు ఎనిమిది వేల రూపాయల నుంచి రూ.30 వేలకు పెరిగాయి. ఇదే విధంగా పలు రాయితీలు కల్పించారు. అసెంబ్లీ మాజీ సభ్యుల పింఛన్ 12 వేల రూపాయల నుంచి రూ.20 వేలకు పెంచారు. మాజీ సభ్యుల చట్టబద్ధమైన వారసులకు కుటుంబ పింఛన్ ఆరువేల రూపాయల నుంచి రూ.10 వేలు అందించనున్నారు. ఇలాఉండగా



ఈ వేతనాలు 2017 జూలై ఒకటవ తేదీ నుంచి అమలుచేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ముసాయిదా నెరవేర్చడం ద్వారా ప్రభుత్వానికి అదనంగా ఏటా రూ.25.32కోట్ల ఖర్చు ఏర్పడనుంది. ఈ విధంగా ముసాయిదాలో పేర్కొన్నారు. ఈ ముసాయిదా నెరవేరడంతో ఇకపై ఎమ్మెల్యేలు నెలసరి వేతనంగా లక్ష రూపాయలు అందుకోనున్నారు.

12 పాయింట్లు దాటితే లైసెన్సు రద్దే



హైదరాబాద్:

ఇష్టానుసారంగా వాహనాలు నడిపేవారికి బ్రేకులు పడనున్నాయి! హెల్మెట్ పెట్టుకోకపోవడం, కూడళ్లలో సూచికలను పాటించకపోవడం తదితర నిబంధనల ఉల్లంఘనలకు గత ఆగస్టు నుంచి పోలీసులు అపరాధ సంఖ్యలను (పాయింట్లు) ఇస్తున్నారు. తొలిసారిగా, 12 పాయింట్లు దాటిన ఓ వాహనదారుడి చోదక లైసెన్సు ఏడాదిపాటు రద్దు కానుంది. ఆ గడువులోగా మళ్లీ వాహనం నడిపితే సదరు వ్యక్తి జైలుకు వెళ్లక తప్పదు! హైదరాబాద్‌లో దాదాపు 350 మంది ట్రాఫిక్ పోలీసులు... నిబంధనల ఉల్లంఘించే వాహనదారులను రోజూ గుర్తించి, ఆన్‌లైన్ ద్వారా వారి ఖాతాల్లో పాయింట్లు వేస్తున్నారు. 13వ పాయింటు నమోదుకాగానే లైసెన్సు రద్దయ్యేలా ఏర్పాట్లుచేశారు. మౌలాలికి చెందిన రుషబ్ మహేంద్ర మేనియాపై 14 పాయింట్లు నమోదయ్యాయి. పన్నెండుసార్లు హెల్మెట్ లేకుండా తిరిగినందుకు 12 పాయింట్లు, ఒకసారి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపినందుకు 2పాయింట్లు వేశారు. దీంతో లైసెన్సును రద్దు చేసేందుకు ఆర్టీఏ అధికారులు ఆయనకు నోటీసు ఇచ్చారు. పాయింట్లు నమోదవుతున్నాయని తెలిసినా చాలామంది చోదకులు జాగ్రత్తలు తీసుకోవట్లేదు. ఒకసారి లైసెన్సు రద్దయ్యాక... మళ్లీ వాహనం నడిపితే నెల రోజులకుపైగా జైలుశిక్ష విధించే అవకాశముందని ట్రాఫిక్ డీసీపీ ఏవీ రంగనాథ్ చెప్పారు.

శివకాశిలో కొనసాగుతున్న బంద్

నిషేధాన్ని ఎత్తివేయాలంటూ 15 రోజులుగా బంద్ రోడ్డున పడ్డ లక్షల మంది కార్మికులు

శివకాశి:

శివకాశి టపాసుల తయారీ ఈ ఏడాది కష్టమేనేమో! దీపావళి నాటికి శివకాశి టపాసులు ప్రజలకు అందుబాటులోకి రావడం అనుమానమే అనిపిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోకపోతే దీపావళి టపాసుల మోత పెద్దగా వినిపించేలా లేదు. శివకాశిలో టపాసుల తయారీ కేంద్రాల బంద్ ఇందుకు కారణం. గత 15 రోజులుగా ఈ బంద్ కొనసాగుతోంది. దీంతో లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారు.

ముంబై, ఢిల్లీ నగరాల్లో టపాసుల విక్రయాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే. దీంతో బాణసందా వ్యాపారం పూర్తిగా తగ్గిపోయింది. దీంతో ఈ నిషేధాన్ని ఎత్తివేయాలంటూ దాదాపు 15 రోజులుగా శివకాశిలో బంద్ జరుగుతోంది. నిరసనలో భాగంగా 950 పరిశ్రమలు మూతపడిన



కారణంగా దాదాపు 4 లక్షల మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఇప్పటి వరకు రూ. 250 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఈ బంద్ ప్రభావంతో ఈ ఏడాది దీపావళి నాటికి టపాసుల తయారీ తగ్గే అవకాశం ఉంది. ఒకవేళ బంద్ ఇలాగే కొనసాగితే టపాసుల సరఫరా సాధ్యం కాదని వ్యాపారులు అంటున్నారు.

ఉద్యోగస్తులు ట్యాక్స్‌లు కట్టనవసరం లేదు



న్యూఢిల్లీ :

ఉద్యోగస్తులు ట్యాక్సులు చెల్లించాల్సిన అవసరం లేదని ఆర్ఎస్ఎస్ భాగస్వామ్య సంస్థ భారతీయ మజ్దూర్ సంఘ్ జనరల్ సెక్రటరీ, లేబర్ యూనియన్ చీఫ్ బ్రిజేశ్ ఉపాధ్యాయ్ అన్నారు. ప్రతి ఉద్యోగి కూడా ట్యాక్స్ విధించాలని అనుకోరని అన్నారు. 'మన దేశంలో నియమనిబంధనలు ఉద్యోగ వర్గం ట్యాక్సులు చెల్లించాలని చెబుతున్నాయి. కానీ, అలా జరగకూడదు. వ్యాపార వేత్తలు సంపాదించే ఆదాయం మాత్రమే పన్ను పరిధిలోకి వస్తుంది. సేవలు చేస్తున్నందుకు ప్రతిఫలంగా పొందుతున్న జీతభత్యాలపై ఎట్టి పరిస్థితుల్లో పన్ను విధించరాదు' అని ఆయన అన్నారు. 'భారత్‌లోని చాలామంది శ్రామికులు పేదవారు. అలాంటివారిపై అంతపెద్ద మొత్తంలో పన్ను విధిస్తే వాళ్లు ఎలా చెల్లిస్తారు. ఏం పొదుపు చేసుకుంటారు' అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారతకు జాతీయ ఉపాధి విధానమే లేదని గుర్తు చేశారు. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లయింది. ఇప్పటి వరకు ఉపాధి విధానమే లేదు. పారిశ్రామిక విధానం మాత్రం ఇప్పటికే మూడుసార్లు చేశారు.. కానీ, ఉపాధి విధానంలో మాత్రం నిర్ణయమే లేదు. ఈ రోజు దేశంలో అతిపెద్ద సమస్య నిరుద్యోగితే. అందుకు కారణం మనకు ఉపాధి విధానమే లేకుండా పోయింది. ఏ ప్రభుత్వం కూడా దీని గురించి ఆలోచన చేసిన పాపాన పోలేదు' అని ఉపాధ్యాయ్ ఆందోళన వ్యక్తం చేశారు.

కమలామిల్స్‌అగ్ని ప్రమాద బాధ్యుల అరెస్ట్



ముంబయి:

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ముంబయిలోని కమలా మిల్స్ అగ్ని ప్రమాద ఘటనలో 'వన్ ఎబో' పబ్ యజమానులను పోలీసులు అరెస్ట్ చేశారు. డిసెంబరు 29న జరిగిన అగ్నిప్రమాదంలో 14 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి వన్ ఎబో పబ్ యజమానుల్లో ఒకరైన అభిజీత్ మంకర్‌ను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. అభిజీత్ దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా మెరైన్ లైన్స్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పబ్ యజమానులు క్రిపేశ్ సంఘ్వీ, జిగర్ సంఘ్వీలను పోలీసులు నిన్న సాయంత్రమే అరెస్ట్ చేసినట్లు సీనియర్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ అహ్మద్ పఠాన్ తెలిపారు. వీరిపై శిక్షార్హమైన హత్యానేరం(కల్పబుల్ హోమిసైడ్) కింద కేసు నమోదు చేశారు. సంఘ్వీ సోదరులను నిన్న అంధేరి ప్రాంతంలో అరెస్ట్ చేశారు. వారిని విచారించిన పోలీసులు అభిజీత్ గురించిన సమాచారం తెలుసుకుని అదుపులోకి తీసుకున్నారు. వీరు ముగ్గురు ప్రమాదం జరిగినప్పటి నుంచి పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న మరో పబ్ మోజో బ్రిస్టో యజమాని యగ్ టుల్లి కోసం పోలీసులు గాలిస్తున్నారు. యగ్ రెండ్రోజుల క్రితం హైదరాబాద్ విమానాశ్రయంలో కనిపించాడని, కానీ విమానం ఎక్కలేకపోయాడని, తర్వాత కనిపించకుండా పోయాడని పోలీసులు తెలిపారు. తమ బృందాలు అతడి కోసం హైదరాబాద్‌లో వెతుకుతున్నాయని చెప్పారు. యగ్ మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై నేడు విచారణ జరగనుందని, కోర్టు ఆదేశాలను బట్టి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామన్నారు. అరెస్ట్ చేసిన వన్ ఎబో పబ్ ముగ్గురు యజమానులను కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.

డిసెంబరు 29రాత్రి కమలా మిల్స్ సముదాయంలోని మోజో బ్రిస్టో పబ్ నుంచి మంటలు చెలరేగి వన్ ఎబో పబ్‌కు వ్యాపించాయని అగ్ని మాపక సిబ్బంది నివేదిక అందజేశారని, ఈ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

'పద్మావతి' ఎన్ఎస్ఎస్ బృందం ఓడీఎఫ్ సర్వే

నరసన్నపేట, న్యూస్‌లీడర్:

స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వ ర్యంలో గొట్టిపల్లి గ్రామంలో బుధవారం ఓడీఎఫ్ సర్వే నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గా ప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ గ్రామంలో అధిక శాతం ఇళ్ళల్లో మరుగు దొడ్లు ఉన్నప్పటికీ అవి వినియోగంలో లేనట్టు తెలిపారు . మరికొన్ని అసంపూర్తి నిర్మాణం కలిగి ఉన్నాయన్నారు. యూనివర్సిటీ ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న ఈ సర్వేలో మరుగు దొడ్ల ఉపయోగం పై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు . ఈ సర్వే లో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ముద్దాడ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన కలిగిస్తున్న విద్యార్థులు

ఎన్‌జీవో హోమ్‌లో గ్రంథాలయం ప్రారంభం



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్:

స్థానిక ఎన్‌జీఓ హోమ్‌లో పరవస్తు చిన్నయ్య సూరి సాహిత్య పీఠం శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో ఎన్‌జీవో సంఘ రాష్ట్ర సహాఅధ్యక్షులు చౌదరి పురుషోత్తమ్ నాయుడు గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ గ్రంథాలయంలోని పలు విశిష్టత కలిగిన పుస్తకాలను చదివి మంచి నైపుణ్యవంతులుగా తయారవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవోఓ సంఘ జిల్లా కార్యదర్శి చల్లా శ్రీనివాసరావు, ఆర్‌వీఎన్ శర్మ, బమ్మిడి హరికృష్ణ, కె. శ్రీనివాసరావు, ఎల్ జగన్‌మోహన్‌రావు, ఆర్ వేణుగోపాల్, కె.జయరావు, తాలూరి విజయ్ మోహన్, మహ్మద్ రఫీ, దత్తూరి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

కళాత్మకతను భావితరాలకు అందించాలి డీపీఆర్ ఓ రమేష్

విజయనగరం, న్యూస్‌లీడర్:

ఉత్తరాంధ్ర ప్రాంతంలోని జానపద, సాంస్కృతిక కళారూపాలను భావితరాలకు అందించాల్సి వుందని జిల్లా పౌరసంబంధాల అధికారి డి.రమేష్ అన్నారు. ఈ దిశగా సినీ నటి పడాల కళ్యాణి హరికథకు ప్రాచుర్యం కల్పించేందుకు ప్రశంసనీయమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీ ఆదిభట్ల శ్రీ కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదిభట్ల నారాయణదాసు స్మారక హరికథా సప్తాహంలో భాగంగా బుధవారం తిరుపతికి చెందిన వై.వేంకటేశ్వర్లు, ఎం.రాముడు భాగవతార్‌లు స్థానిక మహారాజా సంగీత, నృత్య కళాశాలలో తమ హరికథా గానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిభట్ల మునిమనుమడు ఆదిభట్ల గౌరీశంకర్, వారి సతీమణి రమ పాల్గొన్నారు. సినీ రంగంలో తీరిక



లేకుండా వున్నప్పటికీ హరికథను విస్మరించకుండా ఈ కళారూపానికి గుర్తింపు తెచ్చేందుకు కళ్యాణి చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బి.బాలసుబ్రహ్మణ్యం, భీశెట్టి బాబ్జీ పడాల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. హరికథా భాగవతార్లను ఈ సందర్భంగా సత్కరించారు.

సంక్రాంతి సంబరాలలో

అందరు భాగస్వాములు కావాలి

జె.బి.టి పాఠశాల కరస్పాండంట్ మోహన్‌గాంధి

నరసన్నపేట, న్యూస్‌లీడర్:

సంక్రాంతి సంబ రాలలో అందరు భాగస్వామ్యులు కావాలని అవలింగి జె.బి.టి పాఠశాల కరస్పాండంట్ జె.మోహన్‌గాంధి అన్నారు.ఆయన అవలింగి జె.బి.టి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా కరస్పాండంట్ మోహన్‌గాంధి మాట్లాడుతు సంస్కృతి సాంప్ర దాయాలపై పూర్వం ఉ్న పెద్దలకు మాత్రం తెలుసునని అందుకు ప్రస్తుతం చిన్నారులకు కూడ సంక్రాంతిపై అవగాహన కల్పించవలసిన అవసరం పెద్దలకు ఉందని సాంప్రదాయకమైన వంటలసుకూడ తెలపాలని మోహన్‌గాంధి చెప్పారు. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు 5 సంవత్సరాల లోపు గల చిన్నారులకు భోగి పళ్ళను పోసారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.చిన్నారులకు భోగిపళ్ళు పోయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించి ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని



చిన్నారులకు భోగిపళ్ళను పోస్తున్న మోహన్‌గాంధి

కరస్పాండంట్ మోహన్‌గాంధి తెలిపారు. సంక్రాంతి సంబరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలి పారు. రెండవ రోజు భోగి మూడవ రోజు సంక్రాంతిని ప్రతిభింబిచే రంగవల్లులని స్కూల్ ఆవరణలో తమ సిబ్బంది వేస్తారని స్కూల్ కరెస్పాండంట్ జె.మోహన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రదానో పాధ్యాలు పి.లక్ష్మణమూర్తి ఉపాధ్యాయ సిబ్బంది టి.నాగేంద్రన్, బి.కేశవరావునాయుదు, ఎ.జానికి, బి.సుజాత, కె.కళ్యాణి, జి.మాదవి, ఎం.హేమలత, ఎం.సంతోషికుమారి, పి.ఉషా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డీలర్ మృతి



నరసన్నపేట,న్యూస్‌లీడర్:

స్థానిక వెంకటేశ్వర మహల్ సమీపంలో దేశవానిపేటకు చెందిన ముద్దాడ శంకరరావు, ట్రాక్టర్ కిందపడి మృతిందాడు. శంకరరావు గత కొన్ని సంవత్సరాలు నుండి మండలంలో ఒక మంచి డీలరగా గుర్తింపు పొందాడు.అయితే ఉదయం వరకు చౌకధరలకు సంబంధించిన నిత్యఅవసర వస్తువుల పంపిణీ చేస్తు ఈ-పాస్ పని చేయక పోవడంతొ మరమత్తులు చేసేందుకు శ్రీకాకుళం ద్విచక్ర వాహనంపై వెల్తు నరసన్నపేట శ్రీ వెంకటేశ్వర మహోల్ వద్ద ఆటో శంకరారవు టూ వీలర్పను పైదు తగలడం తొ రోడ్డుపై పడిపోవడం అదే సమయానిక సరిగ్గ మృత్యుదేవత ముంచికొచ్చి ట్రాక్టర్ రావటంతో దాని కిందపడి మృతి చెందాడు కొన ఊపిరితో ఉన్న శకంరారవును ప్రభుత్వ అసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. అయితే శకంరారవు ధర్మాన ప్రసాదరావు, క్రిష్ణదాస్‌కు సన్నితుడగా ఉంటున్నడు, వైసిపిలో మంచి పట్టున్న వ్యక్తి శంకరారవు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ధర్మాన ప్రసాదరావు, క్రిష్ణదాస్, రామ్ దాస్‌లు అక్కడుకు చేరుకొని శవపంచానమాలు దగ్గర ఉండి జరిపించారు. శకంరారవుకు బార్య పద్మావతి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.స్థానిక ఎస్సై జి నారాయణస్వామి కేసునామోదు చేసి దర్యప్తు చేస్తున్నారు.

విద్యా వైజ్ఞానిక ప్రదర్శన తో ప్రయోజనం

జిడ్పీటీసి శకుంతల

నరసన్నపేట,న్యూస్‌లీడర్:

విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం వలన విద్యార్ధులకు ఈ నదర్శనపై అవగాహన ఉంటుందని జెడ్పీటీసి చింతు శకుంతల అన్నారు.స్థానిక జిల్లా పరిషిత్ ఉన్నత పాఠశాలలో విధ్య వైజ్ఞానక ప్రదర్శన ఆమె ప్రారంబించారు. ఈసందర్భంగా శకుంతలు మాట్లాడుతు వైజ్ఞానక ప్రదర్శన వలన సైన్సు గణితం ఇతర సబ్జెక్టలపై అవగాహన కలుగుతుందని ఆమె అన్నారు.అందుకు ఈ కరరపదర్శన ఎప్పటికప్పుడు నిర్వహించాలని ప్రస్తుతం విద్యా విదానంలో వస్తున్న మార్పులకనుగుణంగా ఉపాధ్యాయులు కూడ ప్రతి ఒక్క దానిపై అవగాహన కల్పించాలని శకుంతల తెలిపారు. ఈప్రదర్శన అందరని ఆకట్టుకున్నట్లు ఏర్పాటు చేయడంతో మరింత సంతృప్తినిచ్చిందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎన్ నిర్మలదేవి, ఉపాధ్యా సిబ్బంది వకులరత్నమాల,పి.వి నారాయణరావు, కె.జ్యోతి,ధర్మారావు, ఆనందరావు, శర్మ, భరత్‌చరన్, పి.వాసు, ఎం.వాసు, వినయ్, రవి, పి.సూరిబాబు, పి.డి వై.పోలినాయుడు వివిధ పాఠశాలకు చెందిన హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గున్నారు.

ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి



పశువులకు వైద్యం చేస్తున్న డాక్టర్ రాంకుమార్

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్:

పశువుల పెంపకం దారులకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి పశువైద్యాధికారి డాక్టర్ ఎ. రాంకుమార్ అన్నారు. నిమ్మాడ, చిట్టేవలస గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిభిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువుల పెంపకం దారులకు ఊరూరా పశుగ్రాసం అనే పథకం కింద ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని, అలాగే పశువుల బీమా తదితర పథకాలు ప్రభుత్వం ఇస్తుందని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలన్నారు. ప్రతి యేటా పశువుల గూర్చి వేల కోట్లు ఖర్చు చేస్తుందని దీనికి సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. అలాగే పశువులకు వచ్చే సాధారణ వ్యాధులు పై పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే పశువుల గొంతువాపు, సీజనల్‌గా వచ్చే వ్యాధులపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మంత్రి సోదరుడు కింజరాపు హరివరప్రసాద్ చేతులు మీదుగా పశుగ్రాసం విత్తనాలు, పశువులకు సంబంధించిన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిభిరంలో గోపాలమిత్ర సభ్యుడు ధర్మారావు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి



జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్:

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత క్రమంగా చేపడుతున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమంతోనే ప్రజలు సమస్యలు పరిష్కరించటానికేనని కోటబొమ్మాళి తహశీల్దార్ వాన శివబ్రహ్మానందం అన్నారు. మండలంలో జరిగిన హరిశ్చంద్రపురం పంచాయతీలో జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని శాఖల అధికారులు మీ ఊరుకు వచ్చి మీ సమస్యలు పరిష్కరించే కార్యక్రమమే జన్మభూమియని అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. గ్రామ ప్రజాప్రతినిధులు ఒక్కటై గ్రామాం అభివృద్ధిచేసి ప్రజలకు అన్ని విధాల ఆదుకోవాలన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పూజారి శైలజా సత్యన్నారాయణ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించాలని, దీనికి ప్రభుత్వం రూ. 15వేలు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా పలువురుకు జాబ్ కార్డులు, అర్హులకు రేషన్ కార్డులు, లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఇంకా ఎవ్వరికైన రేషన్‌కార్డులు, సామాజిక పింఛన్లు అర్హులకు అందకపోతే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్ర పరిధిలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంతకు ముందు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తు నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి ఎస్. శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా నిమ్మాడ , చిట్టేవలస పంచాయతీలో ఎంపీడీఓ ఎం. రేణుక అధ్యక్షతన మండల ప్రత్యేకాధికారి కె. శ్రీదేవి, ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, జెడ్పీటీసీ సంబాళ పద్మకుమారి శ్రీనివాస్, ఏఎంసీ ఛైర్మన్ వెలమల విజయలక్ష్మి, సర్పంచ్ పొన్నాడ గణేష్, మండలపార్టీ అధ్యక్షుడు టోయిన రమేష్, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు గొండు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.పలువురు లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.

సీతంపేటలో సంక్రాంతి వేడుకలు

శ్రీకాకుళం/సీతంపేట, న్యూస్‌లీడర్:

సీతంపేట లో ఠాగూర్ విద్యా విహార్ వద్ద బుధవారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు రంగవల్లి పోటీలు జరిపి సంక్రాంతి విశిష్టత తెలియజేశారు విద్యార్థుల నృత్యా లు ఆకట్టుకున్నాయి.బహుమతులు అందజేసారు. ముత్యాలముగ్గులు ఆకట్టుకున్నాయి. ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ మదుకర్ ప్రధానోపాధ్య యులు బి.అరుణ పెద్దలు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

అంబేద్కర్ వర్సిటీలో డిగ్రీ ప్రవేశాలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీలో 2018-19 డిగ్రీ ప్రవేశాలకు నిర్వహించే అర్హత పరీక్షకు నోటిఫికేషన్ వెలువ డింది. ప్రవేశాల కోసం అభ్య ర్థులు గురువారం నుంచి ఫిబ్రవరి 28 వరకు రిజిస్ట్రే షన్ చేసుకోవాలి. పరీక్షలో ప్రతిభ ఆధారంగా బీఏ, బీకాం, బీఎస్సీలలో ప్రవేశం లభిస్తుంది. అర్హత పరీక్షను మార్చి 11న నిర్వహిస్తారు.

విశాఖపట్నం
శుక్రవారం 12-1-2018

రాజయోగిని జానకి దీది
103 జన్మదిన మహోత్సవం




గాజువాక : న్యూస్ లీడర్ : భగవంతునికి ప్రతిరూపంగా ప్రపంచ స్థాయిలో గౌరవింపబడుతున్న రాజయోగిని జానకీ దీది జన్మదిన వేడుకల్లో పాల్గొనడం తనకు ఎంతగానో సంతోషాన్ని ఇచ్చిందని గాజువాక వర్తకసంఘం అధ్యక్షులు తిప్పల చినఅప్పారావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గురువారం పాతగాజువాక శాఖ బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో జానకి దీది 103వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చినఅప్పారావు మాట్లాడుతూ అన్ని వర్గాలు. అన్నిమతాలవారు ఆరాధ్యంగా పూజించేందుకు ఆమె చేపట్టిన కార్యక్రమాలే నిదర్శనమని తెలిపారు. 103 సంవత్సరాల జీవన శైలిలో ఎందరికో ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

ఇప్పటికీ ఆమెలోని స్ఫూర్తి భావాలు ప్రజలకు వెలుగును ఇస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కోఆర్డినేటర్ బికె సోమేశ్వరి, బికె మమత, బికె రామారావు, బికె పాలరమణ, బికె నాయుడు, బికె అంజనేయులు, బికె విజయలక్ష్మి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

చాలా నేర్చుకున్నాం

పదిరోజుల్లో 60లక్షలమంది భాగస్వామ్యం- టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: 'మన జన్మభూమి ఇతర రాష్ట్రాలకు గొప్ప నమూనా వంటిది. ఇంత పెద్దఎత్తున కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యం గతంలో మరే రాష్ట్రంలోనూ జరగలేద'ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం తన నివాసం నుంచి 10వరోజు జన్మభూమి నిర్వహణపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పదిరోజుల్లో చాలా నేర్చుకున్నామని, నేర్చుకున్నదంతా డాక్యుమెంటేషన్ పక్కాగా చేయాలని, ఈ సమాచారం భవిష్యత్‌కు మార్గదర్శకం కావాలని ఆకాంక్షించారు. ఏవిధమైన గొడవలు లేకుండా ప్రశాంతంగా 5వ విడత జన్మభూమి జరగడం అభినందనీయం అన్నారు. ఈ స్ఫూర్తిని తరువాత స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికార యంత్రాంగానిదే అన్నారు. "గతంలో అధికారులపై ,ప్రజా ప్రతినిధులపై జనంలో ప్రతికూలత ఉండేది. గ్రామసభలలో వారిని కోప్పడితే ప్రజలనుంచి చప్పట్లు మార్మోగేవి. ఇప్పుడు అధికారులపై, ప్రజా ప్రతినిధులపై సానుకూలత వచ్చింది, ఇది విప్లవాత్మక మార్పు, ఈ స్ఫూర్తిని కొనసాగించాల"ని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. "ప్రతికూల ప్రచారానికి మొదట్లో వేగం ఎక్కువగా ఉంటుంది. సానుకూల ప్రచారం మొదట్లో నెమ్మదిగా ఉన్నా చివర్లో వేగం పుంజుకుంటుంది. ప్రతికూలతలను అధిగమించి సానుకూలత సాధించడం పెద్ద విజయం"గా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు.జన్మభూమి గ్రామసభలలో 10రోజుల్లో 60లక్షల మంది పాల్గొనడం నిజంగా ప్రజావిజయం, ప్రజాస్వామ్య స్ఫూర్తికి దర్పణంగా ముఖ్యమంత్రి చంద్రబాబుగా పేర్కొన్నారు. ఈ 9రోజుల్లో రేషన్ కార్డులు 1,71,447 ఇచ్చాం, పెన్షన్లు 1,00,635 మందికి కొత్తగా ఇచ్చామని గుర్తుచేశారు. 15,725 వైద్యశిబిరాలలో 12లక్షల మందికి వైద్యచికిత్సలు అందించారని తెలిపారు. 23,991 పశు వైద్యశిబిరాలలో 13,72,000 పశువులకు చికిత్స జరిపారని చెప్పారు. హెల్త్ క్యాంపులు,వెటర్నరీ క్యాంపులు విజయవంతం కావడంపై సంత ృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ క్రీడలు,సాంస్క ృతిక కార్యక్రమాలు విజయవంతం కావడంపట్ల హర్షం వ్యక్తంచేశారు. 9రోజుల్లో 9,92,000 అర్జీలు వచ్చాయని, వాటిలో 8,51,000 అప్ లోడ్ చేశారంటూ,3,06,000 ఫిర్యాదుదారులను గుర్తించినట్లుగా ప్రకటించారు. హౌసింగ్‌పై 2,60,000, సివిల్ సప్లైస్ పై 1,98,000,రెవిన్యూపై 1,45,000, పెన్షన్ల గురించి 1,45,350 అర్జీలు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.అన్ని ఫిర్యాదులు వేగంగా పరిష్కరించాలని,అర్హులు అందరికీ న్యాయం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 9వ రోజు ప్రజాభిప్రాయ సేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హెల్త్ క్యాంపులపై 60శాతం బాగుందని,పశువైద్య శిబిరాల గురించి 56శాతం సంత ృప్తి చెందారని,సమస్యలపై అధికారుల స్పందన బాగుందని 71శాతం,సాధికారమిత్రలు పాల్గొన్నారని 68శాతం, జన్మభూమి గ్రామాభివ ృద్ధికి ఉపయోగంగా ఉందని 68శాతం అభిప్రాయబడ్డారు. 9వరోజు ఏజిల్లాలు ముందంజలో ఉన్నాయో,ఏవి వెనుకబడ్డాయో, ఏయే మండలాలు,గ్రామాలు ముందున్నాయో,ఏవి వెనుకబడ్డాయో వివరించారు. చంద్రన్న బీమాపై 71శాతం ప్రజల్లో సంత ృప్తి ఉందని,పెన్షనపై 68% సంతృప్తి చెందారని తెలిపారు. "గురువారం జరిగే మెగా గ్రవుండింగ్ మేళా విజయవంతం చేయాలి.మెగా గ్రవుండింగ్ మేళాకు హాజరయ్యే ఎస్ఎల్ బిసి అధికారులు, బ్యాంకర్లు అందరికీ అభినందనలు.సమాజ వికాసంలో భాగస్వాములు కావడం శుభసూచకం. ఈ మేళాలో 2లక్షల అసెట్స్ పంపిణీ చేస్తున్నారు, ఇది దేశంలోనే స్ఫూర్తిదాయకం. అందులో 1,74,400 బ్యాంకింగ్ కాగా 37,694 నాన్ బ్యాంకింగ్ ఉన్నాయి. బ్యాంకులు ఇచ్చే రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి.ఇచ్చే రుణాలతో స్వయం ఉపాధి పొందాలి, రీపేమెంట్ సక్రమంగా జరపాల"ని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

జోన్-5లో సంక్రాంతి వేడుకలు

గాజువాక : న్యూస్ లీడర్: జివియంసి జోన్ -5 కార్యాలయ ఆవరణలో సంక్రాంతి సంభరాలను ఉద్యో గులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు. ముందుగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. జివియంసి పరిధిలో ఉన్న 15 వార్డులకు చెందిన మహిళలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని సంక్రాంతి సంభరాల్లో కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జోన్-5 కమీషనర్ ఆర్ సోమన్నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీ మాట్లాదారు. తెలుగుప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతోనే కాకుండా ఉల్లాసంగా జరుపుకొనే ఏకైక పండుగ సంక్రాతి అని తెలిపారు.

ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ సంక్రాంతి అనేది ప్రతీ ఒక్కరి పండుగ అని తెలిపారు. చిన్నా, పెద్దా, ధనిక , పేద అనే తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ ఉన్నదాంట్లో సంతోసంగా జరపుకునే పండుగ అని తెలిపారు. మహిళలకు ఈ పండుగ ప్రత్యేకతను సంతరించుకొంటుందని తెలిపారు. అనంతరం ముగ్గులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన మహిళలకు భహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జివియంసి అదికారులు, వివిధ వార్డులకు చెందిన తెదెపా, బిజెపి, వైసిపి,సిపిఐ, సిపియం, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు 31 మంది ఎంపిక



కిక్ బాక్సింగ్ క్రాడాకారులకు దశదిశ సూచిస్తున్న కెఎస్ఆర్

గాజువాక : న్యూస్ లీడర్: ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకూ జాతీయ కిక్ బాక్సింగ్ ఫెదరేషన్ కప్ పోటీలు న్యూ ఢిల్లీలో జరగనున్న నేపద్యంలో ఆంద్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి 48 మంది ఎంపిక కాగా విశాఖ నుండి 31 మంది ఏంపిక కావడం శుభపరిణామమని రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోషియేషన్ ప్రెసిడెంట్ దా కరణరెడ్డి నర్సింగరావు క్రీడాకారులను అభినందించారు. గురువారం కిక్ బాక్సింగ్ టీంతో సమావేశమై వారిని అశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని వచ్చేందుకు కిక్ బాక్సింగ్‌కు ఎంపికైన క్రీడాకారులు కృషి చేస్తున్నారని కొనియాడారు. విశాఖ నుండి 31 మంది ఎంపిక విశాఖ ప్రతిష్టను పెంచిందని తెలిపారు. అంతే స్థాయిలో జాతీయ స్థాయిలో విజయం సాధించి విశాఖ పేరును మరింత పెంచాలని తెలిపారు. క్రీడలను ప్రోత్సాహించడంలో రాష్ట్రమంత్రి గంటా శ్రీనివాసరావు ఆయనకు ఆయనే సాటి అని తెలిపారు. క్రీడాకారులకు అన్ని విదాలా సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్రమంత్రి గంటా శ్రీనివాసరావుకు రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోషియేషన్ తరపున ధన్యావాదాలు తెలియ జేస్తున్నాట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆనందబాబు, ఎం సునీల్, కుమార్, టి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌బిటి స్కూల్లో సంక్రాతి సంబరాలు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: గాయిత్రి విద్యాపరిషత్ ఎంఎల్‌బిటి స్కూల్‌లో సంక్రాంతిని పురష్కరించుకుని ముగ్గులపోటీలు నిర్వహించారు. బీచ్‌రోడ్డు ఈస్ట్‌పాయింట్‌కాలనీ పాఠశాల ఆవరణంలో ఈ పోటీలు జరిగాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలకు గురువారం సాయంత్రం జరిగే సంక్రాంతి సంబరాల వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేస్తారని పాఠశాల ప్రిన్సిపాల్ కె. మధురవాణి పర్యవేక్షించారు.



ఆరోగ్యంపై అవగాహన సదస్సు



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: నగరంలో కోటవీధికి చెందిన ప్రభుత్వ క్వీన్స్ మేరి బాలికొన్నత పాఠశాలలో మైక్యూర్ ఆసుపత్రి వారిచే ఉచిత ఆరోగ్య అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఆరోగ్య పరిరక్షణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు సూత్రాలని తెలిపారు. మంచి ఆరోగ్యానికి వ్యాయామం మరియు శుభ్రత ఎంత ముఖ్యమో అలాగే పోషిక ఆహారము తప్పనిసరి అని సీనియర్ నర్సింగ్ సూపెరింటెండెంట్ ప్రియ తెలిపారు. ఈ సదస్సుకు సుమారు 110 మంది విద్యార్థినులు చురుకుగా పాల్గొన్నారు. పిల్లలకు సులువుగా అర్ధమవ్వటానికి కొన్ని టీచింగ్ ఎయిడ్స్ ని కుడా వాడారు. ఈ తరహా ఆరోగ్య అవగాహన సదస్సులను ప్రతీ గవర్నమెంట్ మరియు ప్రైవేటు పాఠశాలలో చేపట్టి ప్రతీ విద్యార్థిలో చైతన్యం కల్పించేందుకు తగు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నట్లు ఆసుపత్రి మేనేజర్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టరు కె.సువర్ణ, ఇంచార్జి సి.హెచ్. చినసూర్యనారాయణ, ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ గౌరీ నాయుడు పాల్గొన్నారు.

13 నుంచి కాలేజీలకు సంక్రాంతి సెలవులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: సంక్రాంతి పండుగ సంద ర్భంగా ఈ నెల 13 నుంచి 15 వరకు జూనియర్ కళాశాలలకు ఇంటర్‌బోర్డు సెలవులు ప్రకటించింది. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించొద్దని కళాశాలలను ఆదేశించింది.

16 న బొజ్జన్న కొండపై బౌద్ధమేళా

విశాఖ న్యూస్ లీడర్ : ఈనెల 16వ తేదిన అనకాపల్లి మండలంలోని బొజ్జన్న కొండ వద్ద బౌద్ధమేళాను నిర్వహిస్తున్నట్లు విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బోరా వేణుగోపాల్ గౌతమ్ తెలిపారు. బొజ్జన్నకొండ వద్ద బుధవారం బౌద్ధమేళాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సంపదర్భంగా బోరా వేణుగోపాల్ గౌతమ్ మాట్లాడుతూ బౌద్ధమేళా రోజున ఉదయం బుద్ధుని కొండ ప్రధాన ప్రవేశ ద్వారం నుంచి కొండపైకి వరకు బుద్ధ విగ్రహాలు, బౌద్ధ పతాంకంతో భారీ శాంతి ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. బౌద్ధ బిక్షువులతో పూజ ప్రార్థనలు బుద్ధ వందనం నిర్వహిస్తామని చెప్పారు.

పుకార్లు నమ్మద్దు

అల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సంఘం



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: కనీస పెన్షన్ మూడు వేలు ఇస్తానన్నా ప్రభుత్వ హామీను కూడ అమలు చేయకుండా ఈపీఎఫ్ఎస్ పెన్షనర్స్‌ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని జాయింట్ కార్యదర్శి కె.నూకరాజు పేర్కొన్నారు. అల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ సంఘం మల్కాపురం సిఐటియు కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్రప్రదాన కార్యదర్శి కె.సుధకర్ ఈ నెల 23వ తేదిన పిఎఫ్ కార్యాలయం వద్ద జరుగుధర్నాను జయప్రదం చేయాలని కోరారన్నారు. అలాగే పేపర్లులో వస్తున్న పుకార్లును నమ్మవద్దని వెల్లడించరన్నారు. ఈ సమావేశానికి ఎస్‌కె. హుస్సెన్, అధ్యక్ష వహించగా కె.సంజీవ్‌రావు, సింహచలం, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: జాతీయ సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల సంస్థ (నిమ్స్మే), హైదరాబాద్ వారు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో డిగ్రీ లేదా డిప్లమా పూర్తి చేసిన విద్యార్థులకు, ఔత్సాహికులకు ఉచిత శిక్షణ కోర్సులకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ఫ్యాకల్టీ మెంబరు, ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ నూనె శ్రీనివాసరావు పేర్కొన్నారు. నాలుగు వారాల ఎంటర్ పెన్యూర్ షిప్ డెవలప్ మెంట్ కోర్సును ఉచితంగా విశాఖపట్నం లో ఇంటిగ్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ మేనేజ్ మెంట్ (ఐ.ఐ.ఎ.యం) కాలేజీలో జనవరి 22 వతేది నుండి ఫిబ్రవరి 17, 2018 వ తేది వరకు నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 18 వ తేదీ లోగా తమ పేరును నమోదు చేసుకోవలసినదిగా కోరారు. వివరాల కోసం 23633230, 9441834349, లేదా డైరెక్టర్ డాక్టర్ విజయ దుర్గరాజు, 0891-2552063 సంప్రదించగలరని కోరారు.

మైబ్లిస్ ట్రస్ట్ దుస్తులు పంపిణీ



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: నగరంలో మై బ్లిస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలె లెప్రసీ రోగులకు దుస్తులు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ అధినేత సోమయాజుల జగదాంబ తెలిపారు. అనాధ పిల్లలను చదివించడం, పుస్తకాలు, స్కూలు, కాలేజీ యూనిఫారంలు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. హెచ్‌ఐవి రోగుకుల పౌష్టికఆహారం అందించడం, పేదవారికి మెడికల్ క్యాంపులు తదితర కార్యక్రమాలు గత 19 ఎళ్ళుగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థాపించిన నిర్మాణ రంగాలలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాన్ని కల్పిస్తున్న నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ద్వారా జీవీఎంసీ పరిధిలో ఉన్న నిరుద్యోగ యువతకు 90 రోజులు పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ వి.వి.ఎస్.ఎస్. రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తు దారులు 10వ తరగతి పాస్,ఫెయిల్ 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు వయస్సు గల అభ్యర్థులకు తెల్ల రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. అంతేకాకుండా జీవీఎంసీ పరిధిలో నివసిస్తున్నవారై ఉండాలని, 3 నెలల పాటు జిల్లా పరిషత్ వద్ద నేక్ సెంటర్‌లో ఈ శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు. శిక్షణ అనంతరం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సర్టిఫికేట్ అందించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు ఫోన్. 8500502395, 8106802395, 8309059974 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

పేదలకు చీరలు పంపిణీ



ఎస్.ఏ.డి, న్యూస్ లీడర్: స్థానిక జీవిఎంసి 39 తెన్నేటి నగర్లో పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. టీడీపి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పాండురంగారావు ఆధ్వర్యములో గురువారం జరిగిన కార్యక్రమంలో సంక్రాంతి పండుగ ఈ సందర్భంగా ఈ చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పేదల పెన్నిది ఆశాజ్యోతి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి పండుగకు కులమత విచ్ఛక్షణ లేకుండా కానుకలు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు స్థానికులకు నగర యువత యువతులు యువకులకు సంక్రాంతి శుభకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాము, సత్యనారాయణ కుమారి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పోర్టు బ్లెయిర్‌లో 'అల్లూరి' విగ్రహం ఏర్పాటు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: రాష్ట్ర అల్లూరి సీతా రామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో దాత మంతెన వెంకట సత్యనారాయణరాజు (పల్లం కుర్రు బాబు) సహకారంతో అండమాన్ రాజధాని పోర్టు బ్లెయిర్‌లో ఏర్పాటుచేస్తున్న 'విప్లవజ్యోతి' అల్లూరి సీతారామరాజు విగ్రహం సిద్ధమైనట్లు, విశాఖపట్నం నుండి ఓడలో తరలించ దానికి సన్నా హాలు చేస్తున్నట్లు రాష్ట్ర అల్లూరి సీతా రామరాజు యువజన సంఘం వ్యవస్థా పక అధ్యక్షులు పడాల వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విగ్రహం భూమిపూజ ముందుగా ప్రకటించినట్లు ఫిబ్రవరి 3న కాకుండా 5వ తేదీన చేస్తున్నట్లు, మార్చి 18న ఉగాది పర్వదినంనాడు ఆవిష్కరి స్తున్న ట్లు, 1న అండమాన్ వెళ్ళతున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా అండమాన్‌లో విగ్రహం ఏర్పాట్లను పర్య వేక్షించుటకు రాష్ట్ర అల్లూరి యువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి యిళ్ల శ్రీకాంత్, కార్యవర్గ సభ్యుడు రాజాసాగి సత్య నారాయణరాజు (కురపల్లి బాబు)లను నియమిస్తున్నట్లు పడాల తెలిపారు.



తడి పొడి డబ్బాలను తనిఖీ చేసుతున్న వైద్యాధికారి మల్కాపురం జీవీఎంసి 46 వార్డు గురువారం ఉదయం జీవీఎంసి జోన్- 4, సహాయ ఆర్యోగ వైద్యాధికారి కె. మురళీమోహన్ మహాత్మా గాంధీ షాప్ కాంప్లెక్స్ వద్ద సిబ్బంది తడి పోడి డబ్బాలను తనిఖీ చేసుతూ సిబ్బంది గృహ యజమాని వద్ద చెత్త తీసుకునప్పుడు తడి -పొడి చెత్త వేరు వేరు గా తీసుకోవాలి అన్ని అన్నారు.

అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



ఎస్.ఏ.డి,న్యూస్ లీడర్: అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎంఎల్ఏ విష్ణుకుమార్ రాజు అన్నారు.ఈ మేరకు అయినా 40వార్డులో జరిగిన జన్మభూమి మా వూరు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు . నియోజకవర్గంలో అభివృద్ధి దశల వారీగా ముందుకు సాగుతుందన్నారు పేదలకు పక్కా ఇళ్లు నిర్మాణం ,కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు .తదనంతరం ఆయన మాట్లాడారు ,మహిళా ఆశయ సాధనకు స్వర్గీయ ఎన్టి రామారావు చేసిన పథకాలు మనం మరువలేమన్నారు .ఆయన ఆస్తిలోని సగ భాగము చట్ట సవరణ తెచ్చింది ఎన్ టి రామారావు అని కొనియాడారు.పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయన చేసిన సేవలు మరో లేవని తెలిపారు. పేదలకు పట్టాలు చంద్రన్న చంద్రన్న కాను కలు అందజేశారు. గర్భిణీలకు శ్రీమంతాలు జరిపారు సమస్యలు స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకున్నారు . కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ రమణమూర్తి వార్డు అధ్యక్షుడు ఎం.డి జాకీరుద్దీన్ , వార్డు బీజేపీ అధ్యక్షుడు కాళ్ళ ఆదిబాబు , పెంటకోట త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు .

సంచలన వార్తాపత్రిక
లీడర్
అంతర్జాతీయం/ క్రీడలు
7
విశాఖపట్నం
శుక్రవారం 12-1-2018

భారత్‌తో సమన్వయం బాగుంటుంది



వాషింగ్టన్ :
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌పట్ల తన సానుకూలతను వ్యక్తం చేశారు. భారత్‌లాంటి దేశాలతో కలిసి పనిచేయడం చాలా హాయిగా ఉంటుందని, అది చాలా మంచి విషయం అని అన్నారు. మాస్కోతో వాషింగ్టన్ సంబంధాలను మెరుగుపరుచుకుంటుందా అనే అంశంపై మీడియా ఆయనను ప్రశ్నించగా 'భారత్, రష్యా, చైనావంటి దేశాలతో సంబంధాలు పెంచుకోవడం, కలిసి పనిచేయడం బాగుంటుంది. అది చాలా మంచి అంశం కూడా' అని ఆయన బదులిచ్చారు. అదే సమ యంలో ఉత్తర కొరియా విషయంలో మాత్రం ఆయన మళ్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆ దేశంతో కలిసి పనిచేయడం తన సమస్య కాదని, ఎప్పటి నుంచో ఆ దేశానికి ఉన్న సమస్య అని, అదే ఆ సమస్యను పరిష్కరించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇక తన చేతిలో ఓడిపోయిన హిల్లరీ గురించి స్పందిస్తూ దేశంలో బలమైన సైనిక శక్తికి ఆమె తగిన వారు కాదని అన్నారు. అయితే, ఆమె ఇతర అంశాల్లో మాత్రం మంచి సామర్థ్యం ఉందన్నారు. ఇక దక్షిణ కొరియా విషయంపై స్పందిస్తూ 'నేను ఈ రోజు ఉదయాన్నే అధ్యక్షుడు మూన్‌తో మాట్లాడాను. ఇది చాలా అంశాల్లో మార్పు తీసుకొస్తుందని అనుకుంటున్నాను. చూద్దాం.. ఏం జరుగుతుందో' అని ట్రంప్ అన్నారు.

పారిస్‌లో భారీ దోపిడీ



పారిస్:
ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో భారీ దోపిడీ జరిగింది. ప్రపంచ ప్రఖ్యాత హోటల్లోకి కొందరు దుండగులు ఆయుధాలతో చొరబడి.. రూ.30కోట్ల విలువైన నగలను ఎత్తుకెళ్లారు. హోటల్‌లో ఆభరణాల ప్రదర్శన జరుగుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పారిస్‌లోని ప్లేస్ వెండోమ్‌లో గల ప్రఖ్యాత రిట్జ్ హోటల్‌లోని ఓ గదిలో ఆభరణాల ప్రదర్శన జరుగుతోంది. ప్రపంచ ప్రఖ్యాత నగల తయారీదారులు తమ ఆభరణాలను ప్రదర్శనకు ఉంచారు. బుధవారం సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో ఐదుగురు దుండగులు కత్తులు, గొడ్డళ్లతో ఆ గదిలోకి చొరబడ్డారు. అక్కడి వారిని బెదిరించి ఆభరణాలను బ్యాగులో నింపుకున్నారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు దొంగలను అడ్డుకున్నారు. దుండగుల్లో ముగ్గురిని పట్టుకోగా.. మరో ఇద్దరు నగలతో ఉడాయించారు. దోచుకెళ్లిన నగల విలువ 4 మిలియన్ యూరోల కంటే ఎక్కువే(భారత కరెన్సీలో దాదాపు రూ.30కోట్లకు పైమాటే) అని పోలీసులు తెలిపారు. దోచుకున్న అనంతరం ఇద్దరు దుండగులు హోటల్ వెనుక వైపు నుంచి బైక్‌పై వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. వారు వెళ్తుండగా.. 30వేల యూరోల విలువైన ఆభరణం ఒకటి కిందపడి పోయింది. అటుగా వెళ్తున్న ఓ వ్యక్తి దానిని గుర్తించి పోలీసులకు అప్పగించాడు. దుండగుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కిమ్ తరపున ప్రత్యేక దూతలు



ప్యాంగ్‌యాంగ్ :
దక్షిణ కొరియాలో జరగబోయే వింటర్ ఒలంపిక్స్ ఈసారి హాట్ హాట్‌గా సాగనున్నాయి. దశాబ్దాల తర్వాత ఉత్తర కొరియా ఆటగాళ్లు కూడా ఇందులో పాల్గొనబోతున్నారు. పొరుగు దేశంతో శాంతి చర్చలకు తెరలేపిన నియంతాధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్.. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అయితే వీరితోపాటు ఛీర్‌లీడర్స్‌ను కూడా పంపేందుకు ఉత్తర కొరియా సిద్ధమైంది. ఆర్మీ ఆఫ్ బ్యూటీ పేరుతో 18-20 ఏళ్లలోపు ఉన్న అమ్మాయిలను(300 మంది) అధికారులు ఎంపిక చేశారు. ఈ బృందానికి కిమ్ సతీమణి రి సోల్-జూ ప్రాతినిధ్యం వహించనున్నారు. "ఉత్తర కొరియా అంటే ప్రపంచం దృష్టిలో కరుడుగట్టిన దేశంగా అభిప్రాయం ఉంది. కానీ, ఇక్కడ అందగత్తెలకు లోటు లేదు. అది నిరూపించేందుకే ఈ ప్రయత్నం" అని రి సోల్ ఓ ప్రకటనలో తెలిపారు. 2005 ఇన్‌చియాన్ ఏషియన్ అథ్లెటిక్స్ పోటీల్లో ఆమె ఛీర్ గాళ్‌గా అందరి దృష్టిని ఆకర్షించారు.

కాగా, 2002 బుసన్ ఏషియన్ గేమ్స్ లో ఉత్తర కొరియా తరపున ఛీర్ లీడర్స్ సందడి చేశారు. కొరియన్ వార్ తర్వాత 1953 నుంచి ఇరు దేశాల మధ్య ఎటువంటి సంబంధాలు లేవు. ఈ నెల 9న ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సమావేశం జరగ్గా.. వింటర్ ఒలంపిక్స్ లో పాల్గొనేందుకు ఉత్తర కొరియాకు దక్షిణ కొరియా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొరియా దేశాల మధ్య మైత్రి నెలకొనేందుకు వింటర్ ఒలంపిక్స్ 'మంచి అవకాశం'గా ఉపయోగపడుతుందని ఇరు దేశాల ప్రజలు ఇప్పుడు భావిస్తున్నారు.



ట్రిపుల్ తలాక్‌పై కేంద్రం ఆర్డినెన్స్


రాజ్యసభలో గట్టెక్కని బిల్లు
నేరంగా పరిగణించడాన్ని వ్యతిరేకిస్తున్న కొన్ని పార్టీలు, వర్గాలు

ముస్లిం మహిళల హక్కులను కాలరాస్తున్న ట్రిపుల్ తలాక్ (మూడు సార్లు తలాక్ చెప్పగానే విడాకులు జారీ అయినట్లు) ఆచారాన్ని నేరంగా పరిగణిస్తూ కేంద్రం ఓ ఆర్డినెన్స్ జారీకి ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపినప్పటికీ రాజ్యసభలో మెజారిటీ లేకపోవడంతో మోదీ సర్కారు ప్రతిపక్షాల డిమాండ్ మేరకు ఆ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపేందుకు అంగీకరించిన విషయం తెలిసిందే.

ఆర్డినెన్స్ తీసుకురావడం లేదా బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని నిర్వహించడం ద్వారా బిల్లును ఆమోదింపజేసుకోవడం అన్నసను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ట్రిపుల్ తలాక్ బిల్లుపై ప్రతిపక్షాలతోపాటు ఎన్డీయేలో భాగమైన టీడీపీకి సైతం కొన్ని అభ్యంతరాలున్నాయి. ముస్లింలలోనే కొందరు మహిళా గ్రూపులు, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సైతం ట్రిపుల్ తలాక్ ను నేరంగా పరిగణించడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ట్రిపుల్ తలాక్ ను చెల్లుబాటు కాదనే వరకే పరిమితం చేయాలన్న డిమాండ్ ఉంది.

సంగీతకు ఊరట

మియాపూర్ ఫ్యామిలీ కోర్టులో అనుకూలంగా తీర్పు



హైదరాబాద్ :
ఆమరణ దీక్ష వైపుగా ముందుకెళుతున్న సంగీతను తొలి విజయం వరించింది. మియాపూర్ ఫ్యామిలీ కోర్టు సంగీత భర్త శ్రీనివాస్ రెడ్డికి మొట్టికాయలు వేసింది. ఆమెను గౌరవ ప్రదంగా ఇంటికి తీసుకెళ్లాలని చెప్పింది. అదే సమయంలో ప్రతి నెల మెయింటెనెన్స్‌కు రూ.20వేలు చెల్లించాలని ఆదేశించింది. బోడుప్పల్‌కు చెందిన సంగీత తన భర్త శ్రీనివాసరెడ్డి వేధింపులపై గత 54 రోజులుగా పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, గురువారం ఈ కేసు విచారణలో భాగంగా మియాపూర్ ఫ్యామిలీ కోర్టు సంగీతకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. సంగీతకు మెయింటెనెన్స్ ఖర్చులు నెలకు రూ.20 వేలు చెల్లించాలని, అలాగే, ఆమెను గౌరవ ప్రదంగా ఇంట్లోకి భర్త తీసుకెళ్లాలని ఆదేశించింది. అయితే, దీనిపై భర్త శ్రీనివాస్‌రెడ్డి మరోసారి కౌంటర్ దాఖలు చేసే అవకాశం ఉంది. భార్యను బాగానే చూసుకుంటానని, ఆమె తన వద్దే ఉంటుందని అలాంటప్పుడు మెయింటెన్స్ ఖర్చులు ఎందుకు ఇవ్వడం అని ఆ కౌంటర్‌లో పేర్కొనున్నట్లు తెలుస్తోంది. భర్త, అత్తమామలు కొడుతూ, లైంగికంగా వేధిస్తున్నారంటూ సంగీత కేసు పెట్టిన విషయం తెలిసిందే. మొత్తం మూడు కేసులు ఆమె పెట్టారు. ఈ కేసుకు సంబంధించి భర్త, అత్తమామలు కోర్టుకు హాజరు కాగా సంగీత తరుపున ఆమె సోదరుడు కోర్టుకు హాజరయ్యాడు. సంగీత మాత్రం ఇంకా దీక్షలోనే ఉన్నారు.

నాణేలు తయారు ఆగిపోయింది



ముంబయి:
రూపాయి, రెండు రూపాయలు, ఐదు, పది.. ఇలా చలామణిలో ఉన్న నాణేల తయారీని నిలిపివేస్తున్నారట. నాణేలను భద్రపరిచేందుకు బ్యాంకుల్లో సరిపడా స్థలం లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తయారీ సంస్థలు చెబుతున్నాయి. ఈ మేరకు నాణేల తయారీని నిలిపివేస్తున్నట్లు తెలుపుతూ ప్రభుత్వ రంగ సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎస్పీఎంసీఐఎల్) ఓ నోటీసు జారీ చేసింది.

దేశవ్యాప్తంగా కోల్కతా, ముంబయి, నోయిడా, హైదరాబాద్ నగరాల్లో ఈ తయారీ కేంద్రాలు(మింట్లు) ఉన్నాయి. ఇవి ఎస్పీఎంసీఐఎల్ ఆధ్వర్యంలో నడుస్తాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మింట్ల నుంచి ఈ నాణేలను తీసుకుని ఆయా బ్యాంకుల్లో భద్రపరుస్తుంది. అక్కడి నుంచి చలామణిలోకి తెస్తుంది. అయితే గత కొంతకాలంగా బ్యాంకుల్లో వీటిని భద్రపరిచేందుకు ఆర్బీఐ, బ్యాంకుల్లో సరిపడా స్థలం ఉండట్లేదని ఆర్బీఐ వర్గాలు పేర్కొంటున్నాయి.

2016 నవంబర్లో రూ.500, రూ.1000 నోట్లను రద్దుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత భారీగా పాతనోట్లు బ్యాంకుల్లోకి చేరాయి. దీంతో బ్యాంకు వాల్టులన్నీ పాత నోట్లతో నిండిపోయాయి. దీంతో నాణేలు దాచేందుకు స్థలం లేకపోయింది.

అయితే ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆర్బీఐ ప్రయత్నిస్తోందని సదరు వర్గాలు చెబుతున్నాయి. నాణేల సరఫరా, వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్ష జరిపి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపాయి. ఈ ఏడాది జనవరి 8 వరకు ప్రభుత్వ మింట్లలో 2,528 మిలియన్ల నాణేలు ఉండిపోయాయి.


బండ్ల గణేష్‌పై అట్రాసిటీ కేసు నమోదు



హైదరాబాద్:
ఇటీవల వరుస వివాదాలతో హల్‌చల్ చేస్తున్న టాలీవుడ్ నటుడు, నిర్మాత బండ్లగణేష్, అతని సోదరుడు శివబాబులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన డాక్టర్ దిలీప్ చంద్రకు భూమిని కొనుగోలు చేసేందుకు బండ్ల గణేష్ గతంలో ఒప్పందం చేసుకున్నారు. ఫరూఖ్ నగర్ మండలం, బూర్గుల శివారులో ఉన్న ఈ పౌల్ట్రీ ఫామ్‌లను ఒప్పందం ప్రకారం బ్యాంకు రుణాలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

అయితే బ్యాంక్ ఇచ్చిన గడువులోగా రుణాలను గణేష్ తిరిగి చెల్లించకపోవటంతో ఆ పౌల్ట్రీ ఫామ్‌లతో పాటు దిలీప్ చంద్రకు చెందిన ఇంటిని కూడా బ్యాంకు అధికారులు సీజ్ చేసి, వారి ద్వారానే ఆ ఆస్తులను సీజ్ చేశారు. తరువాత తమకు రావాల్సిన డబ్బుల కోసం దిలీప్ చంద్ర, ఆయన భార్య, కౌన్సిలర్ కృష్ణవేణితో కలిసి గణేష్ పౌల్ట్రీ ఫామ్ ఆఫీసుకు వెళ్లారు. ఆసమయంలో గణేష్, అతని సోదరుడు శివబాబు కులం పేరుతో తమను దూషించారంటు కౌన్సిలర్ కృష్ణవేణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారిరువురిపై అట్రాసిటీ కేసు నమోదైంది.

ఇది నాకు కొత్త ఆరంభం



ఢిల్లీ:
త్వరలో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లే భారత మహిళల క్రికెట్ జట్టులో చోటు సంపాదించిన 20 ఏళ్ల తానియా భాటియా.. ఈ అవకాశం కోసం ఎప్పట్నుంచో ఆశగా ఎదురుచూస్తున్నానని, ఇది తనకు కొత్త ఆరంభమని తెలిపింది.

భారత జట్టులో చోటు దక్కించుకున్న అనంతరం తానియా మాట్లాడుతూ.. 'ఇది నాకు కొత్త ఆరంభం. ఎప్పట్నుంచో భారత జట్టులో చోటు కోసం ఎదురుచూస్తున్నాను. గత ఏడాది ప్రపంచకప్ జట్టుకు మిస్సయ్యాను. ఖాళీ సమయంలో మంచి శిక్షణ పొందాను. భారత జట్టులో సుష్మా మనకు ప్రధాన వికెట్ కీపర్. సఫారీ పర్యటనకు ఆమె కూడా ఎంపికైంది. ఏదైనా మ్యాచ్‌కి సుష్మా స్థానంలో నాకు అవకాశం కల్పిస్తే తప్పకుండా మంచి ప్రదర్శన చేస్తాను. దక్షిణాఫ్రికాలో బౌన్సీ పిచ్‌లపై ఆడాలి.. ఆ పరిస్థితులకు అనుగుణంగా ప్రాక్టీస్ చేయాలి' అని చెబుతోంది భాటియా. ఏడేళ్ల వయసు నుంచి క్రికెట్ ఆడటం మొదలుపెట్టిన తానియా.. యువరాజ్ సింగ్ తండ్రి, మాజీ క్రికెటర్ యోగ్‌రాజ్ సింగ్ వద్ద శిక్షణ పొందింది. 13 ఏళ్ల వయసులోనే ఆమె పంజాబ్ జట్టుకు ఎంపికై చరిత్ర సృష్టించింది. తానియా తండ్రి సంజయ్ భాటియా సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఉద్యోగి. సంజయ్ కూడా క్రికెట్ ఆడేవాడు. తానియా భారత జట్టుకు ఎంపికవ్వడంపై సంజయ్ మాట్లాడుతూ..'నేను సాధించలేనిది ఈ రోజు నా కూతురు సాధించింది. చాలా సంతోషంగా ఉంది. ఏడేళ్ల వయసు నుంచి తానియా క్రికెట్ ఆడుతోంది. తానియా క్రికెట్ సాధన కోసం నా భార్య సప్న చాలా కష్టపడింది. మా కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది' అని సంజయ్ వివరించారు. తానియా ప్రస్తుతం ఎమ్‌సీఎమ్ దావ్ మహిళా కళాశాలలో బీఏ రెండో సంవత్సరం చదువుతోంది.

సిగరెట్ ఒక్కటైనా చాలు

61 శాతం మందిని పొగరాయుళ్లుగా మార్చేస్తోంది ఇదే



లండన్:
సిగరెట్ ఒక్కటైనా చేసేచేటు తక్కువేమీకాదని తాజా అధ్యయనంలో తేలింది. సరదాగా ఒకసారి దీన్ని తాగుదామని భావించినవారిలో 61 శాతం మంది పొగరాయుళ్లుగా మారుతున్నారని వెలుగులోకి వచ్చింది. లండన్‌లోని క్వీన్‌మేరీ వర్సిటీ నిపుణులు ఈ పరిశోధన చేపట్టారు. బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లకు చెందిన 2,15,000 మంది సమాచారాన్ని వారు విశ్లేషించారు. 'ఓ వ్యసనానికి బానిస కావడంలో "తొలి సరదా"లు ప్రముఖ పాత్రపోషిస్తాయి. సిగరెట్ విషయంలో ఈ ముప్పు విపరీతంగా ఉంటోంది. ప్రతి ఐదుగురిలో ముగ్గురు ఇలానే పొగకు బానిసలు అవుతున్నారు. దీంతో అసలు సిగరెట్ జోలికి వెళ్లకుండాచూస్తే మంచి ప్రయోజనాలుంటాయి'అని పరిశోధనకు నేతృత్వం వహించిన పీర్ హైజెక్ తెలిపారు. గత 20ఏళ్లలో కొత్తగా పొగరాయుళ్లుగా మారుతున్నవారి సంఖ్య తగ్గడానికి.. ఒక్కసారి కూడా సిగరెట్ జోలికి వెళ్లకపోవడమే ప్రధాన కారణమని వివరించారు.

ట్రంప్‌ను సులువుగా ఓడించగలదు



వాషింగ్టన్:
2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ప్రముఖ అమెరికన్ టెలివిజన్ హోస్ట్ ఓప్రా విన్‌ఫ్రే.. డొనాల్డ్ ట్రంప్‌ను సులువుగా ఓడించగలదని పోల్ చెబుతోంది. అమెరికాకి చెందిన ర్యాస్‌మ్యూసెన్ రిపోర్ట్స్ నిర్వహించిన నివేదికలో.. 48 శాతం మంది అమెరికన్లు ఓప్రాకే ఓటేస్తారని తేలిందట. రిపబ్లికన్ల నుంచి ట్రంప్‌కు ఉన్న మద్దతు కంటే డెమోక్రాట్ల నుంచి ఓప్రాకు ఉన్న మద్దతే ఎక్కువట. ఓప్రాకు మద్దతు తెలుపుతున్న డెమోక్రాట్లు 76 శాతం కాగా.. ట్రంప్‌కు మద్దతు తెలుపుతున్న రిపబ్లికన్లు 66 శాతమే.

ఇటీవల అమెరికాలో జరిగిన 75 గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్‌లో ఓప్రా మాట్లాడుతూ.. 2020లో అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తానని పరోక్షంగా తెలిపారు. దీని గురించి ట్రంప్ స్పందిస్తూ.. 'నేను ఓప్రాను ఓడించగలను. నాకు ఆమె బాగా తెలుసు. ఓప్రా అంటే నాకు గౌరవం. ఆమె 2020 అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయదని నా అభిప్రాయం. అయినా ఓప్రా లాంటి వ్యక్తితో ఎన్నికల్లో పోటీ పడటం చాలా ఫన్నీగా ఉంటుంది.' అని వ్యాఖ్యానించారు.

చిన్న చిత్రాలను ప్రోత్సహించాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
లఘుచిత్రాలను ప్రోత్సహించాలని చిన్న సినిమా లను ఆధరించాలని ఇంటర్ నేషనల్ యూమన్ రైట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్‌చార్జ్ కంచరాణ కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం విశాఖపట్నం, తెన్నే టినగర్ "సాయి సైంతిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షు లు కంచరాణ చిన్నరాజారావు ఆధ్వర్యంలో జరుగుతున్న లఘుచిత్రం "నా ప్రాణమా" రిలీజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంచరాణ కిరణ్‌కుమార్ విచ్చేసి మాట్లాడారు. చట్టంమీద అవగాహన ప్రజాస్వామ్య పరిరక్షణ మీద సంబంధించిన చిత్రాలు తీయాలని కోరారు. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించాలని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్‌ఫ్రెండ్స్ ప్రొడ క్షన్స్ సంస్థకి సాయిసైంతిక ఫౌండేషన్, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం సహకారాలు ఉంటాయ న్నారు. ఈ సందర్భంగా గుడ్ ఫ్రెండ్స్ ప్రొడక్షన్స్ అధినేత నీలంశెట్టి చైతన్యకుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు నీలంశెట్టి చైతన్యకుమార్, ప్రొడ్యూసర్ గుమ్మడి వరలక్ష్మి, కిరణ్‌కుమార్, మ్యూజిక్ డైరెక్టర్ గొల్లమండల మనోజ్‌రాజా, గాయకుడు భాను కిరణ్ కంచరాపు, హీరో పవన్ ప్రహర్షిత్, విశాల్ మోతుకూరి, హీరోయిన్ గౌరీ తదితరులు పాల్గొన్నారు.





ఏ హాల్లో ఏ సినిమా

వీ మ్యాక్స్-1		అజ్ఞాతవాసి
వీ మ్యాక్స్-2		అజ్ఞాతవాసి
వీ మ్యాక్స్-3		అజ్ఞాతవాసి
లీలామహల్	(2562480)	అజ్ఞాతవాసి
శ్రీకన్య	(2720709)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీరామ		2 కంట్రీస్
మెలోడి	(2565994)	హలో
సంగం	(2747150)	అజ్ఞాతవాసి
శరత్	(2747151)	అజ్ఞాతవాసి
జగదాంబ	(2564796)	అజ్ఞాతవాసి
రమాదేవి	(2564796)	మిడిల్ క్లాస్ అబ్బాయి, అజ్ఞాతవాసి
శారద	(2564796)	అజ్ఞాతవాసి
జ్యోతి	(2788788)	2 కంట్రీస్
కిన్నెర	(6525600)	ఒక్క క్షణం
కామేశ్వరి	(6525600)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీకాంతి	(6641030)	ఇది మా ప్రేమకథ
శ్రీ వెంకటేశ్వర	(2565566)	అజ్ఞాతవాసి
వెంకటేశ్వర	(2565566)	అజ్ఞాతవాసి
గోకుల్	(2562482)	అజ్ఞాతవాసి
పరమేశ్వరి	(2558186)	మెంటల్ మదిలో...
ఊర్వశి	(6060999)	హలో
శ్రీలక్ష్మీనరసింహా	(104ఏరియా)	అజ్ఞాతవాసి
శ్రీలక్ష్మీనరసింహా(మిని)	(104ఏరియా)	అజ్ఞాతవాసి
సుకన్య (గోపాలపట్నం)	(2520994)	అజ్ఞాతవాసి
సౌజన్య (గోపాలపట్నం)	(2520994)	అజ్ఞాతవాసి
నరసింహా	(2520974)	నీ ప్రేమ నా ప్రాణం
శ్రీ నరసింహా	(2520974)	2 కంట్రీస్
శంకర		అజ్ఞాతవాసి
సత్యం		ఒక్క క్షణం
మౌర్య		సారథి
దుర్గా (మధురవాడ)	(2529966)	సప్తగిరి ఎల్‌ఎల్‌బి
తాతా	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి
సప్తగిరి	(తగరపువలస)	మిడిల్ క్లాస్ అబ్బాయి
గాజువాక ఏరియా		
కన్య		అజ్ఞాతవాసి
శ్రీకన్య స్క్రీన్	(2517976)	అజ్ఞాతవాసి
శ్రీకన్య హెవెన్		అజ్ఞాతవాసి
మినీ మోహిని		10
మోహిని(70 ఎంఎం)	(2517575)	సప్తగిరి ఎల్‌ఎల్‌బి
మోహిని(35ఎంఎం)	(2517575)	ప్రేమిక
లక్ష్మి	(2517034)	ఒక్క క్షణం
లక్ష్మీకాంత్	(2517034)	ఆక్సిజన్
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం)	(2587445)	2 కంట్రీస్
అరుణ (పెదగంట్యాడ)		ఒక్క క్షణం
లిఖిత (శ్రీహరిపురం)		మిడిల్ క్లాస్ అబ్బాయి
విశేష్		ఒక్క క్షణం
బాలాజీ డ్రైవిన్ (షీలానగర్)		అజ్ఞాతవాసి
బాలాజీ స్క్రీన్ 2		అజ్ఞాతవాసి
బాలాజీ స్క్రీన్ 3		హలో
అనకాపల్లి		
షిర్డిసాయి	(324333)	అజ్ఞాతవాసి
పర్తిసాయి	(324333)	మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీసత్య	(222335)	నెపోలియన్
రాజా		అజ్ఞాతవాసి
సత్యనారాయణ		అజ్ఞాతవాసి
సత్యనారాయణ స్క్రీన్ 2		అజ్ఞాతవాసి
వెంకటేశ్వర (రామకృష్ణ)		అజ్ఞాతవాసి
రామచంద్ర		అజ్ఞాతవాసి

సంచలన వార్తా పత్రిక
లీడర్
8
విశాఖపట్నం శుక్రవారం 12-1-2018

యార్లగడ్డకు 'హార్వర్డ్' ఆహ్వానం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రముఖ సాహితీ వేత్త, కేంద్ర సాహిత్య ఎకాడమీ అవార్డు గ్రహీత, సెంట్రల్ హింది కమిటి సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ప్రతిష్ఠాత్మక అమెరికన్ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగే సదస్సులో ప్రసంగించేందుకు ఆహ్వానం లభించింది. ఈ మేరకు బోస్టన్‌లో ఫిబ్రవరి 10, 11 తేదీల్లో జరిగే సదస్సులో ప్రసంగించవలసిందిగా హార్వర్డ్ లోని భారతీయ విద్యార్థులు ఆయన్ను ఆహ్వానించారు.

భారత్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే విధంగా భారతీయ కళలు, సాహిత్యం అంశాల్లో పరిశోధనలు చేస్తున్న విద్యార్థులను, అధ్యాపకులను ఉద్దేశించి లక్ష్మీప్రసాద్ ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో సుమారు వెయ్యి మంది భారతీయ విద్యార్థులు పాల్గొంటారు. ఈ సదస్సులో ప్రభుత్వ ఉద్యోగులు, లాయర్లు, వ్యాపార వేత్తలు, కళాకారులు, క్రీడాకారులు, విద్యార్థులు, వంటి వివిధ రంగాలకు చెందిన వారు పాల్గొంటారు. ప్రపంచానికి దిశానిర్దేశం దిశగా భారత దేశానికి గల అవకాశాలు, ఎదుర్కొనే సమస్యలు, పరిష్కారాలు మొదలైన అంశాలపై సదస్సులో చర్చ జరగనుంది.

'గేయ కవితాప్రస్థానం' ఆవిర్భావం

సీతంపేట, న్యూస్‌లీడర్ : ఉత్తరాంధ్రలో గేయ సాహిత్యప్రాధాన్యమిస్తూ కొత్త సాహిత్య వేదిక 'గేయకవితా ప్రస్థానం ఆవిర్భవించింది. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో బుధవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో 'గేయకవితా ప్రస్థానం లోగో ఆవిష్కృతమైంది. ఈ సందర్భంగా జరిగిన సభలో సాహితీ ప్రముఖులు పాల్గొని కొత్త వేదికను స్వాగతించారు. గేయ సాహిత్యం క్రమంగా మసకబారుతున్న ప్రస్తుత కాలంలో ఈ నూతన వేదిన ప్రారంభం అభినందనీయమనీ రైటర్స్ అకాడమీ వ్యవస్థాపకుడు వీవీ రమణమూర్తి అన్నారు. చిన్నాటి గేయాలు ఇప్పుడు లేవని ఈ తరం పిల్లలు గేయాలు ఇప్పుడు నేర్చుకోవడం లేదని చెప్పారు. గేయాలు రాసేవారు పూర్తిగా తగ్గిపోయారని, ఇటువంటి పరిస్థితుల్లో గేయ సాహిత్యానికి పూర్వ వైభవం తెచ్చేందుకు గేయ కవితా ప్రస్థానం ఏర్పాటు కావడం ఆనందదాయక మని తెలిపారు. గేయ కవితా ప్రస్థానం అధ్యక్షుడు సీరపాని మాట్లాడుతూ వెయ్యేళ్ల చరిత్ర ఉన్న పద్య కవిత్వానికి ముందే గేయ కవిత్వం ఉంద న్నారు. జాతి సంపదగా గేయ సాహిత్యాన్ని కాపాడుకోవాలన్నారు. అన్నమాచార్యులు 32 వేల గాయాలు రాసిన మహనీయుడు కొనియాడాడు. ప్రముఖ రచయిత ఎల్. ఆర్. స్వామి మలయాళ జానపద గీతాలను వివరించి, కేరళ సంస్కృతిలో ఇప్పటికీ కవిత్వం గేయ పద్ధతిలో రాస్తానని తెలిపారు, తెలుగు హిందీ సాహిత్యంలో గేయ రచనలు ఎలా సుప్రసిద్ధమో రచయిత్రి జగద్ధాత్రి వివరించారు. రచయిత రామతీర్థ మాట్లాడుతూ గరిమెళ్ళ, వంగపండు వంటి ప్రజా గాయకులు గేయాలు గానం చేసే ఉన్నత సాంస్కృతిక సాంప్రదాయం ఉత్తరాంధ్రకు ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజా స్పందన అధ్యక్షుడు సీఎస్ రావు గాయకుడు దేవిశ్రీ సాహితీ వేత్తలు పాల్గొన్నారు.



గేయ కవితా ప్రస్థానం లోగోను ఆవిష్కరిస్తున్న రైటర్స్ అకాడమీ వ్యవస్థాపకుడు రమణమూర్తి తదితర ప్రముఖులు

పచ్చని పూలతోట మధ్యలో
మోదకొండమ్మ అమ్మవారి ఆలయం

మాడుగుల, న్యూస్‌లీడర్ : మాడుగుల మోదకొండమ్మ ఆలయంలోకి అడుగుపెట్టగానే అందమైన పూలమొక్కలు దర్శనమిస్తాయి. ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, కమిటీ సభ్యుల సహకారంతో ఆలయంలో పూలమొక్కలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. కడియం లంక నుంచి సుమారు రెండు వందల రకాల పూలమొక్కలు తీసుకొచ్చి ఆలయం వద్ద, చుట్టు ప్రక్కల అందమైన మొక్కలు నాటారు. ప్రత్యేకంగా తోటమాలిని ఏర్పాటు చేశారు. ఆలయం చుట్టూ అందమైన పూలమొక్కలు, ఆలయం ప్రక్కన పాండవుల చెరువులు, చెరువు నిండా నీరు, దాని ప్రక్కన పార్ధసారధి ఆలయం కొండలు ఉండడంతో ఆలయానికి వచ్చే భక్తులకు ఈ దృశ్యం కనువిందు చేస్తుంది. దర్శనానికి వచ్చే భక్తులు ఆలయ కమిటీ చేస్తున్న అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.


పూలమొక్కలతో నిండిన ఆలయం

సినిమాగా రానున్న మోదమ్మ చరిత్ర

మాడుగుల, న్యూస్‌లీడర్ : మాడుగుల మోదకొండమ్మ, పాడేరు మోదకొండమ్మ అమ్మవారి ఆలయ జీవిత చరిత్రతో సినిమా తీయడానికి నర్సీపట్నానికి చెందిన కొంతమంది కోటి రూపాయల బడ్జెట్‌తో సినిమా నిర్మించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. మోదకొండమ్మ అమ్మవారి పాత్రలో ప్రముఖ సినినటి రమ్య కృష్ణ నటించే అవకాశం ఉందని వారు తెలిపారు. ఇప్పటికే మాడుగులకు చెందిన పుట్టా నానాజీ స్వయంగా నిర్మించి నటించిన మాధురి సీరియల్‌లో 108 ఎపిసోడ్స్‌లో మోదకొండమ్మ అమ్మవారిని చూపించి భక్తులను ఆకట్టుకున్నారు. తరువాత మాజీ శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ నటించిన దుర్గి సినిమాలో అమ్మవారిని చూపించారు. ప్రస్తుతం మోదకొండమ్మ జీవిత చరిత్రలో మాడుగులకు చెందిన పుట్ట నానాజీ నటిస్తున్నారు. దాని కారణంగా రానున్న కాలంలో అమ్మవారి ఆలయం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



ఒక ఇంటిదైన అందాలరాక్షసి



హను రాఘవపూడి డెబ్యు మూవీ అందాల రాక్షసితో పరిచయమైన లావణ్య త్రిపాటి హైదరాబాద్ లో తన సొంతింటి కలను నెరవేర్చుకుంది. షూటింగ్ కోసం హైదరాబాద్ లో ఉన్నప్పుడల్లా ఒక ఫైవ్ స్టార్ హోటల్ రూంలో ఉండటం అలవాటు చెసుకున్న లావణ్య తనకు అవకాశాలు - ఫ్యూచర్ ఇక్కడే అని ఫిక్స్ అయిపోవడంతో స్వంతంగా తనకూ ఒక ఇల్లు ఉండాలి అనే కోరికను ఇటీవలే తీర్చేసుకుంది. మంచి పాష్ ఏరియాలో కావలసిన వసతులు ఉన్న ఒక చక్కని ఇంటిని గత కొన్ని నెలలుగా వెతుకుతున్న లావణ్య అన్ని రకాలుగా సౌకర్యంగా ఉంటున్న ఫ్లాట్ నే ఎంచుకున్నట్టు తెలిసింది. హోటల్ లో ఉండటం ఇబ్బందిగా ఫీల్ అవుతూ వచ్చిన లావణ్య ఇప్పుడు తనకే ఒక ఇల్లు ఉండటం పట్ల ఫుల్ హ్యాపీ గా ఉందట. సంక్రాంతికి గృహప్రవేశం చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న లావణ్య ఇండస్ట్రీలో తనకు బాగా దగ్గరైన వాళ్ళను - సన్నిహితులను కొందరినే దీనికి ఇన్ వైట్ చేయబోతోంది.

లాస్ట్ ఇయర్ లావణ్య కు టైం అంతగా కలిసి రాలేదు. గ్లామర్ విషయంలో కొంచెం డోస్ పెంచి చేసిన ఉన్నది ఒకటే జిందగీ ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో కొంత నిరాశ చెందినా లావణ్య కోసం కొన్ని ప్రాజెక్ట్స్ పెండింగ్ లో ఉన్నాయి. వివి వినాయక్-సాయి ధరం తేజ్ కాంబో సినిమా ఇంటెలిజెంట్ మీద చాలా హోప్స్ పెట్టుకుంది లావణ్య. తమిళ్ లో 100% లవ్ రీమేక్ లో మొదట చేస్తాను అని చెప్పి డ్రాప్ అయ్యి తమను నష్టం కలిగించింది అని ఆ సినిమా ప్రొడ్యూసర్స్ లావణ్య మీద ఫిర్యాదు చేసారని చాలా వార్తలు వచ్చాయి. అది శాలిని పాండే ఎకౌంటులోకి వెళ్లిపోయింది. ఇలా అనుకోకుండా ఒకటి రెండు అవకాశాలు చేజారడంతో కొత్త ఇల్లు తనకు కలిసి వచ్చి చేస్తున్న సినిమాల సక్సెస్ తో పాటు అవకాశాలు కూడా ఇస్తుంది అని నమ్ముతోంది లావణ్య.

కండీషన్స్ పెడుతున్న నయన



సినిమాలో మాస్ ఆడియోన్స్ యాక్షన్ సీన్స్ ని ఎంతగా ఇష్టపడతారో అలాగే హీరో హీరోయిన్ మధ్య రొమాంటిక్ సీన్లను కూడా అదే స్థాయిలో ఇష్టపడతారు. ముఖ్యంగా అభిమానులు అనే వర్గం వారు చాలా బాగా ఎంజాయ్ చేస్తారు. ఒకసారి హీరో హీరోయిన్ జోడి సక్సెస్ కొడితే నెక్స్ట్ సినిమాపై భారీ అంచనాలు ఉంటాయి. ఇప్పుడు అదే స్థాయిలో బాలకృష్ణ నయనతార నటించిన జై సింహా సినిమాపై కూడా ఉన్నాయి. కోలీవుడ్ సీనియర్ డైరెక్టర్ కెఎస్.రవికుమార్ డైరెక్షన్ లో బాలయ్య 102వ సినిమా జై సింహ సినిమాపై ప్రస్తుతం అభిమానుల్లో అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. నయనతార - బాలయ్య జోడి సినిమాలో మేజర్ ప్లస్ పాయింట్. కానీ ఈ సినిమాలో వారిద్దరి మధ్య అంత గట్టిగా రొమాన్స్ సీన్స్ ఏమి ఉండవని తెలుస్తోంది. కెమిస్ట్రీ కూడా పెద్దగా కనెక్ట్ అవ్వలేదు అని టాక్. ఇంతకుముందు వీరి కలయికలో వచ్చిన సింహా - శ్రీరామ రాజ్యం సినిమాలు ఎంతగా హిట్ అయ్యాయో అందరికి తెలిసిందే. రెండు సినిమాల్లో ఇద్దరి జోడి అందరిని ఆకట్టుకుంది. కానీ నయనతార సినిమాకు సైన్ చేసేముందు హీరోతో ఇంటిమేట్ సన్నివేశాలను చేయనని కండిషన్స్ పెట్టిందట. అలాగే తెలుగు స్టైల్ లో ఉండే డ్యాన్సు స్టెప్పులను కూడా ఆమె చేయలేనని ముందే దర్శకుడితో తన డిమాండ్స్ ని చెప్పిందట. దీంతో అభిమానులు కొద్దిగా నిరాశ చెందే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక సినిమా శుక్రవారం రిలీజ్ కాబోతోంది. మరి మూడవసారి ఈ కాంబో హిట్ అందుకుంటుందో లేదో చూడాలి.

హాట్‌హాట్‌గా శాన్వీ అందాలు



సౌత్ లో కొంత మంది హీరోయిన్స్ ని చూస్తే హాలీవుడ్ భామలకు ఏ మాత్రం తీసిపోరు అనిపిస్తుంది. వారి సొగసులను చూపించే విధానంలో కొత్త కొత్తగా ప్రయోగాలు చేయడం అందరిని ఆకట్టుకుంటుంది. మొన్నటి వరకు ఫొటో షూట్స్ అంటే కేవలం సినిమా ఛాన్సుల కోసం చేసేవారు. కానీ ఇప్పుడు మ్యాగైజిన్ ల కోసం ఎక్కువగా ఇస్తున్నారు. అంతే కాకుండా అభిమానులను ఆకట్టుకునే విధంగా కూడా సోషల్ మీడియాలో అందంగా కనిపిస్తూ షాక్ ఇస్తున్నారు. అదే తరహాలో లవ్లీ హీరోయిన్ శాన్వి కూడా ఘాటైన అందాలతో ఈ మధ్య సోషల్ మీడియాలో తెగ హల్ చల్ చేస్తోంది. అమ్మడు తెలుగులో నటించింది కొన్ని సినిమాల్లోనే అయినా చాలా వరకు తన అందంతోనే ఎక్కువగా ఆకర్షించింది. రిజల్ట్ తో సంబంధం లేకుండా కుర్రకారు మనసును దోచుకుంది. అయితే మొన్నటి వరకు ఈ బ్యూటీ కొంచెం లిమిట్ లోనే ఫొటో షూట్స్ లో కనిపించేది. కానీ రీసెంట్ గా ఇచ్చిన స్టిల్స్ లో గ్లామర్ గీత ను దాటేసింది అనిపిస్తోంది. లో దుస్తులతో తన అందాలను కెమెరా ముందు ఉంచడం ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. శాన్వి చీరలో కనిపించినా గ్లామర్ డ్రెస్సుల్లో కనిపించినా తన రేంజ్ వరకు బాగానే ఉండేది. కానీ ఇప్పుడు ఇచ్చిన స్టిల్స్ ని చూస్తుంటే.. శాన్వి చాలా మారిపోయింది అని నెటిజన్స్ ఎవరికీ నచ్చినట్టు వారు కామెంట్స్ చేస్తున్నారు. లేలేత సోయగాలను ఎంత చూసినా తనివి తీరడం లేదనీ అంటున్నారు. ఇక ప్రస్తుతం శాన్వి కన్నడలో రెండు సినిమాలను చేస్తోంది.

సూర్య గెలవాల్సిందే



మహా సంగ్రామాన్ని తలపిస్తున్న సంక్రాంతి సినిమా పోరులో తెలుగు స్ట్రెయిట్ సినిమాలు మూడు ఉండగా వాటికి ధీటుగా ఈ సారి ఒక తమిళ డబ్బింగ్ సినిమా కూడా రంగంలో ఉంది. అదే సూర్య నటించిన గ్యాంగ్. ఈ టైంలో వేరే నిర్మాత అయితే ఇంత రిస్క్ చేసేవాడు కాదేమో కాని దీన్ని విడుదల చేస్తోంది యువి లాంటి ప్రతిష్టాత్మక బ్యానర్ కాబట్టి హైప్ స్లోగా వస్తోంది. పవన్ కళ్యాణ్ అజ్ఞాతవాసి నిన్న విడుదలై డివైడ్ టాక్ తో రన్ అవుతుండగా రేపు వస్తున్న జైసింహాతో సూర్య నేరుగా తలపడాలి. ఇమేజ్ - మార్కెట్ - మాస్ ఫాలోయింగ్ విషయంలో బాలయ్య ఒక అడుగు ముందు ఉన్నట్టు అనిపిస్తున్నా సూర్యకున్న ఫ్యాన్స్ తెలుగులో కూడా తక్కువేమీ లేరు. ఆ నమ్మకంతోనే యువి సంస్థ పోటీకి భయపడకుండా రిలీజ్ కు సిద్ధం అయ్యింది. నిజానికి గ్యాంగ్ కి ఇంత మించిన సమయం కాని ఆప్షన్ కాని లేదు. తమిళ్ లో మాత్రమే విడుదల చేసి తెలుగులో వాయిదా వేస్తే ఎలాగూ తమిళ్ రిపోర్ట్స్ తెలిసిపోతాయి కాబట్టి పోస్ట్ పోన్ చేస్తే ఓపెనింగ్స్ మీద అది ప్రభావం చూపించే అవకాశం ఉంది.



Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్ అనకాపల్లి
విశాఖపట్నం
శుక్రవారం 12-1-2018

పశువుల దాణా బేసిన్ల పంపిణీ

మాడుగుల, న్యూస్‌లీడర్: విశాఖ డెయిరీ రైతుల సంక్షేమానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నదని పాల సంఘం అధ్యక్షుడు బొడ్డేడ గంగాధరరావు అన్నారు. గురువారం ఉదయం పాల సంఘం భవనం వద్ద పాల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో 304మంది సభ్య రైతులకు పశువులకు దాణా వేయడానికి సిల్వర్ బేసిన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం కార్యదర్శి గండి జోగినాయుడు సిబ్బంది పాల్గొన్నారు.



జన్మభూమి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు: జేడీ



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతంచేసిన నాయకులకు, సిబ్బందికి ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభాని తెలియజేశారు. జీవీఎంసీ పరిధిలో విలీనగ్రామాలతో 9 రోజులు జరిగిన జన్మభూమి సభల్లో 1210 అర్జీలు వచ్చాయన్నారు. వీటిలో ఇళ్లకోసం 488, పింఛన్లకోసం 205, రేషన్‌కార్డులకోసం 327, మిగిలిన 190 ఉన్నాయన్నారు. వీటిలో బడ్జెట్‌తో సంబంధంలేని ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుమేరకు ఈ రోజు నుంచే ఆ కార్యక్రమాన్ని చేపట్టి సుమారుగా 50 వినతులను పరిష్కరించడం జరిగిందని సుభాని అన్నారు.

జన్మభూమిపై ప్రజలకు అపార విశ్వాసం: ఎమ్మెల్యే పంచకర్ల

మునగపాక, న్యూస్‌లీడర్: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అంటే ప్రజలందరికీ ఎంతో ఇష్టమని, జన్మభూమిలో పెట్టుకున్న ప్రతీ సమస్య ఖచ్చితంగా పరిష్కారం అవుతుందనే నమ్మకం అందరిలో ఉంటుందని అందుకు జన్మభూమి కార్యక్రమం అంటే ప్రజలందరికీ ఇష్టమని ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మండలంలోని మునగపాక సచివాలయ కళాప్రాంగణంవద్ద గురువారం జన్మభూమి ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా వివిధ రకాల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీపీ ఆడారి మంజు, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఎంపీడీవో డి.శాంతలక్ష్మి, తహసీల్దార్ జి.రాంబాబు, టీడీపీ మండల అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు, అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ టెక్కలి రమణబాబు, టీడీపీ నాయకులు దాడి ముసిలినాయుడు, బి.గణేష్, కాంగ్రెస్ జగ్గారావు, మొల్లేటి సత్యనారాయణ, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. సమస్యలు తెలుసుకోనే దుకే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో బీవీ రమణ అన్నారు.

కశింకోటలో.. మండలంలోని చెరుకుపల్లిలో జన్మభూమి-మా ఊరు 5వ విడత కార్యక్రమం గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఇక్కడ నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, మండల టీడీపీ అధ్యక్షులు మలసాల రమణరావు, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఆళ్ల అప్పలనర్స, నిమ్మదల త్రినాథరావు, పందలనాయుడు, చదరం సన్యాసినాయుడు, కుక్కలక్ రమణ, పెంటకోల రాము, ఆదారి నర్సింగరావు, వేగి వెంకటరావు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీని అభివృద్ధి చేసేందుకు విజన్ 2020 2018కే ఏపీని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్‌పిల్లా రమాకుమారి అన్నారు. గురువారం జన్మభూమి కార్యక్రమం ముగింపు సందర్భంగా గురువప్ప కళ్యాణమండపం ఆవరణలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ భారత ప్రధాని మోదీ తలపెట్టిన స్వచ్ఛభారత్‌కార్యక్రమంలో ఏపీ స్వచ్ఛతలో ముందడుగు వేస్తుందని ఇదంతా గ్రామీణ ప్రజల సహకారమే అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో సందీప్, అప్పలరాజు, వైస్ చైర్‌పర్సన్ సాంబ, పట్టణ టీడీపీ కార్యదర్శి పిట్ల శ్రీను, మండల పార్టీ అధ్యక్షుడు కె.చిరంజీవి, జిల్లా బీసీ కార్యదర్శి మళ్ల కొండబాబు, నోడల్ అధికారి రామకృష్ణ, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

తుమ్మపాలలో.. నవ్యాంధ్రప్రదేశ్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని స్ఫూర్తి దాయకంగా తీసుకొని దేశంలో మిగతా రాష్ట్రాలవారు ప్రారంభించనవిధంగా రాష్ట్రమంతటా నిర్వహించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మండలంలోని తుమ్మపాలలో గురువారం జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోఉన్న సమస్యలను ప్రతీ ఒక్కరూ అర్జీల రూపంలో అధికారులకు సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కరణం కృష్ణ, కొట్నీ నరోజిని, ఎంపీటీసీలు సలాది చంద్రావతి, ఉడతా పద్మ, ఈవోపీఆర్‌డీ అప్పలరాజు, డీటీ శ్రీరామమూర్తి, అధికారులు పాల్గొన్నారు.



తుమ్మపాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా



కార్యక్రమంలో మాట్లాడుతున్న కమీషనర్ సత్యనారాయణ

చోడవరంలో.. ఈ నెల 2 నుంచి నిర్వహించిన జన్మభూమి -మా ఊరు కార్యక్రమాలు గురువారం ఉత్సాహంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా చోడవరం పోలీసు గ్రౌండ్, దుద్దుపాలెం గ్రామం ఆఖరిరోజు జన్మభూమి - మా ఊరు 2018 కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులతో నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో తహశీల్దార్ రవి, పలువురు మండల అధికారులు, చోడవరం సమావేశంలో ఎంపీపీ గూనూరు కొండతల్లి, జెడ్పీటీసీ కనిశెట్టి మత్స్యరాజు, ఎంపీడీవో జీవీ చిట్టిరాజు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



మునగపాకలో జన్మభూమి ప్రతిజ్ఞచేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల తదితరులు

అచ్యుతాపురంలో.. అచ్యుతాపురం మండల కేంద్రంలో ఆనందంగా గురువారం జన్మభూమి -మా ఊరు కార్యక్రమం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ హాజరుకాగా ఈ పదిరోజులు జన్మభూమి కార్యక్రమంలో పలు పరిష్కారాలపై ప్రభుత్వం ప్రజల వద్ద నుండి స్పందన భాగుందని, ప్రజల సమస్యలు పరిష్కరించామని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ జనపరెడ్డి శ్రీను, వైస్ ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, అధికారులు ఎంపీడీవో బలరాముడు, తహశీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కె.కోటపాడులో.. రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలుగా అత్యధిక నిధులతో విశాఖ జిల్లాలో అభివృద్ధి చేస్తున్నని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖామాత్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. జన్మభూమి-మాఊరు చివరిరోజు మండలకేంద్రం మేజరు పంచాయితీ కె.కోటపాడులో జన్మభూమి సభను జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితర్లు పాల్గొన్నారు.

కోటవురట్లలో.. జన్మభూమి మా ఊరు మెగా గ్రాండ్ మేలా మండల కేంద్రంలో అధికారులు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్‌ను, మహిళలు వేసిన ముగ్గులను పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి వరహాలమ్మ సర్పంచ్ గోవింద రావు, మండల టిడిపి అధ్యక్షుడు కాశీనాయుడు తహశీల్దారు ఎం.ఎ. శ్రీనివాస్, ఎంపిడివో బి.కళ్యాణి, సమన్వయ అధికారి వద్ది శ్రీధర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.

వంటసారాకు బెల్లం తరలించకుండా చర్యలు



రైతులతో మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహం

అనకాపల్లి రూరల్, న్యూస్ లీడర్: జిల్లాలో వంట సారాకు బెల్లం తరలివెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ కమిషనర్ పి.లక్ష్మీనర్సింహం అన్నారు. కొప్పాక ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో గురువారం ఎలమంచిలి, మునగపాక మండలాల రైతులతో సమావేశం నిర్వహించారు. దీనిలో ప్రధానంగా షావుకారు విధానం మాకు బాగా నష్టం వాటిల్లుతుందని, ఎక్కడాలేని విధంగా జిల్లాలో ఈ విధానం షావుకారు విధానం జరుగుతుందని కమిషనర్‌కు వివరించారు. దీనిపై రైతుల నష్టాలను తగ్గించేందుకు ఏమి చేస్తుందో బాగుంటుందని కమిషనర్ రైతులను ప్రశ్నించారు. దీనికి రైతులు మట్లాడుతూ సుగర్‌కు బదులు రసాయనాలు కలపని బెల్లంకు ఒక రేటు నిర్ణయించి మార్కెట్‌ద్వారాగానీ, మండలాల నుంచి నేరుగా సేకరిస్తే బాగుంటుందన్నారు. అలాగే రైతులకు ప్రోత్సాహంగా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినట్లుగా ఒక్కొక్కరికి ప్రోత్సహించిండ 4వేలు ఇవ్వాలన్నారు. నల్లబెల్లం ఈ ఏడాది కొనుగోలుచేయాలని కోరారు. ఆన్‌లైన్ విధానం మార్కెట్‌లో అమలు కావడంలేదు దీనివల్లకూడా రైతులు నష్టపోతున్నారన్నారు. అనంతరం లక్ష్మీనర్సింహం మాట్లాడుతూ బెల్లం రైతులు మీకు సౌకర్యంగా, ఎక్కడ మంచి లాభాలు వస్తే అమ్ముకోవచ్చన్నారు. అలాగే మద్యం కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే సీఎం ఆదేశాల మేరకు బెల్టుషాపులు నిర్వహణ ఎక్కడా జరిగిన అధికారులపై చర్యలు తప్పవన్నారు. ప్రస్తుతం ఎక్సైజ్‌శాఖలో సిబ్బంది కొరతలేదన్నారు. అలాగే ఎక్సైజ్‌శాఖ సొంత భవనాల నిర్మాణానికి 200 కోట్ల ప్రతిపాదనలు పంపాం, ప్రతిపాదనలు వచ్చిన తరువాత భవనాల నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కర్రి అప్పన్న, పిల్లా మహాలక్ష్మినాయుడు, టెక్కలి కొండలరావు, డిప్యూటీ కమిషనర్ సీహెచ్ గోపాలకృష్ణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏసీ ఎస్‌వీవీఎన్ బాబ్జీరావు, సూపరింటెండెంట్ ఎస్.సుభేష్, మార్కెట్ కమిటీ సెక్రటరీ రవికుమార్, సీఐ రవికుమార్ పాల్గొన్నారు. జిల్లాలో పలుచోట్ల బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని సోహం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కె.రవికుమార్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. బెల్టుషాపులను నియంత్రించాలని వినతిపత్రంలో కోరారు.

25న జరిగే రచ్చబండను విజయవంతం చేయాలి



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఈ నెల 25 నుంచి జరగనున్న రచ్చబండ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని వైసీపీ అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం పూడిమడకరోడ్డులోగల వైసీపీ పార్టీ కార్యాలయంలో అనకాపల్లి మండల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ రచ్చబండద్వారా గ్రామాల్లో ప్రజలందరినీ కలిసి వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఇప్పటికి 4 విడతల జన్మభూమి సభలు నిర్వహించారని ఇప్పుడు జరుగుతున్న 5వ జన్మభూమిలో టీడీపీ నాయకులు వెళితే గతంలో ఇచ్చిన అర్జీల సంగతి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారని వాటికి సమాధానం చెప్పుకోలేని పరిస్థితిలో టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యే ఉన్నారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు మందపాటి జానకీరామరాజు, భీశెట్టి జగన్, నారపిన్ని చంద్రశేఖర్, గొల్లవిల్లి శ్రీనివాసరావు, ఆళ్ల నాగేశ్వరరావు, అదారి సూరిఅప్పారావు పాల్గొన్నారు.

బిచ్చగాడు మృతి



కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోట మండలం ఎన్జీపాలెం జాతీయ రహదారిపై బిచ్చగాడిని గురువారం తెల్లవారు నాలుగు గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని పరారైంది. బిచ్చగాడు అక్కడికక్కడే మృతి చెందడంతో స్థానికుల అందించిన సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని అనకాపల్లి వందల పడకల ఆసుపత్రికి తరలించారు. కేసు ఎస్ఐ మధుసూదనరావు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



సంక్రాంతి సంబరాల్లో బాలలు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: సంక్రాంతి సంబరాల ఉత్సవాల్లో భాగంగా పాఠశాలల్లో సాంప్రదాయకంగా విద్యార్థులతో జరుపుకున్న సంక్రాంతి సంబరాల్లో బాలల్లో సాంప్రదాయం ఉట్టిపడింది. ఈ సందర్భంగా ఎలమంచిలి పట్టణంలో శ్రీగౌరీ పబ్లిక్ స్కూలు, సెయింట్ జాన్స్, విజ్ఞాన భారతి శ్రీవేంకటేశ్వర, మదర్ సాయి ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులు సంక్రాంతి సంబరాలు ఉట్టిపడేలా వేషధారణలతో చూపరులను మంత్రి ముగ్గులను చేసింది. పాఠశాల ఆవరణలో రంగురంగుల రంగవల్లికలు, గొబ్బెమ్మలు, హరిదాసు సంకీర్తనలు, గంగిరెద్దుల వారి సన్నాయి, బుడబుక్కలవారు సందడితో పాఠశాలలు మారుమ్రోగాయి. ఆడ పిల్లలు లంగా వోణీతో తెలుగుదనాన్ని మెరిపించే విధంగా ఆకర్షించారు. పాఠశాల ఆవరణలోనే భోగి మంటలు, చక్కెర పొంగలి తయారు చేసి అందరూ ప్రసాదంగా స్వీకరించారు.

సంతలో సంక్రాంతి శోభ


పట్టణంలోని ప్రతీ గురువారం జరిగే వారపు సంతలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. సంక్రాంతి పండగ రెండు రోజులే ఉండడంతో పండగకు అవసరమైన దినుసులు కొనుగోలు చేయడానికి పరిసర ప్రాంత ప్రజలంతా గురువారం సంతపైనే దృష్టిసారించడంతో సంత కొనుగోలుదారులతో కిక్కిరిసింది. పండగ సందర్భంగా సంతలో కోడి ధరలు కొండెక్కాయి. సంక్రాంతి పండగలో మూడవ రోజు కనుమ పండగకు అందరూ నాటుకోడి కొనుగోలు చేసే సాంప్రదాయం ఉంది. అందరూ నాటుకోడి కోసం ఎగబడడంతో చిన్నకోడి అయినా ఐదు వందల రూపాయలు ధరపైనే పలికింది. వస్త్రాల దుకాణాలైతే జనాలతో కిక్కిరిసాయి. మొత్తం మీద ఎలమంచిలి పట్టణంలో సంక్రాంతి శోభ కనువిందు చేస్తోంది.

అచ్యుతాపురంలో.. అచ్యుతాపురం మండల కేంద్రంలో భవానీ విద్యానికేతన్ స్కూలులో గురువారం సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు సంప్రాదాయ వసతులను ధరించి పల్లె వాతావరణంలో జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారు. వివిధ రంగులతో ముగ్గులను వేసి హరిదాసు అలంకరణ, గంగిరెద్దుల అలంకరణ, కోడిపుంజుల అలంకరణ, పూరి గుడిసె అలంకరణ చేశారు. ఆట పాటలతో తల్లిదండ్రులను, ప్రజలను మెప్పించారు. కార్యక్రమంలో స్కూలు కరస్పాండెంట్ సంతోష్‌కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

12న విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి పట్టణంలో 12వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖకు చెందిన ఏఈ దేముడు తెలిపారు. పట్టణంలో అన్ని ప్రాంతాల్లో కూడా ఈ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులందరూ సహకరించాలని ఆయన కోరారు.

సస్పెండ్ చేసిన డ్రైవర్‌ను విధుల్లోకి తీసుకోవాలి




ఆందోళన చేస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అక్రమంగా సస్పెండ్ చేసిన డ్రైవర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూరు యూనియన్ నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో 150 మంది కార్మికులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా డిపో యూనియన్ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ యాక్సిడెంట్ కేసుల్లో డ్రైవర్ తప్పిదాలు లేప్పటికీ అక్రమంగా కేసులు నమోదు చేయడం కొన్ని కేసుల్లో ప్రత్యక్ష సాక్ష్యాలున్నప్పటికీ పోలీసు ఉన్నతాధికారులకు నివేదించకపోవడం అన్యాయమన్నారు. అక్రమ సస్పెన్షన్‌లను రద్దుచేసే వరకు ఉద్యమం ఆపేదిలేదన్నారు. అక్రమ పనిష్మెంట్లను రద్దు చేయాలన్నారు. డిపో మేనేజర్ ఏకపక్ష నిర్ణయాలు విడనాడాలని కార్మికులు నినాదాలు చేశారు.

పండక్కి వెళుతున్నారా.. సమాచారం ఇవ్వండి

ఎస్ఐ ప్రభాకరరెడ్డి



సబ్బవరం, న్యూస్‌లీడర్: సంక్రాంతి సెలవులకు గ్రామస్తులు పైగ్రామాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు తెలియపరచాలని ఎస్ఐ ఎస్.ప్రభాకరరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం పండగ సెలవుల్లో పై ఊర్లకు వెళ్లేవారు పోలీసు స్టేషన్‌కు సమాచారం తెలియపరిస్తే వారి ఇంటి వద్ద సీసీ కెమేరాలను అమర్చడం జరుగుతుందని, ఆ ఇంటిని మోనటర్ చేస్తామన్నారు. ఇంటి సమీపంలో గాని గ్రామంలో గాని అనుమానం వచ్చిన వ్యక్తులు ఎవరైనా సంచరించినా పోలీసులకు తెలియపరిచాలని, గ్రామాలలో కోడిపందాలు, జూదం వంటి కార్యకలాపాలు నిర్వహించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని సూచించారు.

మంత్రులు, ఎమ్మెల్యేల ఆస్తుల వివరాలు ప్రకటించాలి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వారి ఆస్తుల వివరాలు నిస్వార్థంగా ప్రకటించాలని ఆమ్ ఆద్మీపార్టీ అనకాపల్లి పట్టణ కన్వీనర్ కొణతాల హరనాథ్‌బాబు ఒక ప్రకటనలో కోరారు. జన్మభూమి కార్యక్రమాలలో నిజాయతీపరుడను, నిస్వార్థపరుడనని చెప్పుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిజాయితీ పరులని ఎందుకనడంలేదని ప్రశ్నించారు. దీనిని బట్టిచూస్తే విశాఖపట్నం జిల్లాలో ఎక్కువశాతం మంది నాయకులు సిట్ దర్యాప్తులో భూఆక్రమణల కేసుల్లో ఇరుక్కున్నవారేనని అందుకే తాము నిజాయితీ పరులమని చెప్పుకోలేకపోతున్నారని ఆయన ఆరోపించారు. ఇకపైనైనా తెలుగుదేశంపార్టీ పనితీరుపై ప్రజలకు నిజాలు చెప్పాలని, ప్రజా ప్రయోజనాలు, కార్యక్రమాలలో నిజం మాట్లాడాలని ఆయన కోరారు.

జన్మభూమి రసాభాస

బ్రిడ్జి కోసం నిలదీసిన గ్రామస్తులు

హామీ పత్రం ఇచ్చే వరకు పట్టువదలని వైనం

అరకులోయ, న్యూస్‌లీడర్: విశాఖ జిల్లా దుంబ్రిగుడ మండలం లోని గసభ పంచాయతీలోని లోగిలి గ్రామం వద్ద ఉన్న బ్రిడ్జి నిర్మాణ విషయం జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో పెద్ద ఘర్షణకు దారితీసింది. ఈ బ్రిడ్జి మండలంలోని సాగర, కొల్లాపుట్, గసబ పంచాయతీలకు చెందిన 27 గ్రామాలకు ప్రధాన రహదారే కాక, ఒడిషా రాష్ట్రానికి అరకు, దుంబ్రిగుడ మండలాల నుండి అతి దగ్గరి మార్గం కూడా. ఈ బ్రిడ్జి ని 2013 -14 లో 36 లక్షలతో నిర్మించారు. అయితే 2015లో వచ్చి నా హుదూద్ తుఫానుకు, ఇది కుప్పకూలిపోయింది. ఇంత భారీ బ్రిడ్జికి పది అడుగులు లోతు మాత్రమే పునాది తీయడాన్ని అప్పట్లోనే గ్రామస్తుల ప్రశ్నించగా కాంట్రాక్టర్ వారి మాటలను బేఖాతరు చేశాడు. తీరా ఒక ఏడాదికే ఆ బ్రిడ్జి కూలి పోవడంతో గ్రామస్తులు ఈ విషయమై దర్యాప్తు చేయవలసినదిగా అధికారులకు తెలిసినా ఎవరూ పట్టించుకోలేదు. పైగా మూడేళ్ల క్రితం దీన్ని తిరిగి నిర్మించాలని అధికారులు కోటి నలభై లక్షలతో ప్రతిపాదనలు తయారు చేశారు. గత మూడు జన్మభూమి కార్యక్రమాలలోనూ అధికారులు ఇదిగో మొదలుపెట్టే స్తున్నాం, అదిగో చేసేస్తున్నామంటూ, కాలయాపన చేయడమే దాని ఇప్పటివరకు పని మొదలు పెట్టలేదు. ఫలితంగా ఇదే గ్రామానికి చెందిన ఒక బాలుడు కాల్వలో కొట్టుకుపోయి చనిపోయాడు. సర్పంచ్ కూడా కొట్టుకు పోతుండగా గ్రామస్తులు కాపాదారు. ఒక బాలిక కూడా గత ఏదాది వర్షాకాలంలో కొట్టుకుపోతూ కాపాడబడింది. ఇదిలా ఉండగా బ్రిడ్జి పక్కనుండి 5 లక్షల రూపాయలతో ఒక సి.సి రాంప్ ను పదిరోజుల క్రితమే అధికారులు హడావుడిగా నిర్మించారు. దీనివలన ఎండాకాలములో రాకపోకలకు ఇబ్బంది లేకపోయినా వర్షాకాలంలో తమ పంటలు అమ్ముకోవడానికి, వైద్యం, ఇతర రాకపోకలకు ఈ గడ్డ పొంగడం ఈ గ్రామస్తులు అంటున్నారు. ఈ పరిస్థితులలో అధికారులతో విసుగెత్తిన ఇరుగు పొరుగు పంచాయతీ ప్రజలందరూ చేరి జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన అధికారులను బ్రిడ్జి వద్దే నిలిపివేశారు. అక్కడే బైఠాయించి బ్రిడ్జి విషయమై అధికారులను రాతపూర్వకంగా స్పష్టమైన హామీ ఇవ్వవలసినదిగా డిమాండ్ చేశారు. ఈ విషయమై మండల ఎంపీడీవో కూ, ఐటీడీఏ పీఓ కూ, జిల్లా కలెక్టర్లకు, ఆఖరికి రోడ్లు భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు కూడా పలు మార్లు నివేదించి కొన్నప్పటికీ ప్రయోజనం లేకపోయిందని మిగిలిన గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జితో సహా పెండింగ్‌లో ఉన్న పనుల న్నిటినీ ఎప్పుడు ప్రారంభించి, ఎప్పుడు ముగిస్తారో లిఖిత పూర్వకంగా ఇవ్వవలసినదిగా డిమాండ్ చేశారు. చేసేదిలేక అధికారులు జిల్లా అధికారుల అందరితోనూ మాట్లాడి ఆ మేరకు ఆమేరకు హామీ పత్రాల్ని ఇచ్చారు. ఆ తరువాతనే గ్రామస్తులు జన్మభూమికి అనుమతిం చారు. ఈ సంఘటన గిరిజన ప్రాంతాల్లో ప్రజలను అధికారులు నాయకులు ఏ విధంగా మోసగిస్తున్నారో, ప్రజలు కూడా అదే పంథాలో అవకాశాన్ని చూసుకొని నాయకుల, అధికారులను దారిలోకి తెచ్చుకున్నట్టు అర్థమవుతోంది.

పేదవర్గాల అభివృద్ధికే సంక్షేమ పథకాలు అమలు

మంత్రి అయ్యన్నపాత్రుడు



తాళాలు అందిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: ప్రభుత్వం బలహీన వర్గాలకు చెందిన చేతివృత్తులు, కుల వృత్తులవారికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. గురువారం నర్సీపట్నంలో మత్స్య శాఖ ద్వారా ఏడీ నిర్మల కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుమారు కోటి రూపాయల విలువైన వ్యాన్లు, ఆటోలు, సైకిళ్లు, వలలు మంత్రి అయ్యన్న పాత్రుడు పంపిణీ చేశారు. నర్సీపట్నం, పాయకరావు పేట, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల పరిధి లోని ఎస్సీ, ఎస్టీలకు చెందిన మత్స్యకారులకు 90శాతం సబ్సిడీపై వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు పేదవర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వీటిని దుర్వినియోగం చేయకుండా క్రయ, విక్రయాలు జరగకుండా లబ్దిదారులు తమ అవసరాల కోసం వినియోగించుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 11వ రోజున సంక్షేమ పథకాల ద్వారా వివిధ రకాల పంపిణీలు చేపట్టామని తెలిపారు. మత్స్యశాఖ ఏడీ నిర్మల కుమారి మాట్లాడుతూ 90శాతం సబ్సిడీపై ప్రభుత్వం మత్స్యకారులకు చేపలవేట, రవాణాకోసం వలలు, వాహనాలను పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో సూర్యారావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జమీలు, ఎంపీపీ రమణమ్మ, మత్స్యశాఖకు చెందిన ఎఫ్‌డీవోలు పాల్గొన్నారు.

పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగులలో శివయ్య కాన్వెంట్‌లో గురువారం ఉదయం ప్రిన్సిపాల్ పి.శేషు, బి.రాజు మాస్టారు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు వివిధ రకాల పోటీలను ఏర్పాటు చేసి బహుమతులు అందించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలపై అవగాహన కల్పించారు. శ్రీఅమర్ ఇంగ్లీషు మీడియం స్కూలులో ప్రిన్సిపాల్ కాళ్ల గంగునాయుడు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు గాలి పటాలు, ముగ్గుల పోటీలు, గొబ్బెమ్మలతో పాటు రకరకాల విచిత్ర వేషధారణ విద్యార్థులచే వేయించారు. కేజేపురం ఎంపీయూపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాపేటి రామకొండలరావు మాస్టారు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించి విద్యార్థులకు రకరకలా పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు అందించారు.

జన్మభూమికి స్పందన కరువు

ముగిసిన జన్మభూమి

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: ఈ సారి జన్మభూమి గ్రామసభలకు ప్రజల నుండి పెద్దగా స్పందన లేదు. అధికారులు కూడా మొక్కుబడిగా నిర్వహించారు.ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ముందు జాగ్రత్తగా గ్రామసభలన్నింటికీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో పోలీసులకు భయపడి ప్రజలు, ప్రతిపక్షాలు తమ సమస్యల పరిష్కారం కోసం రెండు మూడు గ్రామాల్లో తప్ప అధికారులను పెద్దగా ప్రశ్నించలేదు. గత అర్జీలను పరిష్కరించకుండా, అర్హులకు ఫించన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయకపోయినప్పటికీ ప్రజల తరుపున ప్రభుత్వాన్ని వైకాపా నిలదీయలేదు. ప్రభుత్వంపై ఉన్న ప్రజావ్యతిరేకతను, జన్మభూమి కమిటీల పక్షపాత వైఖరిని ఎండగట్టడంలో వైకాపా నాయకులు విఫలమయ్యారు. ఈ నెల 2వతేదీ నుండి ప్రారంభమైన జన్మభూమి గ్రామసభలు బుధవారం సాయంత్రంతో ముగిసాయి.దీంతో హమ్మయ్య జన్మభూమి ముగిసింది అంటూ అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.ఈ దఫా జన్మభూమి పెద్దగా వివాదాలు లేకుండా ప్రశాంతంగానే ముగిసింది. చివరి రోజైన బుధవారం నాటి మల్లాం గ్రామసభకు ఇద్దరు ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు. ఈ సారి జన్మభూమిపై ప్రజలలో స్పందన పెద్దగా లేదు.



మల్లాంలో తేదేపా, వైకాపాల మధ్య వాగ్వాదం

పోస్టాఫీసులో పోస్టుకార్డులు లేకపోవడం దురదృష్టకరం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల పోస్టాఫీసులో పోస్టుకార్డులు లభించకపోవడం అన్యాయమని స్ఫూర్తి గ్రామీణ సేవా సంఘం అధ్యక్షుడు, సామాజికవేత్త తుట్టా రామకృష్ణ (గోపి) ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మద్యానికి ఆధార్ లింక్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో పోస్టుకార్డు ఉద్యమం ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్, తెలంగాణా ప్రాంతాలలో ఈ ఉద్యమం విజయం సాధించిందన్నారు. మాడుగులలో పోస్టుకార్డు ఉద్యమం ప్రారంభించాలనే ఆశయంతో పోస్టాఫీసుకు వెళ్తే పోస్టుకార్డులేవని, ప్రస్తుతం రావడంలేదని చెప్పడం దారుణమన్నారు. సెల్‌ఫోన్లు రాక ముందు ప్రతీ ఒక్కరు పోస్టుకార్డును వాడేవారన్నారు. ఇప్పటికైనా పోస్టల్ అధికారులు స్పందించి వినియోగంలోకి తేవాలని ఆయన కోరుతున్నారు.